ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-5-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 99, పేజీలు : 10+4 వెల : 6.50



రాహుల్ గాంధీకి ఢిల్లీ వర్సిటీ నోటీసులు 5లో
ఒక్క మామిడి పండు ధర రూ.1900!





జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం


# అందరికి 'సంక్షేమం'


మంగళవారం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్న సిఎం జగన్

## 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సిఎం జగన్

### సజావుగా అమలుకు జిల్లాకో స్పెషల్ ఆఫీసర్

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అర్హత ఉన్న లబ్ధిదారుడికి సంక్షేమం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సీఎం జగన్ స్పష్టం చేసారు. దీంతో రాష్ట్రంలో ఎటువంటి సమస్యను ఎదుర్కొంటున్న వారికైనా పరిష్కారమార్గం చూపాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు, అర్హత ఉన్నా, సంక్షేమం అందని పరిస్థితులున్నా, అనేకంశాల్లో న్యాయం తమ వైపు ఉన్నా, తమ అవసరతలకు సంబంధించిన ప్రయత్నాలు సత్ఫలితం ఇవ్వని తరుణంలో ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. ప్రజావినతులు సంతృప్త స్థాయిలో పరిష్కారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు. తాను ప్రజలకు సేవ చేయడానికే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానన్నారు. పెత్తనం చేయడానికి కాదని స్పష్టం చేసారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా 1902టోల్ ఫ్రీ నెంబరు ద్వారా నేరుగా సీఎం జగన్‌కు తమ సమస్యలను ప్రజలు వివరించే అవకాశం అందుబాటులోకి వస్తోంది. సీఎం జగన్ ఆయా వినతులను బట్టి నేరుగా స్పందించి, సమస్య పరిష్కరించే వీలు కల్పించబడింది. ఇందులో ప్రతివినతి పరిష్కారం అయ్యేవిధంగా ఈ కార్యక్రమంలో ట్రాకింగ్ ఉంటుంది. 'జగనన్నకు చెబుదాం'కార్యక్రమంలో టోల్ ఫ్రీనెంబరుకు ఫోన్ చేయగానే

≫2



# కర్ణాటకలో నేడే పోలింగ్

## మరోసారి పట్టుకోసం బిజెపి

## పాగా వేసేందుకు కాంగ్రెస్

## సంకీర్ణంలో కీలకమంటున్న జెడిఎస్

**బెంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం అయింది. బుధవారం ఉదయం ఏడు గంటలనుంచి సాయంత్రం ఐదుగంటల వరకూ పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు అన్నిఏర్పాట్లుచేసారు. 224 స్థానాలకుగాను

≫2

# 'ఉగ్ర' కలకలం!

## హైదరాబాద్‌లో ఐదుగురు, భోపాల్‌లో 11 మంది అరెస్టు

### పట్టుబడిన వారంతా హెచ్‌యుటి మద్దతుదారులే

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి ఉగ్ర కలకలం రేగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక రెండవసారి హైదరాబాద్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు వెలుగు చూశాయి. హైదరాబాద్‌లో పాటు మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో హిజ్బ్ ఉత్ తహరీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన టెర్రరిస్టు లు కార్యకలాపాలు సాగిస్తున్నట్లు, యువతను జిహాదీ వైపు మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నట్లు కేంద్ర నిఘా వర్గాలు అందించిన సమాచారంతో మధ్యప్రదేశ్ యాంటి టెర్ర రిస్టు వింగ్ (ఎటిఎస్), తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ పోలీసులు శివార్లలోని జగద్గిరిగుట్టతోపాటు నగరంలోని దక్షిణ, పశ్చిమ మండల పరిధుల్లో దాడులు నిర్వ హించి ఐదుగురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. ఇదే సమయంలో భోపాల్‌లో అక్కడి ఎటిఎస్ పోలీసులు దాడులు చేసి ఇదేసంస్థకు చెందిన మరో 11 మందిని అరెస్టు చేశారు. కాగా హైదరాబాద్‌లో పట్టుబడ్డ వారిలో మధ్య మండలంలోని ఓ రాజకీయ నేతకు చెందిన వైద్య కళాశాలలో హెచ్ఓడిగా వున్న మహమ్మద్ సలీంతో పాటు దక్షిణ మండల పరిధిలో డెంటిస్ట్‌గా వున్న షేక్ జునైద్, మరో బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్న అబ్దుల్ రహమాన్, రోజువారి కూలీలుగావున్న మహమ్మద్ అబ్బాస్, హమీద్‌లు వున్నారు. మరో ఉగ్రవాది సల్మాన్ కోసం గాలిస్తున్నారు. వీరంతా ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వారుగా తెలుస్తోంది. కొన్నేళ్ల క్రితం వీరంతా హైదరాబాద్‌కు వలసవచ్చి యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు వ్యూహాలు పనుతున్నారని తేలింది. కాగా హైదరాబాద్‌లో పట్టుబడ్డ ఉగ్రవాదులనుంచి ఎయిర్ పిస్టళ్లతోపాటు పిల్లెట్లు, జిహాది సాహిత్యం, మరికొంత పేలుడు సామాగ్రి లభ్యమైంది.

≫2




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on select models/variants. Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms and conditions apply. Creative Visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass shade on the vehicle is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Cumulative sales. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st May 2023.



బుధవారం కర్ణాటక ఎన్నికల్లో ఓటువేసినట్టు చూపుతున్న సుధా నారాయణమూర్తి దంపతులు

# పోలింగ్ ప్రశాంతం

>>దాఖలుచేసారు. మొత్తం 5,31,33,054 మంది ఓటర్లు ఉంటే 58,545 పోలింగ్‌స్టేషన్లలో వారంతా ఓటు హక్కువినియోగించుకున్నారు. చివరకు బరిలో 2615 మంది అభ్యర్థులునిలిచారు. ఓటర్లలో 2,67,28,053 మందిపురుషులు, 2,64,00,074 మంది మహిళలున్నారు. 4927 మంది ఇతరులున్నారు. పోటీచేస్తున్న అభ్యర్థుల్లో 2430 మంది పురుషులు, 184మంది మహిళలు ఉన్నారు. మరొకరు హిజ్రాకూడా పోటీలో నిలిచారు. మొత్తం 11,71,558 మంది యువఓటర్లు ఉంటే 5,71,281 మంది దివ్యాంగులున్నారు. 12,15,920 మంది 80ఏళ్లకుపైబడిన వారు కూడా ఉన్నారు. కెపిసిసి చీఫ్ డికె శివకుమార్, కర్ణాటక సిఎం బసవరాజ్ బొమ్మై, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేంద్ర మంత్రులు ప్రహ్లాద్‌జోషి,మాజీ సిఎం బిఎస్ యెడియూరప్ప, డివ ఇసదానంద గౌడ, కాంగ్రెస్ వైపు నుంచి మాజీ సిఎం సిద్ధరామయ్య, జగదీష్ షెట్టార్, ఐటి రంగ నిపుణులు ఎన్ఆర్ నారాయణమూర్తి, ఆయన భార్య సుధామూర్తిలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా పోలింగ్‌కు సంబంధించి అనేకచోట్ల అర్ధరాత్రివేళల్లో బిజెపి కార్యకర్తలు ఓటర్లకు డబ్బులు పంచుతుండగా విడియోచిత్రీకరించి మరీ అరెస్టుచేసారు. గంగావతి, బళ్లారి రూరల్ నియోజకవర్గాల్లో అధికార విపక్షాలమధ్య తీవ్ర వాగ్యుద్ధానికి దారితీసి ఉద్రిక్తతలకు తావిచ్చిఇంది. చిట్టాపూర్‌నియోజకవర్గంలో ఒక మహిళ ఓటును బోగస్ ఓటరు ప్రత్యర్థికి ఓటుచేసాడన్న ఫిర్యాదులపై విచారణజరిపి పోలింగ్ అధికారిని మార్చివేసారు. ప్రధాని మోడీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని, కర్ణాటక ఓటర్లకు సందేశం ఇస్తూ విడియో విడుదలచేసారని ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదులుచేసింది.కాగా పోలింగ్ మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 50శాతానికి చేరింది. రామనగర నియోజకవర్గంలోనే 63.36శాతం పోలింగ్ అత్యధికంగా నమోదయింది. బెంగళూరు నగరంలో మాత్రం 40.28శాతంగా ఉందని ఎన్నికల అధికారులు చెప్పారు.

**ఎన్నికల అధికారిపై దాడి 23 మంది అరెస్టు**

ఇదిలా ఉంటే విజయపుర జిల్లాలోని మాసాబినాలా గ్రామంలో ఎన్నికల విదులకు వెళుతున్న వాహనాన్ని అడ్డగించి దౌర్జన్యానికి దిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈవిఎంలను తీసుకువెళుతున్న వాహనాన్ని అడ్డగించి పోలింగ్ అధికారిపై చేయిచేసుకున్నారని బ్యాలట్ యూనిట్లనుధ్వంసంచేసారని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హుటాహుటిన వెళ్లిన పోలీస్ బృందాలు 23 మందిని అరెస్టుచేసారు. ఈమేరకు నివేదికను ఎన్నికల కమిషన్‌కుకూడా పంపించారు. గ్రామస్తులు ఇవిఎంలు తీసుకువెళుతున్న సెక్షన్ ఆఫీసర్ వాహనాన్ని అడ్డగించి రెండు బ్యాలట్‌యూనిట్లను ధ్వంసంచేసారని, మరోమూడు వివిపాట్‌లు కూడా ఉన్నాయని ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే పద్మనాభనగర్ నియోజకవర్గంలో కొందరు యువకులు కర్రలు, రాడ్లతో వారి రాజకీయ ప్రత్యర్థులపై దాడికి దిగారు. పాపయ్య గార్డెన్‌లోని పోలింగ్‌బూత్‌లో ప్రత్యర్థులపై దాడిచేసారు. యువకులు వీరంగంచేయడంతో ఓటువేసేందుకు క్యూలోనిలుచున్న కొందరు మహిళలు కూడా గాయపడ్డారు.

# ఇక 'ప్లాంట్ డాక్టర్' విధానం

>>సమయాల్లోను అండగా ఉంటుందిప్లాంట్ డాక్టర్స్ అంటే వ్యవసాయ శాఖాధికారులు రైతులకు పంటల ఉత్పత్తిలో మంచి ఫలితాల సాధనకు సహాయకారులకు అండగా నిలుస్తారు.ప్రతి రైతు భరోసా కేంద్రానికి వ్యవసాయాధికారి(ప్లాంట్) తరచు వెళ్లాల్సిన అవసరాన్ని గుర్తించాలన్నారు.భూసార పరీక్షలు చేసే పరికరాలను ప్రతి రైతుభరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలన్నారు.ఈ పరికరాలను అన్ని ఆర్బీకెల్లో అందుబాటులో ఉంటుంది లేని కచ్చితంగా వ్యవసాయాధికారులు గమనించి చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం ధరల విషయంలో రైతుకు తక్కువ ధరకు అమ్ముకునే అవకాశం వచ్చిందనే మాట ఎక్కడా రాకూడదన్నారు.దీనిపై అధికారులు సవాల్‌గా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని కోటి ఎకరాలను పంటల బీమా పరిధిలోకి తీసుకుని వచ్చామన్నారు,రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాన్ని కల్పిస్తున్నామన్నారు. రైతులకు పంట సాగు ప్రణాళిక, పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పింపు,మార్కెటింగ్ వ్యవస్థ విషయంలో పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నామన్నారు.రైతులు తాము పండించిన పంటకు స్థానికంగా మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రత్యమ్నాయ పంటలపై రైతులకు అవగాహన, సాగు చేసేవారికి తగిన తోడ్పాటు అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బోర్ల కింద వరికి బదులు ప్రత్యమ్నాయ పంటలు సాగు అయ్యేలా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యమ్నాయ పంటల వల్ల రైతులకు మంచి ఆదాయం వచ్చేలా చూడాలి. వరి పండిస్తే.. వచ్చే ఆదాయం మిల్లెట్స్ పండిస్తే కూడా వచ్చేలా చూడాలి. దీనికోసం రైతులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ అంశంపై సరైన అధ్యయనం చేసి రైతులకు అండగా నిలవాలి. మిల్లెట్స్ పండించినా రైతులకు మంచి ఆదాయం వచ్చే విధానాలు ఉండాలి. మిల్లెట్స్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి. మిల్లెట్స్‌ను అధికంగా సాగుచేస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. దీంతోపాటు సహజ పద్ధతుల్లో వ్యవసాయానికి ప్రోత్సాహం ఇవ్వాలని" సిఎం వైఎస్ జగన్ అన్నారు. సేంద్రియ, ప్రకృతి సేద్యంపై రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువులు, పురుగుమందులు స్థానే ప్రత్యమ్నాయంగా సేంద్రీయ పద్ధతుల ద్వారా పంటసాగును ప్రోత్సహించాలి. రసాయనాలు లేని సాగుమీద మంచి విధానాలను తీసుకురండి. ఆర్బీకే యూనిట్‌గా ఆర్గానిక్ వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఆర్బీకే పరిధిలో ఏర్పాటు చేస్తున్న సిహెచ్‌సిలో కూడా ఆర్గానిక్ వ్యవసాయానికి అవసరమైన పరికరాలను ఉంచాలి. సేంద్రియ వ్యవసాయానికి అవసరమైన పరికరాలు, మందులు, సేంద్రీయ ఎరువుల తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలన్నారు.ధాన్యం కొనుగోలులో మిల్లరుల పాత్రను పూర్తిగా తీసివేసామన్నారు.రైకొనుగోళ్ళు కచ్చితంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా జరగాల్సివుందన్నారు. రైతు భరోసా కేంద్రాలన్నింటికి డ్రోన్లు అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం కార్యచరణను చేపట్టిందని తెలిపారు.దశల వారిగా రైతు భరోసా కేంద్రాలన్నింటి పరిధిలో కిసాన్ డ్రోనులు వస్తాయని తెలిపారు.

# దర్యాప్తు నిగ్గుతేల్చుతారా!

>> అధికారుల్లో కలవరపరుస్తోంది. నిశిత తనిఖీలు చేయకపోవడం వల్లే ఏకంగా భక్తుడు సెల్‌ఫోన్‌ను (పెన్‌కెమెరా అంటున్న విజిలెన్స్‌వర్గాలు)తీసుకుని వైకుంఠమ్‌-1లో చెక్‌పాయింట్ కూడా దాటుకుని ఆలయ మహాద్వారం కూడా దాటేసి ఏకంగా బంగారువాకిలి నుంచి విమానవేంకటేశ్వరుని వరకు వీడియోచిత్రీకరించినా సిసికెమెరాల పనితీరుపై కమాండ్ కంట్రోల్ కేంద్రం (24 గంటలూ అనుక్షణం అప్రమత్తంగా డేగకళ్లతో ఉండాల్సిన)సిబ్బంది గమనించలేని పరిస్థితి అంటే ఉదాసీనత ఏ పాటిదో కొట్టొచ్చినట్లు తెలుస్తోంది. అంతేగాక ఈ ఘటనపై తిరుమలలో ఆలయ భద్రతపై నిఘాభద్రత విభాగం (ఎస్‌పిఎఫ్,విజిలెన్స్,టిటిడి సెక్యూరిటీ)వైఫల్యం,నిర్లక్ష్యం కారణమని తేటతెల్లమవుతోంది. లక్షలమంది భక్తులు వస్తున్న ఆలయంలోనికి నిశితంగా తనిఖీలు చేయడంలో భద్రత విభాగం సిబ్బంది నిర్లక్ష్యమేననేది భక్తులు ,టిటిడి వర్గాలు వ్యక్తం చేస్తున్న ఆందోళన. ఈ నేపథ్యంలో ఆలయం లోపల పూర్తిగాపట్టు కలిగివుండే ఎస్‌పిఎఫ్ సిబ్బంది బాధ్యత వహించాల్సిన అవసరం ఉంది. ఆ రోజు ఆ సమయంలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లో విమానాశ్రయం తరహాలో తనిఖీ చేసే చెక్‌పాయింట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందిపై వేటు పడే అవకాశం ఉంది. అంతేగాక ఇది నిజంగా వీడియో చిత్రీకరించిన భక్తుడు కరడుగట్టిన నేరస్తుడు, నేరప్రవృత్తితో సంబంధం ఉన్న వ్యక్తులే అయితే పరిణామాలు ఏంటనే ఆందోళన కూడా భక్తుల్లో వ్యక్తమవుతోంది.

**దర్యాప్తు నిగ్గుతేల్చుతారా!?:**

సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరుడు కొలువైన తిరుమల ఆలయం ప్రాంగణం, పరిసరాల్లో లోపల ఆనందనిలయం తదితర ప్రాంతాల చిత్రీకరణ టిటిడి ఆధీనంలో ఉండే ప్రజాసంబంధాలవిభాగంకు కూడా అనుమతిలేదు. ఆలయ భద్రత దృష్ట్యా తిరుమల ఆలయంలోపలకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలుగానీ, ఆయుధాలు గానీ తీసుకెళ్లే అవకాశం లేదు. దేశంలోని ప్రముఖులు రాష్ట్రపతి, ప్రధాని, ముఖ్యమంత్రులు, గవర్నర్‌లు, కేంద్ర, రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు వెంకన్న దర్శనానికి వచ్చిన సమయంలో కూడా భద్రత సిబ్బందిని ఆయుధాలతో ఆలయంలోపలకు అనుమతించడం లేదు. పైగా వ్యక్తిగత ఫోటోగ్రాఫర్‌లను మహద్వారం దాటి అనుమతించరు. అలాంటిది ఆలయంలోపలకు ప్రవేశించే మహద్వారం, వెండివాకిలి, బంగారువాకిలి దాటుకుని ఏకంగా భక్తుడి ముసుగులో వీడియోచిత్రీకరించిన ఘటన మాత్రం సర్వత్రా ఆందోళన, అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇంతకీ వాళ్లెవరనేది కనుక్కోలేని పరిస్థితిలో టిటిడి నిఘాభద్రత వ్యవస్థ ఉండటం విచారకరం. మరీ మూడురోజులు కావస్తున్నా ఈ వైఫల్యానికి కారకులైన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదనే అనుమానాలు భక్తుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఏకంగా నిఘాభద్రత అధికారులు సాధారణ విషయంలా దర్యాప్తుచేసి కట్టుకథలు చెప్పేస్తారా?లేక వీడియో చిత్రీకరణ వెనుక అసలైన వాస్తవాలు వెలుగుచూసేలా నిగ్గుతేల్చుతారా అనేది మాత్రం లక్షలాదిమంది భక్తుల్లో ఆసక్తికరంగా మారింది.



బుధవారం తిరుమలలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై

# ఇంటి అద్దె అలవెన్స్ పెంపు

**విజయవాడ, మే10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వ ఉద్యోగులకు సిఎం జగన్ మంచి కబురు తెలిపారు.సుదీర్ఘకాలం నుంచి వారు డిమాండ్ చేస్తున్నట్లుగానే జిల్లా హెడ్ క్వార్టర్‌లో పనిచేసే ఉద్యోగులకు ఇంటి అద్దెఅలవెన్సు(హెచ్‌ఆర్‌ఏ)ను పెంచారు. ఆ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ ఉత్తర్వులు జారీ చేసింది.కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్ల పార్వతీపురం, పాడేరు, అమలాపురం, బాపట్ల, రాజమండ్రి, భీమవరం, నరసరావుపేట, పుట్టపర్తి, రాయచోటిల్లో ఉద్యోగులకు కుడా పెంచిన హెచ్‌ఆర్‌ఏవర్తింపచేయనున్నారు.పెంచి హెచ్‌ఆర్‌ఏ ఇకపై 16శాతం ఉంటుంది.ఇప్పటి వరకు 12శాతం మాత్రమే హెచ్‌ఆర్‌ఏ ఇస్తున్నారు.గత కొంత కాలం నుంచి ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతున్నారు.అయితే ఈనెల 1 నుంచి డిమాండ్లన్నింటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని మంత్రివర్గ ఉపసంఘం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2020 జనవరి నుంచి ఇవ్వాల్సిన డీఏను 2.73శాతం మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన జీవోను జారీ చేసింది.ఇదే రీతిలో పలు సమస్యలను పరిష్కరిస్త వస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం డిమాండ్లను పరిష్కరిస్తున్న విషయంలో కొన్ని ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తుంటే, మరి కొన్ని ఉద్యోగ సంఘాలు దశల వారిగా ఆందోళన చేస్తున్నాయి.తమ సమస్యలన్నింటిని పరిష్కరిస్తూ, ఉత్తర్వులు జారీ అయినప్పుడే ఆందోళన విరమిస్తాయని ప్రకటించాయి.

# వడగాడ్పులు

>>దాటే సమయంలో తుపాను గాలుల వేగం గంటకు 130 కిలోమీటర్ల మేర ఉండే అవకాశం ఉందని వివరించింది. ఇప్పటి వరకు ఉన్న సమాచారాన్ని బట్టి తుపాను ప్రభావం రాష్ట్రం పడే అవకాశం లేదని స్పష్టం చేసింది. అయితే కోస్తాంధ్ర, రాయలసీమలపై ఉన్న తేమ గాలులు తీవ్ర వాయుగుండం వైపు పయనించడంతో వాయువ్య భారత్ నుంచి ఉష్ణగాలులు ఈ ప్రాంతాలపై పడే అవకాశం ఉందని తెలిపింది. ఫలితంగా రాగల 4, 5 రోజుల్లో ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయికి పెరుగుతాయని వివరించింది. ఈనెల 12 నుంచి 16వ తేదీ వరకు కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41-46 డిగ్రీల మధ్య నమోదు అయ్యే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ప్రజలు వడగాలుల నుంచి అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఎండలో తిరగరాదని, అత్యవసరం అయితే తప్పనిసరిగా వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 138682
2nd Prize Rs.7000/- 94839
3rd Prize Rs.3500/-
02124 06627 23604 46382 52556
58590 68373 83189 88684 93902
4th Prize Rs.200/-
1347 1527 2142 3057 3745 3819 5017
5307 7302 9097
5th Prize Rs.100/-
0248 0848 3028 4689 5136 6241 6467
8547 8914 9994
6th Prize Rs.50/-
0010 1621 3797 4751 5914 7784 8891
0199 1637 3857 4826 5952 7790 9019
0251 1698 3880 4914 6011 7795 9100
0315 1782 3956 5031 6099 7802 9287
0359 1804 3991 5078 6379 7961 9355
0635 1810 4085 5103 6447 8027 9584
0805 2156 4086 5179 6454 8091 9611
0946 2158 4110 5189 6529 8213 9727
1106 2270 4288 5191 6531 8242 9866
1248 2466 4435 5250 6708 8249 9937
1336 2529 4581 5551 6791 8352
1349 2670 4582 5567 6843 8357
1400 2989 4636 5572 7145 8553
1429 3212 4665 5716 7239 8671
1511 3242 4704 5813 7377 8872

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 494268
2nd Prize Rs.7000/- 12537
3rd Prize Rs.3500/-
06959 17196 27433 36844 40135
40611 64806 75189 83654 95954
4th Prize Rs.200/-
0658 1503 1692 2580 2793 3669 4392
5472 5787 8741
5th Prize Rs.100/-
0999 1306 2449 3836 4344 5385 6339
6791 6977 7519
6th Prize Rs.50/-
0087 1795 3472 4730 6246 7744 9360
0432 1824 3502 5026 6418 7916 9394
0464 1961 3574 5039 6616 8214 9419
0492 2064 3695 5145 6626 8409 9435
0531 2117 3839 5149 6720 8435 9527
0655 2250 3854 5168 6980 8522 9562
0797 2453 4028 5255 7152 8659 9699
0889 2639 4282 5398 7239 8797 9874
1077 2689 4284 5446 7250 8923 9890
1285 2811 4312 5718 7256 9014 9914
1392 2838 4436 5726 7335 9018
1510 2888 4446 5881 7349 9045
1534 2890 4559 5951 7547 9295
1594 3183 4692 5964 7631 9324
1712 3413 4716 6159 7691 9353

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 685326
2nd Prize Rs.7000/- 23788
3rd Prize Rs.3500/-
10340 17260 20125 26550 46136
55988 56269 56409 75719 97236
4th Prize Rs.200/-
1575 1651 4184 5076 6264 6648 7920
8954 9432 9893
5th Prize Rs.100/-
0072 0629 0828 0830 1329 1376 1664
1809 2445 6767
6th Prize Rs.50/-
0080 1752 3989 4850 6321 7775 8905
0260 1821 4047 4971 6463 7843 8914
0298 2069 4050 5019 6526 7846 8981
0458 2076 4213 5278 6675 7887 9051
0501 2270 4224 5319 6827 8015 9384
0513 2518 4227 5334 6887 8017 9587
0536 2553 4252 5383 6978 8142 9836
0696 2662 4360 5781 6993 8185 9849
0819 2733 4438 5784 7323 8271 9944
0893 3048 4497 5928 7324 8309 9963
0971 3094 4501 5976 7366 8315
1140 3162 4554 6071 7451 8485
1701 3255 4577 6082 7524 8568
1728 3542 4713 6135 7597 8593
1739 3889 4784 6315 7673 8881

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 353295
2nd Prize Rs.7000/- 17232
3rd Prize Rs.3500/-
01057 01723 13039 42385 44084
49561 56817 56859 61008 76609
4th Prize Rs.200/-
0978 1224 1609 2389 3086 3314 5580
5763 6795 9220
5th Prize Rs.100/-
1758 3160 3822 5245 5524 5546 6478
7265 7568 9159
6th Prize Rs.50/-
0064 2234 3389 4575 5866 7375 8918
0181 2307 3418 4613 5984 7540 9125
0696 2343 3457 4641 6143 7576 9217
0704 2430 3531 4784 6377 8242 9278
0781 2488 3634 4791 6555 8293 9475
0921 2711 3953 4871 6577 8402 9529
1236 2755 4027 4873 6796 8421 9669
1482 2807 4110 4975 6868 8482 9760
1570 2996 4176 5113 6982 8494 9773
1619 3017 4191 5161 7061 8547 9972
1725 3136 4200 5251 7197 8563
1776 3138 4281 5350 7226 8662
1818 3158 4320 5593 7286 8689
1839 3237 4508 5603 7314 8771
1875 3250 4562 5731 7368 8837

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 589174
2nd Prize Rs.7000/- 86415
3rd Prize Rs.3500/-
06270 12816 36604 39924 55620
59326 74423 78383 82884 92719
4th Prize Rs.200/-
0014 1789 3055 3507 3610 5306 5857
6069 7855 8704
5th Prize Rs.100/-
1162 2360 2821 3442 3718 3939 6856
7024 7715 7993
6th Prize Rs.50/-
0108 1598 2515 4370 5684 7169 8549
0162 1611 2552 4593 5753 7349 8709
0473 1704 2696 4598 5881 7560 8749
0519 1713 2882 4618 5965 7719 8840
0553 1770 2892 4850 6103 7814 9164
0569 1916 3032 4955 6117 8105 9489
0582 1936 3079 5057 6135 8119 9504
0628 1957 3138 5096 6143 8187 9684
0765 1980 3412 5239 6202 8276 9804
0898 2156 3558 5274 6278 8312 9992
1072 2194 3642 5297 6342 8314
1201 2309 3886 5449 6893 8317
1224 2341 4070 5502 7099 8344
1289 2395 4175 5573 7116 8356
1534 2407 4242 5645 7144 8390

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 864649
2nd Prize Rs.7000/- 49771
3rd Prize Rs.3500/-
05593 27653 30528 32691 35492
46273 60277 60318 61151 91404
4th Prize Rs.200/-
0333 1678 2335 5670 6016 6509 7969
8856 9287 9930
5th Prize Rs.100/-
0713 2887 4847 5434 5604 5972 6267
6295 7286 9604
6th Prize Rs.50/-
0001 2209 3520 4771 6093 7853 9013
0095 2407 3521 4867 6106 7860 9101
0136 2470 3668 4886 6374 8178 9235
0823 2534 3687 4995 6483 8432 9392
0993 2683 3691 4998 6522 8454 9447
1209 2891 3783 5013 6613 8478 9495
1213 2964 3966 5124 7081 8496 9514
1355 2975 4150 5206 7098 8634 9596
1393 3040 4184 5284 7196 8649 9694
1460 3043 4478 5369 7222 8655 9816
1629 3097 4518 5464 7318 8662
1641 3155 4523 5502 7457 8770
1776 3169 4538 5582 7475 8965
1972 3425 4610 5854 7553 8970
2083 3432 4662 5983 7804 9012

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 166148
2nd Prize Rs.7000/- 99311
3rd Prize Rs.3500/-
08566 12157 39190 55005 60958
70740 76957 79273 91445 96512
4th Prize Rs.200/-
0150 1832 2749 3890 4570 6023 6579
7389 7542 9352
5th Prize Rs.100/-
0704 1541 2184 4192 5142 5290 5615
8440 8780 9983
6th Prize Rs.50/-
0162 1667 2490 4402 5502 6847 9008
0207 1669 2761 4445 5799 6969 9115
0363 1674 2811 4461 5810 7049 9136
0488 1770 2920 4500 5856 7095 9204
0565 1906 2993 4507 5862 7300 9246
0833 1919 3356 4551 6012 7490 9296
0840 1936 3401 4599 6053 7769 9331
0906 1951 3821 4888 6265 7808 9456
0917 2023 3837 4903 6285 8031 9745
1084 2024 3992 5100 6375 8120 9777
1140 2107 4011 5182 6384 8377
1170 2229 4049 5282 6457 8379
1339 2248 4135 5356 6559 8416
1409 2355 4205 5378 6619 8737
1493 2382 4309 5488 6828 8738

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 499838
2nd Prize Rs.7000/- 51103
3rd Prize Rs.3500/-
08829 11335 22841 32549 54146
64024 64045 73746 82097 89280
4th Prize Rs.200/-
1809 1889 2075 3697 4743 5839 6434
6621 7077 7210
5th Prize Rs.100/-
0045 1067 1888 2744 5066 5109 5616
6042 8993 9353
6th Prize Rs.50/-
0017 1317 3236 5037 7081 7695 9020
0121 1605 3351 5266 7344 7699 9038
0214 1685 3425 5369 7352 7744 9098
0227 2073 3449 5739 7374 7950 9204
0259 2236 3565 5752 7376 8083 9267
0661 2284 3749 5831 7398 8157 9269
0663 2445 3758 5876 7436 8198 9324
0743 2460 3787 6032 7440 8318 9725
0770 2671 3831 6301 7535 8376 9760
0797 2698 3949 6312 7543 8541 9777
1101 2731 3968 6576 7580 8585
1187 2753 4264 6642 7605 8828
1204 2811 4521 6728 7612 8963
1206 3216 4663 7048 7630 8999
1217 3220 4770 7073 7646 9011

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:10/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 165838
2nd Prize Rs.7000/- 62524
3rd Prize Rs.3500/-
03394 09022 11691 15258 18405
19029 45913 61535 87303 97085
4th Prize Rs.200/-
3422 5470 6563 7144 8402 8578 8742
9303 9436 9760
5th Prize Rs.100/-
1799 3024 3721 4911 5651 6215 8123
8305 8429 9922
6th Prize Rs.50/-
0214 2010 3358 4981 6534 7873 9406
0224 2025 3410 5012 6623 7919 9423
0523 2105 3432 5171 6697 7979 9473
0564 2264 3534 5301 6700 8238 9573
0791 2305 3802 5348 6871 8277 9641
0991 2357 4062 5387 6999 8290 9851
1181 2401 4071 5468 7095 8359 9868
1207 2410 4263 5613 7183 8503 9932
1264 2466 4293 5848 7408 8712 9941
1480 2545 4363 5995 7429 8733 9950
1533 2706 4367 6113 7435 8793
1565 2833 4594 6250 7481 8841
1627 2878 4851 6389 7638 9203
1769 2887 4872 6407 7649 9223
1879 3072 4953 6514 7709 9224

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 246619
2nd Prize Rs.7000/- 65406
3rd Prize Rs.3500/-
13227 24318 24345 25312 50474
73652 75246 80789 84192 97460
4th Prize Rs.200/-
0183 1296 3061 5758 5986 6775 6887
7409 8572 9159
5th Prize Rs.100/-
0034 0111 0823 1003 1036 4189 4733
6857 7012 7275
6th Prize Rs.50/-
0018 1743 3150 4246 5597 6839 9398
0187 1950 3202 4417 5732 7018 9428
0273 1959 3239 4436 5757 7249 9458
0303 1995 3330 4486 5788 7483 9529
0689 2082 3364 4541 5838 7765 9552
0713 2231 3408 4564 5848 8000 9601
0732 2410 3443 4662 5949 8111 9646
0756 2476 3572 4705 6093 8115 9681
1002 2480 3725 4732 6095 8121 9735
1050 2656 3739 4750 6199 8199 9942
1181 2757 3774 4786 6440 8474
1594 2787 3848 4868 6441 8557
1664 2803 4062 4887 6574 8562
1700 2955 4108 5233 6683 8570
1737 3058 4156 5423 6826 9294

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:10/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 514238
2nd Prize Rs.7000/- 47632
3rd Prize Rs.3500/-
14745 25619 36473 36930 58132
69226 71373 82134 82605 93547
4th Prize Rs.200/-
0343 1721 1828 1961 2612 2667 5475
5951 6515 9068
5th Prize Rs.100/-
0217 0332 1100 1660 2755 2775 5076
7108 8298 8954
6th Prize Rs.50/-
0004 1612 3715 4632 6041 7304 9166
0145 1987 3818 4683 6205 7465 9307
0233 2172 3829 4826 6238 7773 9332
0297 2178 3831 4972 6301 7811 9432
0509 2510 3869 4973 6328 7815 9499
0548 2512 4100 4998 6364 7825 9563
0662 2525 4173 5145 6403 7922 9628
0696 2736 4204 5395 6416 7969 9761
0749 2749 4261 5555 6448 8016 9828
1226 2930 4289 5679 6828 8024 9852
1255 2976 4353 5824 6962 8308
1352 3061 4436 5890 7019 8415
1371 3184 4459 5922 7180 8806
1512 3214 4505 6007 7206 8821
1550 3692 4580 6027 7253 8864

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 681460
2nd Prize Rs.7000/- 46106
3rd Prize Rs.3500/-
13748 24324 35119 46419 46662
57549 68641 79306 81291 92231
4th Prize Rs.200/-
1217 1989 2074 4163 4407 5993 6948
9512 9835 9855
5th Prize Rs.100/-
0628 1996 3034 3599 4305 5878 7074
8926 8940 9832
6th Prize Rs.50/-
0029 1461 2570 4702 6166 7761 9080
0089 1535 2591 4764 6787 7764 9184
0091 1647 2648 4796 6806 7903 9187
0235 1697 2743 4925 6867 7946 9327
0313 1824 2809 4940 6898 8089 9546
0435 1836 2841 5248 7030 8093 9599
0479 1899 3357 5341 7075 8167 9859
0750 2043 3594 5415 7196 8235 9870
0856 2069 3657 5552 7270 8463 9996
0896 2185 3943 5686 7336 8621 9997
0954 2207 4171 5755 7377 8645
1213 2219 4427 5842 7401 8897
1248 2509 4458 5914 7643 8935
1391 2512 4646 5964 7738 9024
1395 2528 4686 6124 7741 9036

# కాంగ్రెస్‌కే కన్నడిగుల పట్టం?

>> ఈ పోలింగ్ సరళి స్పష్టంచేస్తోంది. 40 రోజులుగా కొనసాగిన హోరా హోరీప్రచారంలో రెండు జాతీయ పార్టీలు ఓ ప్రాంతీయ పార్టీ అగ్రనేతలు సుడిగాలిపర్యటనలు రోడ్‌షోలునిర్వహించారు. మొత్తం 224 నియోజకవర్గాల్లో 2615 మంది అభ్యర్థులు బరిలోనిలిచారు. వివిధ సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్ సర్వేలో కాంగ్రెస్‌పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి. అధికారంలోకి రావాలంటే మ్యాజిక్‌ఫిగర్ ఏపార్టీకయినా 113 స్థానాలు అవసరం అవుతాయి. వివిధ సంస్థలునిర్వహించిన సర్వేలు అన్నింటిలోనూ కూడా కాంగ్రెస్ పార్టీకే ఎక్కువస్థానాలు రాగలవని అంచనావేసాయి.

| సర్వే సంస్థ పేరు | బిజెపి | కాంగ్రెస్ | జెడిఎస్ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | 83:95 | 100:112 | 21:29 |
| న్యూస్ నేషన్: సిజిఎస్ | 114 | 86 | 21 |
| రిపబ్లిక్ టివి, పిమార్క్యూ | 85:100 | 94:108 | 24:32 |
| సువర్ణ న్యూస్ జన్‌కీబాత్ | 94:117 | 91:106 | 14:24 |
| టివి9, భారత్ వర్ష్ పోల్‌స్ట్రాట్ | 88:98 | 99:109 | 21:26 |
| జీన్యూస్, మాట్రిజ్ | 79:94 | 103:118 | 25:33 |
| టైమ్స్‌నౌ | 78:92 | 106:120 | 20:26 |
| పీపుల్స్ పల్స్ | 70:90 | 107:119 | 23:29 |
| టివి9 కన్నడ సిఓటర్స్ | 83:94 | 100:112 | 21:29 |

# ఇక కేంద్రం వంతు!

>>తీసుకున్నారు. కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాలకు వాటా అంశంపై భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత తొమ్మిదేళ్లుగా ఉన్న 66:34 నిష్పత్తిని కొనసాగించాలని ఏపీ కోరింది. ఆ నిష్పత్తికి ప్రాతిపదిక ఉందని వాదించింది. ట్రిబ్యునల్ తప్ప కేటాయింపులు మార్చే అధికారం ఎవరికీ లేదని పేర్కొంది. తమకు ఈ నిష్పత్తి ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని తెలంగాణ ప్రతివాదన చేసింది. తాత్కాలిక కేటాయింపును గత ఏడాది కూడా తాము వ్యతిరేకించినట్లు తెలిపింది. కల్వకుర్తి,నెట్టెంపాడు,ఎస్ఎల్‌బిసీ కలిపితే 105 టిఎంసీలు వస్తుందని... మొత్తంగా తమకు 811 టిఎంసీల్లో సగంవాటా కావాల్సిందేనని తెలిపింది. అయితే ఎప్పటికప్పుడు అవసరాల ఆధారంగా త్రిసభ్య కమిటీ ద్వారా నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేస్తూ వాటా తేల్చే అంశాన్ని కేంద్రల జలశక్తిశాఖకు నివేదించాలని బోర్డు నిర్ణయించింది. సుంకిశాల ఇన్‌టేక్ వెల్‌కు తమ కేటాయింపుల్లో నుంచే నీటిని తీసుకుంటామని,దీనిపై ఏపీ అభ్యంతరాలు తగవని తెలంగాణ పేర్కొంది. అందుకు సంబంధించిన డిపిఆర్, తదితరాలు ఇవ్వాలని కెఆర్ఎంబీ సూచించింది. కల్వకుర్తి ఎత్తిపోతలకు అదనంగా కేటాయించిన 15 టిఎంసీలపై ఆంధ్రప్రదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. బోర్డు గతంలో ఇచ్చిన తప్పుడు నివేదిక కారణంగానే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారని వివరించింది. అభ్యంతరాలను కేంద్ర జలశక్తి శాఖ దృష్టికి తీసుకెళ్లాలని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు... అంధ్రప్రదేశ్‌కు సూచించింది.

జల విద్యుత్ ఉత్పత్తి,పోలవరం నుంచి గోదావరి జలాల మళ్లింపుతో ఎగువన ఇవ్వాల్సిన 45టిఎంసీల కృష్ణా జలాల విషయంలో రెండు రాష్ట్రాలు భిన్నమైన వాదనలు వినిపించాయి. విభజన చట్టం ప్రకారం బోర్డును తరలించాల్సి ఉందని, విశాఖలో ఉచితంగా కార్యాలయం వసతి కోసం ఓ ప్రభుత్వ భవనాన్ని గుర్తించినట్లు ఏపీ అధికారులు తెలిపారు. బోర్డు తరఫున వచ్చి పరిశీలిస్తే త్వరలోనే తరలింపు సాధ్యమవుతుందన్నారు. ఇదిలా ఉండగా, కృష్ణా జలాలలో నీటి కేటాయింపులు 66:34 శాతం వాటాకు ఒప్పుకునేది లేదని తెలంగాణ నీటిపారుదల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ మరోసారి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు ఉండాలని, కేంద్ర విభజన చట్టం ప్రకారం నడుచుకోవాలని కేంద్ర జల్‌శక్తి శాఖ చెబోతుందని, కచ్చితంగా ప్రత్యేక ట్రిబ్యునల్ ఉండాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యానికి రైతు బలి

>>మునిగిపోయారన్నారు. ఉమ్మడి తూర్పు జిల్లాలో 4.36 లక్షల ఎకరాలలో వరి పంట నష్టపోయిందని,రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో ధాన్యంను కొనుగోలు చేసి భారీ నష్టం జరిగి ఉండేదికాదన్నారు.ప్రతిపక్ష పార్టీలు క్షేత్రస్థాయిలోకి వస్తేనేగాని పాలకపక్షానికి రైతులు గుర్తుకు రాకపోవడం దారుణమన్నారు.ధాన్యంను నింపేందుకు గోను సంచులు లేవని,తేమశాతం సరిగా లేదని పలు ఆంక్షలు పెట్టి ధాన్యంను కొనుగోలు చేయకుండా కాలయాపన చేయడంతో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను కళ్ళాల్లోనే ఉంచేయడంతో వర్షానికి తడిసి ముద్దయ్య, రంగుమారి, మొలకెత్తిందన్నారు. ప్రతిపక్ష నాయకులు పర్యటన విషయాన్ని తెలుసుకున్న అధికార యంత్రాంగం హుటాహుటిన ఆంక్షలు పక్కన పెట్టి అర్ధరాత్రి వరకూ ధాన్యంను కొనుగోలు చేయడం సిగ్గుచేటన్నారు.అప్పుడులేని ఆంక్షలు ఇప్పుడు ఎలా సడలించారని పవన్‌కల్యాణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇదే విధానాన్ని గత వారం అమలు చేస్తే ఎంతోమంది రైతులు ఆర్థికంగాను,మానసికంగాను నష్టపోయేవారుకాదన్నారు.ప్రభుత్వం ఆలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో అకాల వర్షాలకు పంట నష్టం జరిగిందన్నారు.ప్రతీ ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని, అన్నదాతకు అండగా జనసేన పార్టీ ముందుంటుందని పవన్‌కల్యాణ్ తెలిపారు. అంతకుముందు జనసైనికులు, వీర మహిళలు పవన్‌కల్యాణ్‌కు ఘన స్వాగతం పలికారు.

## వారం - వర్జ్యం

**11-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తె కృత్తిక
షష్ఠి మ.12-58; ఉత్తరాషాఢ సా.04-15
వర్జ్యం రా.07-58 ల 09-27
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాలకు హాజరవుతారు. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృషభం:** రుణాలు లభిస్తాయి. సంతాన సమస్యలు పరిష్కారమవుతాయి.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచన ఉన్నాయి. మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి.

**కన్య:** ధన లాభం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**వృశ్చికం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకండి.

**కుంభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. సమస్యలు పరిష్కారం.

**మీనం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కారంపోడి చల్లి రైల్వేకాలనీలో చైన్ స్నాచింగ్

### తోపులాటలో బాధితురాలికి గాయాలు
### రైల్వే కాలనీలలో పెరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు



**గుంతకల్లు రైల్వే, మే 9 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రంలో, స్థానిక రైల్వే శాంతి నగర్ కాలనీలోని నెంబర్ 558/బిలో నివాసం ఉంటున్న, రైల్వే విద్యుత్ నిర్వహణ విభాగంలోని ట్రైన్ లైటింగ్ డిపోలో టెక్నీషియన్-1గా పనిచేస్తున్న రాజేంద్ర కుమార్ భార్య బిజిత మంగళవారం ఉదయం 6గంటల ప్రాంతంలో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న సమయంలో అటుగా వచ్చిన ఇద్దరు వ్యక్తుల్లో ఒకడు బిజిత కళ్లల్లో కారంపొడి చల్లడంతో ఊహించని పరిణామంతో భయభ్రాంతులకు గురైన ఆమె, తేరుకునేలోపే మరో వ్యక్తి ఆమె మెడలోని మూడు తులాల బంగారు గొలుసును బలవంతంగా లాక్కుని పారిపోయాడు అని బాధితురాలు బిజిత తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన తోపులాటలో బాధితురాలికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కుటుంబసభ్యులు బిజితను స్థానిక రైల్వే ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, ఈ సంఘటనకు సంబంధించి బాధితురాలు బిజిత స్థానిక వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది..

### మంత్రి బొత్స సత్యనారాయణ



**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ఏపీ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేసారు. మంగళవారం ఆయన వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తమ ప్రభుత్వం సంక్లిష్ట పరిస్థితుల్లో సైతం రైతులకు అండగా ఉంటుందన్నారు.తడిసిన ధాన్యం ఏ స్థితిలో ఉన్నా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఏ నాడు తన ప్రభుత్వ కాలంలో రైతుల సంక్షేమం గురించి ఆలోచించని విపక్షనేత చంద్రబాబునాయుడు ఇప్పుడు నాటకాలు ఆడుతున్నారన్నారు. రైతులపై బూటకపు ప్రేమ చూపిస్తున్నారు. సీఎం జగన్ అకాల వర్షాలకు పంట నష్టపోయిన మాగాణి, మిర్చి, పత్తి, మొక్క జొన్న తదితర పంటలను రైతు కోవాలని ఆదేశాలు జారీచేసారన్నారు. వారికి ఈ నెలలోనే పంట నష్ట పరిహారంతో సహా, తడిసిన పంటల ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు.ప్రకృతి విపత్తులు సంభవించిన సందర్భాల్లో సీఎం జగన్ రైతులకు అండగా ఉంటున్నారన్నారు. ఏ సీజన్‌కు ఆ సీజన్‌లో పంటనష్ట పరిహారం అందిస్తున్నారన్నారు. అకాల వానల నేపథ్యంలో రైతులకు నష్ట పరిహారం అందించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు,వేగవంతంగా పంట నష్టంపై అంచనా జరుగుతుందన్నారు.నష్టపోయిన ఏ ఒక్కరైతును ప్రభుత్వం విడిచి పెట్టదన్నారు. ప్రజల్లో గుర్తింపు కోసం చంద్రబాబు రైతు యాత్ర అంటూ తయారయ్యాడన్నారు.ఆయన డ్రామాలు రైతులునమ్మరన్నారు.అమరావతిలో పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలన్నదే ప్రభుత్వం ఆలోచ నన్నారు. ఈ విషయంలో సీఎంజగన్ స్థిర చిత్తంతో ఉన్నారన్నారు.అమరావతిలో రైతుల విషయంలో కోర్టు తీర్పునుఅనుసరించి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఏపీ విద్యార్థులందరిని మణిపూర్ నుంచి రాష్ట్రానికి తీసుకుని వచ్చి వారి,వారి స్వస్థలాలకు చేర్చామన్నారు. తాజా విద్యా సంవత్సరంలో పాఠశాలలు తెరిచే నాటికే పాఠ్యపుస్తకాలను జగనన్న విద్యాకానుకతోపాటు అందిస్తోందన్నారు.



మహాయజ్ఞంకు సిఎంజగన్‌ను ఆహ్వానిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టుసత్యనారాయణ

## సిఎంకు 'మహాయజ్ఞం' ఆహ్వానం

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఏపీ ప్రభుత్వం- దేవాదాయ ధర్మాదాయశాఖ నిర్వహణలో విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలకసంస్థ క్రీడా మైదానంలో 'అష్టోత్తర (108)శతకుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల,సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం' నిర్వహిస్తోంది.ఈ నెల 12 నుంచి17వరకు ఈ మహాయజ్ఞం జరుగుతుంది.ఈ యజ్ఞానికి రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి(దేవాదాయ ధర్మాదయశాఖ) కొట్టు సత్యనారాయణ,దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ,వేదపండితులు సీఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో స్వయంగా ఆహ్వానించారు.వేదపండితులు సీఎం జగన్‌కు వేదాశీస్సులు అందజేసారు. ప్రజలు, ప్రభుత్వ సంక్షేమాన్ని కోరుతూ ఈ మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు డిపూటీ సీఎం జగన్ వద్ద ప్రస్తావించారు. ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనే ఉద్దేశంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈ మహాయజ్ఞాన్ని నిర్వహిస్తుందన్నారు. అయిదు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం ప్రారంభ క్రతువుకు సీఎంజగన్ సతీసమేతంగా హాజరు కావాలని కోరారు.ఈ యాగానికి హాజరవుతామని సీఎం జగన్ తెలిపారు.ఈ కార్యక్రమానికి అనుసరణగా శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, శ్రీశైల దేవస్థానం చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి సీఎం జగన్‌ను కలుసుకున్నారు.శ్రీశైలంలో ఈ నెల 25 నుంచి 31 వరకు జరిగే మహారుద్ర శత చండీ వేదస్వాహకార పూర్వక కుంభాబిషేక మహోత్సవం జరుగుతుంది,ఈ కార్యక్రమానికి వారు సీఎం జగన్‌ను స్వయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీశైలం నుంచి వచ్చిన వేదపండితులు సీఎంకు శాస్త్రోకంగా తీర్థప్రసాదాలను అందించారు.

# మంచుకొండల్లో ఏడుకొండలస్వామి ఆలయం

## జూన్ 8న జమ్మూలో ఆలయ మహాసంప్రోక్షణ





**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దేశవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు వారివారి ప్రాంతాల్లో అనుకున్నరోజు కొలిచే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయాలను నిర్మిస్తోంది. దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రప్రభుత్వాల సహకారంతో అనేకచోట్ల శ్రీవారి ఆలయాల నిర్మాణాలనుచేపడుతోంది. ఇప్పటికే మంచుకొండల్లోని జమ్మూలోని మజీన్‌గ్రామంలో ఆ ప్రభుత్వం కేటాయించిన 62 ఎకరాల స్థలంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించిన స్వామివారి ఆలయం పనులు పూర్తికావడంతో ఆలయ మహాసంప్రోక్షణ వైదిక కార్యక్రమం చేపట్టేందుకు ముహూర్తం ఖరారు చేసింది. జూన్ 8వతేదీ గురువారం ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు మహాసంప్రోక్షణ,12గంటలకు భక్తులకు ఉచిత దర్శనం ప్రారంభకానుంది. ఇప్పటికే జమ్మూలోని ప్రసిద్ధ వైష్ణోదేవి ఆలయానికి వేలాది సంఖ్యలో తరలివెళ్ళే భక్తులు జమ్మూ-కాత్రా మార్గంలో ఈ ఆలయం ఉండటంతో, భక్తులు దేవదేవుని దర్శనం చేసుకుని ఆశీస్సులు కూడా అందుకోవచ్చని అన్నారు. ఈ ఆలయం నగరానికి దూరంగా ఉండటంతో 24గంటల పాటు శాశ్వత భద్రతా వ్యవస్థ ఏర్పాటుకు జమ్మూ ప్రభుత్వాన్ని టిటిడి కోరింది.

హిందూ ధర్మప్రచారంలో భాగంగా కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో ఆలయాలను టిటిడి నిర్మిస్తోంది. ఇటీవల తమిళనాడు రాష్ట్రం చెన్నైనగరం, విశాఖపట్నం రుషికొండ, భువనేశ్వర్ ,అమరావతి తదితర ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణం పూర్తిచేసి ఆయా ప్రాంతాల భక్తులకు మరింత చేరువచేశారు. త్వరలో మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో నవీముంబైలో గోవిందుని ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన పనులు మొదలుపెట్టనున్నారు. అలాగే రాయపూర్, అహమ్మదాబాద్‌లలో ఏడుకొండల వాని ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు. దేశవిదేశాల నుంచి ప్రతిరోజూ కలియుగవైకుంఠం తిరుమలకు లక్షలాదిమంది భక్తులు విచ్చేస్తున్నారు. ఆ దేవుని దర్శనానికి గంటలగంటల తరబడి నిరీక్షించి ప్రశాంత దర్శనం చేసుకుని తిరుగుముఖం పడుతున్నారు. ఇలా అనుకున్నదే తడవుగా తమకు ఇష్టమైనరోజు తిరుమలకు చేరుకోలేని భక్తులకు ఆయా ప్రాంతాల్లోనే ఆలయాలను నిర్మించి స్వామివారి దర్శనభాగ్యం, సేవలను అందుబాటులోకి తీసుకువస్తోంది. తాజాగా జమ్మూలో 30కోట్ల రూపాయలతో శ్రీవారి ఆలయం, ఉప ఆలయాలు,పోటు ఇతర సదుపాయాలు కల్పించారు.

**జూన్ 3నుంచి 8వరకు ప్రత్యేక కార్యక్రమాలు**

జమ్మూలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో జూన్ 3వతేదీ నుంచి 8వరకు విగ్రహ ప్రతిష్ట,మహాసంప్రోక్షణ కార్యక్రమాలు నిర్వహించను న్నామని టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ ఆలయంలో జరగనున్న మహాసంప్రోక్షణ కార్యక్రమానికి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, ఆలయంలో మరింత సదుపాయాలు కల్పనపై మంగళవారం జమ్మూలోని టిటిడి ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఢిల్లీ ఆలయం స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాం తిరెడ్డి, టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం, సిఇ నాగేశ్వరరావు, జమ్మూఎస్‌పి రాహుల్, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్ఇలు సత్యనారయణ, వెంకటేశ్వర్లు, పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి చైర్మన్ పరిశీలించారు. త్వరలోనే జమ్మూవా సులకు, భక్తులకు యాత్రికులకు వెంకన్న ఆలయం సందర్శన భాగ్యం కలగనుందన్నారు. జూన్ 8న మహాసం ప్రోక్షణ నిర్వహిస్తామన్నారు.



## పూర్తిస్థాయిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు

### బర్డ్ ఆస్పత్రి అభివృద్ధిపై జెఇఒ సదాభార్గవి

**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా పలు రకాలుగా బాధపడుతున్న వికలాంగులు, మోకీళ్ళనొప్పులు రోగులకు మెరుగైన వైద్యసేవలందించే దిశగా బర్డ్ ఆస్పత్రిలో సదుపాయాలు కల్పిస్తున్నట్లు టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. తిరుపతిలోని బర్డ్‌ఆస్పత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంగళవారం ఆస్పత్రిలో జెఇఒ సదాభార్గవి, బర్డ్ ప్రత్యేక అధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డి, ఇన్‌ఛార్జిడిఎఫ్ఒ, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్,ఇఇలు కృష్ణారెడ్డి, మనోహరం, ఎలక్ట్రికల్ డిఇ సరస్వతి, ఆర్ఎంఒ డాక్టర్ కిషోర్,డాక్టర్ వేణుగోపాల్‌తో కలసి సమీక్షించారు. ఆస్పత్రిలో సీటింగ్ ఏర్పాట్లు, ఫలహారశాల, ఆర్వోప్లాంట్, అగ్నిమాపక పరికరాలు, రోగుల సహాయకులకు అన్నప్రసాద పంపిణీ ప్రాంతం పనులను పూర్తిచేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. ఆస్పత్రికి భద్రతను పెంచాలని ఆదేశించారు.



### ఏడుకొండల్లో పదవరోజు 'సుందరతిరుమల శుద్ధ తిరుమల'

**తిరుమల,మే 9ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలను మరింత పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా సుందర తిరుమల శుద్ధ తిరుమల కార్యక్రమంలో మంగళవారం పదవరోజు పలువురు టిటిడి అధికారులు, ఉద్యోగులు పాల్గొని కొండపై రోడ్లను, పరిసరాలను శుభ్రం చేశారు. పారిశుధ్య కార్మికులు విధులను బహిష్కరించిన విపత్కర సమయంలో ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తిరుమలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అభినందనీయమని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. హోదాతో సంబంధం లేకుండా అందరూ స్వచ్ఛందంగా క్రమశిక్షణతో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని కొనియాడారు. ఉద్యోగులకు తోడుగా శ్రీవారి సేవకులు ముందుకు వచ్చి పారిశుధ్యసేవలందిస్తున్నారని చెప్పారు. నెలరోజులపాటు ఇలా చేయడం వల్ల ఇతర ఆధ్యాత్మిక సంస్థలకు స్ఫూర్తిగా నిలుస్తామన్నారు. ఇప్పటివరకు పదిరోజుల్లో 5వేలమంది ఉద్యోగులు, 2వేలమంది శ్రీవారిసేవకులు పారిశుధ్య విధుల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నారన్నారు.

## శివయ్య సేవలో సంకటహార చతుర్దశి హోమాలు

**శ్రీకాళహస్తి,మే 9 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి వేసవి సెలవుల సందర్భంగా భక్తుల తాకిడి ఓ మోస్త రుగా ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం సంకట హర చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది. మంగళవారం సంకట హర చతుర్థశి సందర్భంగా ' ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాతో అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహార చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలను 'సేవగా ' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహార చతు ర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది.ఈ నేపథ్యంలో మంగళవారం సంకట హర చతుర్థశి సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారథ్యంలో శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు. తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠి స్తుండగా హోమాలు నిర్వహించారు.ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు. తరువాత పూర్ణాహుతి జరిపించారు. పూజలను శ్రీనివాసులు గురుకుల్ నిర్వహించగా ఏర్పాట్లను సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, వేదపండితులు హేమంత కుమార్, పరిచారకులు గోవిందస్వామి పర్యవేక్షించారు. ఆలయాధికారులు, భక్తులు పాల్గొని స్వామి కృపా కటాక్షాలను అందుకున్నారు.



అంజంజి వినాయకు ఆలయం వద్ద సంకట హార చతుర్ధశి పూజలు పాల్గొన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు



## తిరుపతి గంగమ్మ మహిమాన్విత తల్లి

### గణపతి సచ్చిదానందస్వామి

**తిరుపతి,మే 9 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి చెల్లెలని, ఆమె తిరుపతిలో తాతయ్యగుంట గంగమ్మగా వెలసి మహిమగల తల్లిగా ప్రజలను కాపాడుతోందని మైసూరు దత్తపీఠం పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి తెలిపారు. ఇటీవల గంగమ్మ ఆలయ మహాకుంభాభిషేకం పూర్తిచేసుకుని వారంరోజుల గంగజాతరకు సిద్ధమైంది. గంగమ్మజాతరలో భాగంగా మంగళవారం ఆలయ ఆవరణలోని విశ్వరూపస్థూపానికి విశేష అభిషేకం నిర్వహించారు.అనంతరం గణపతిసచ్చిదానంద స్వామి శిష్యులతో కలసి అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. స్వామివారికి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలక మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డి, ఆలయ చైర్మన్ గోపీ యాదవ్, ఇఒ మునికృష్ణ ,అర్చకులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న గణపతిసచ్చిదానందస్వామి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి కర్పూర హారతులిచ్చారు. గంగమ్మ మహామహిమాన్వితమైన తల్లిఅని, ఆలయ పునరుద్ధరణ, మహాకుంభాభిషేకంతో తిరుపతినగరం మరింత అభివృద్ధి చెందుతుందని, నగర ప్రజలు సంతోషంగా ఉంటారన్నారు.

## జూ పార్కులో తెల్లపులి మృతి

**ఆరిలోవ (విశాఖపట్నం), మే 9, ప్రభాతవార్త:** ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో సోమవారం కుమారి అనే తెల్లపులి (19)గత కొంత కాలంగా మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంతో బాధపడుతూ మృతి చెందినట్టు జూ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 2004లో జన్మించిన ఈ పులి 2007లో హైదరాబాద్‌లోని నెహ్రూ జంతు ప్రదర్శనశాల నుండి వైజాగ్ జూ పార్కుకు తీసుకువచ్చారు. 16 సంవత్సరాల జీవిత కాలంలో మొత్తం 9 తెల్ల పులిపిల్లలకు జన్మనిచ్చింది.

## షణ్ముఖునికి షోడశాభిషేకాలు: భక్తులతో కిట కిట లాడిన ఆలయం

**శ్రీకాళహస్తి,మే 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలోవెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం,శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన' షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పొటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకటుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహి స్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.



షణ్ముఖ స్వామికి ప్రత్యేక అలంకారాలు

## తాతయ్యగుంట గంగమ్మజాతరకు శాస్త్రోక్తంగా వడిబాలు

### నేటి నుంచి వేషాలు



**తిరుపతి,మే9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిపుణ్యక్షేత్రంలో వెలసిన తాతయ్యగుంట గంగమ్మఆలయంలో వారం రోజులపాటు జరిగే గంగజాతరకు తొలిఘట్టంగా మంగళవారం ఉదయం ఆలయంలోని విశ్వరూపస్థూపానికి విశేషఅభిషేకం జరిగింది. జాతర ప్రారంభానికి సూచకంగా అమ్మవారి ప్రతిరూపమైన విశ్వరూపస్థూపానికి పవిత్రజలం, పసుపునీళ్ళు, పాలు,కుంకుమ,కొబ్బరినీళ్ళతో వేదమంత్రోచ్ఛరణలతో ఆలయ అర్చకులు విశేష అభిషేకం చేశారు. అనంతరం స్థూపాన్ని పసుపు, కుంకుమతో అలంకరించి పూలమాలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి కర్పూర హారతులిచ్చారు. ఈ సందర్భంగా గంగజాతర విజయవం తంగా, ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని అమ్మవారిని ప్రార్థిస్తూ విశ్వరూపస్థూపానికి వడిబాలు కట్టారు. భక్తులకు అభిషేకజలం సంప్రోక్షణ చేశారు. గంగమ్మజాతరలో భాగంగా మంగళవారం రాత్రి పుట్టింటి తిరుపతి రూరల్ అవిలాల నుంచి సారె తీసుకువచ్చి చాటింపు వేశారు. బుధవారం ఉదయం నుంచి వారం రోజులపాటు చిన్నపిల్లలు, పెద్దలు, భక్తులు తమకు తోచిన విధంగా వేషధారణలతో అమ్మవారి కృపకు పాత్రులవుతారు.

# ఇయర్ బడ్స్ కోసం స్నేహితుడిని తుదముట్టించిన నిందితులు

### గంజాయితో కేసును ముడి పెట్టద్దన్న వైనం
### సామాజిక మాధ్యమాల ద్వారా వాస్తవాలను మాత్రమే ప్రచారం చేయాలని వినతి
### ఆధారాలు లేకుండా అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి జాషువా,ఎన్టీఆర్ జిల్లా సిపి క్రాంతి రాణా టాటాలు

**విజయవాడ క్రైం, మే 9,ప్రభాత వార్త:** పెనమలూరు మండలం, ఎనికేపాడు వద్ద జరి గిన హత్యలో మిస్టరీని పోలీసులు ఛేధించారు. మంగళవారం కృష్ణా జిల్లా ఎస్‌పి జాషువా, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటాలు సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెన మలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎనికేపాడు, విజయసాయి ఇంజనీరింగ్ కళాశాల వెనుక ఉన్న ఖాళీ మైదానంలో జరిగిన హత్య కేవలం ఖరీదైన ఇయర్‌బడ్స్ కోసం స్నేహితుల మధ్య జరిగిన స్వల్ప వివాదం కారణమేనని పేర్కొన్నారు. ఈ కేసులో హతుడు చెన్నూరి అజయ్ సాయి కేసులోని నిందితులు స్నేహితులు.ఈ నెల 7న రాత్రి సమయంలో సంతోష్ అనే ఒక స్నేహితుని ఇంటి వద్ద వీరంతా కలిసారు. అనంతరం ఇందులో ఒకరైన మణికంఠకు చెందిన ఖరీదైన ఇయర్‌బడ్స్ కనిపించకపోవడంతో వీరు చెన్నూరి అజయ్ సాయిపై అనుమానం వ్యక్తం చేశారు. అతనిని ప్రశ్నించగా ఒకసారి తీసానని, ఒకసారి తీయలేదని పొంతన లేని సమాధానాలు చెప్పడంతో 8వ తేదీ అజయ్ సాయి,అతని ఐదుగురు స్నేహితులు వాటిని వెతకడానికి ఉదయం విజయ ఇంజనీరింగ్ కళాశాల వెనుక ఉన్న ఖాళీ ప్రదేశానికి రమ్మని పిలిచారు. రెండు మూడు చోట్ల వెతికినా ఇయర్ బడ్స్ కనిపించక పోవడంతో వారు అజయ్ సాయిని కొట్టగా అతను అస్వస్థతకుగురయ్యాడు.అనంతరం నిందితులు అక్కడి నుండి ఉడాయించారు. నిందిఉతులైన మణికంఠ,నరాగార్జునలు విజయ హాస్పటల్ నందు ఫిట్స్ కారణంగా రోడ్డుపై స్పృహకోల్పోయిపడిపోయినట్లు పేర్కొని అడ్మిట్ చేశారు. చికిత్స తీసుకుంటూ అజయ్‌సాయి మృతిచెందడంతో ఆస్పత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు.పెనమలూరు పోలీసులు అజయ్‌సాయి మృతదేహాన్ని పరిశీలించి అతని స్నేహితులైన నాగార్జున,మణికంఠలను విచారించి వారినుండి వెల్లడైన సమాచారం మేరకు దీనిని హత్య కేసుగా నమోదుచేశారు. ఈ కేసులో మరొక నిందితుడిని కూడ అదుపులోకి తీసుకున్నామని మరో ఇద్దరునిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు. ఈ సందర్భంగానిందితులు మత్తు పదార్థా లను సేవించి ఆఘర్షణలో హత్య చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో ఆధారాలు లేకుండా ప్రసారం చేశారని,అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## హజ్ యాత్రీకులపై అదనపు ఆర్థిక భారం లేకుండా చూస్తాం

### డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా



**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్ళే హజ్ యాత్రీకులపై అదనపు ఆర్థిక భారం లేకుండా చూస్తామని తెలిపారు.ఏపీ డిప్యూటీ సీఎం.(మైనార్టీ మంత్రిత్వ శాఖ)అంజాద్ భాషా ఢిలీ నుంచి మీడియాతో మాట్లాడుతూ హజ్ యాత్రికులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచా ్చరు.కేంద్రాన్ని మరోసారి పరిశీలించాలని కోరారు.విమాన టిక్కెట్ ధరల్లో ఉన్న వత్యాసం వల్లే ఖర్చు పెరిగిందన్నారు. విమాన టిక్కెట్లు ధరలను తగ్గించని కోరినట్లు వివరించారు. ఎంబార్కేషన్ పాయింట్‌ను విజయవాడ కాకుండా,హైదరాబాద్,బెంగుళూరులకు మార్చమని అడిగామన్నారు.అదనపు ఆర్థికభారం "హజ్" యాత్రికులు మోయాల్సిన పరిస్థితే వస్తే. విధిలేని పరిస్థితుల్లో ,ఆ మొత్తం ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాజకీయ పార్టీలు విమర్శలు చేయడం తగదన్నారు. అంజాద్ భాషా విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్ళే యాత్రికులకు ఒక్కొక్కకి రూ.3.88లక్షల ఖరు ్చ అవుతుందని సెంట్రల్ హజ్ కమిటీ ఆఫ్ ఇండియా,కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా సర్క్యులర్ జారీచేసాయని తెలిపారు. హైదరాబాద్ నుంచి వెళ్ళే హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి రూ.3.05లక్షల, బెంగుళూరు నుంచి రూ.3.04లక్షలు నిర్ణయించారు. ఏపీ నుంచి హజ్ యాత్రికులకు ఇది భారం అవుతుందన్నారు. ఈ విషయాన్ని పునఃపరిశీలించాలని పౌర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్యసింధియాను కలిసి కోరామని తెలిపారు. విజయవాడ నుంచి 1985 మంది యాత్రి కులు అదనపు ఆర్థికభారం మోయాల్సి వస్తుందన్నారు. ఏపీ నుంచి వెళ్ళే హజ్ యాత్రికుడు అదనంగా రూ.83వేలు ఖర్చును భరించాల్సి వస్తుందన్నారు. టెండర్లు జారీచేయడం ద్వారానే విమాన టిక్కెట్లు ధరలు నిర్ణయం జరుగుతుందని కేంద్రమంత్రిసింధియా తెలిపారన్నారు. ఎయిర్‌లైన్స్ సంస్థతోను మాట్లాడతామని ఆయన హామీని ఇచ్చారన్నారు. ఈ విషయంపై కేంద్రమంత్రి స్మృతి ఇరానీని కూడా బుధవారం కలువనున్నట్లు తెలిపారు.

## అందరికీ మంచిజరగాలి: తమిళనాడు మాజీ సిఎం పళనిస్వామి



**తిరుమల,మే 9ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లోని ప్రజలతో బాటు తమిళనాడు రాష్ట్రప్రజలకు అంతా మంచి జరగాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పళనస్వామి తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని ఉదయం ఆయన అనుచరులతో కలసి వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల అఖిలాండం వద్దకెళ్ళి కొబ్బరికాయను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

## ఐఎఎస్,ఐపిఎస్ అధికారుల జైలు శిక్షను నిలిపివేసిన హైకోర్టు

**విజయవాడ,మే9,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు ధిక్కరణ కేసులో ఐఏఎస్ అధికారి కృష్ణబాబు, ఐపీఎస్ ద్వారకా తిరుమల రావుకు విధించిన జైలు శిక్షను జరిమానాను హైకోర్టు నిలుపుదల చేసింది.తదుపరి విచారణను జూన్16కు వాయిదా వేసింది.ఆర్టీసీలో పనిచేస్తున్న ఫీల్డ్‌మెన్ ఉద్యోగులు తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం,వారిని రెగ్యులరైజ్ చేయాలని గతంలో ఆదేశాలు జారీ చేసింది.అయితే కోర్టు ఆదేశాలను అనుసరించి రవాణాశాఖాధికారులు స్పందించడం లేదని ఫీల్డ్‌మెన్ ఉద్యోగులు తిరిగి న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఆ మేరకు పిటిషనర్లు కోర్టు ధిక్కరణ వ్యాజ్యాన్ని దాఖలు చేసారు..ఉద్దేశపూర్వకంగా తమ ఆదేశాలను అధికారులు అమలు చేయలేదని హైకోర్టు సింగిల్ బెంచి అభిప్రాయపడింది.ఈ నెల 2న అప్పటి రవాణాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం.తిరుమల కృష్ణబాబు, ఇప్పటి ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమల రావులకు నెల రోజుల జైలుశిక్షను, జరిమానాను విధించింది.ఈ నెల 16లోపున లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ ఆదేశాలపై అధికారులు తిరిగి హైకోర్టును ఆశ్రయించి.తీర్పును పునఃపరిశీలించాలని అభ్యర్థించారు.ఈ రోజు జరిగిన విచారణలో అధికారులకు వేసిన శిక్షను నిలుపుదల చేసింది.

వార్త

నిరుపేదల కష్టాలను చూసి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.

-స్వామి వివేకానంద

# 'ఉగ్ర' కదలికలు!


తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఉగ్రకలకలం రేగింది. హైదరాబాద్ కేంద్రంగా ఉగ్రవాద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో మధ్యప్రదేశ్‌కు చెందిన యాంటిటెర్రరిస్ట్ స్క్వాడ్ (ఎటిఎస్) మంగళవారం ఐదుగురిని అరెస్టు చేశారు. పరారీలో ఉన్న మరొక వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చేస్తున్నారు. కరుడుగట్టిన ఉగ్రవాద సంస్థ హిజ్బి ఉత్ తహరీతో సంబంధాలున్నాయనే ఆరోపణతో అరెస్టు చేసి స్థానిక న్యాయస్థానంలో హాజరు పరిచి భోపాల్‌కు తరలించారు. కేంద్రనిఘా సంస్థలు సమాచారం మేరకు ఎటిఎస్ పోలీసులు అటు భోపాల్‌లోనూ, ఇటు హైదరాబాద్‌లోనూ ఏకకాలంలో దాడులు చేసి పదహారు మందిని అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ముగ్గురు మారుపేర్లతో చెలామణి అవుతున్నట్లు కూడా పోలీసువర్గాలు గుర్తించాయి. భోపాల్‌కు చెందిన ఒక వ్యక్తి ఒడిశాకు చెందిన మరొకరు ఐదేళ్ల క్రితమే నగరానికి వచ్చినట్లు సమాచారం. మరొకవ్యక్తి ప్రముఖవైద్యకళాశాలలో ఫార్మసుటికల్ బయో టెక్నాలజీ విభాగం అధిపతిగా ఉన్నత పదవిలో పనిచేస్తున్న విషయం కూడా దర్యాప్తులో బయటపడింది. మొత్తం మీద ఉగ్రవాద కదలికలను పసిగట్టి కేంద్ర నిఘావర్గాలు ఇచ్చిన నిర్దిష్టమైన సమాచారం మేరకే ఎటిఎస్ పకడ్బందీగా దాడులు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. యువతను ఉగ్రవాదంవైపు ఆకర్షించేందుకు సమావేశాలు నిర్వహించడం లాంటి రహస్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు నిఘావర్గాలకు సమాచారం అందింది. హైదరాబాద్‌లో జరిగిన సమావేశాలకు భోపాల్ నుంచి మరికొందరు హాజరైనట్లుకూడా నిఘావర్గాలకు సమాచారం అందింది. పేలుడు పదార్థాల తయారీలోనూ, అణు ఆయుధాల వినియోగంలోనూ వీరు శిక్షణ పొందినట్లు కూడా చెప్తున్నారు. ఈ కదలికలపై చాలా రోజుల కిందటి నుంచే నిఘాపెట్టిన పోలీసులు నాలుగు రోజుల క్రితమే హైదరాబాద్‌కు వచ్చి తెలంగాణకు చెందిన కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం, టాక్స్ ఫోర్స్ సిబ్బంది సహాయంతో అనుమానితుల కదలికలపై నిఘా పెట్టి మంగళవారం అటు భోపాల్‌లో, ఇటు హైదరాబాద్‌లో ఒకేసారి వీరిపై దాడి చేసి వ్యూహాత్మకంగా వ్యవహరించి పట్టుకున్నారు. ఉగ్రవాద కార్యక్రమాలు విస్తరించేందుకు కొన్ని ఉగ్రవాద సంస్థలునిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ఈ సంస్థల వెనుక పాకిస్థాన్ ఐఎస్ఐ హస్తం ఉందనే విషయం నిర్వివాదం. భారత్‌లో అస్థిరపరిస్థితులను పాకిస్థాన్ గూఢాచారి సంస్థ ఇంటర్‌సర్వీస్ ఇంటెలిజెన్స్ (ఐఎస్ఐ) తన అనుకూలంగా మలుచుకోవడం ఏనాటి నుంచో కొనసాగిస్తున్నది. దేశంలోఎలాంటి ఉద్యమాలు జరుగుతున్నా వాటిలో ఈ ఉగ్రవాదులను చొప్పించేందుకు ఎప్పటికప్పుడు పావులు కదుపుతూనే ఉంది. ఖలిస్థాన్ ఉద్యమాన్ని పునరుద్ధరించి ప్రోత్సహించేందుకు కూడా స్థానికముఠాలను ఎంపిక చేసుకొని వారిని విద్రోహశక్తులుగా మార్చేందుకు నిరంతరం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. దేశీయంగా ఖలిస్థాన్ ఉద్యమానికి ప్రస్తుతం అంతటి మద్దతు లేకపోయినా కొన్ని గ్రూపులు ఉత్తర అమెరికా, ఐరోపా నుంచి పనిచేస్తూ దాన్నిఎగదోసేందుకు తమవంతు కృషి చేస్తున్నాయి. ముఖ్యమంత్రి పదవికి కెప్టెన్ రాజేంద్రసింగ్ రాజీనామా చేసిన తర్వాత లూధియానాలో జిల్లా కోర్టులో బాంబుపేలుడు సంఘటన సంభవించింది. ఆ దాడిలో కీలక సూత్రధారి సిక్కు వేర్పాటువాది జస్వందర్ సింగ్‌ను భారత సమాచారం మేరకు జర్మనీలో అక్కడి భద్రతాదళాలు అరెస్టు చేశాయి. ఐఎస్ఐతో సంబంధాలున్న జస్వందర్ సింగ్ పాక్ సరిహద్దుల నుంచి పంజాబ్‌లోకి ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని అక్రమంగా తరలిస్తున్నట్లు జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఐఎ) గుర్తించింది. వివాదాస్పద 'సిఖ్స్ ఫర్ జస్టిస్' ఉద్యమంలో జస్వందర్ సింగ్ కీలకసభ్యుడిగా ఉన్నట్లుగా బయటపడింది. భారత్‌ను లక్ష్యంగా చేసుకున్న జిహాదీ ఖలిస్థాన్‌మూకలు ఎన్నోఏళ్లుగా ఐఎస్ఐ తమ సహాయసహకారాలు అందచేస్తున్నది. ఈ ఉగ్రవాద సంస్థలు భారత్‌లో చాపకింద నీరువలె వేళ్లూనుకుంటున్నది. తీవ్రవాద విస్తరణకు కొత్తకొత్త పద్ధతులను ప్రవేశపెడుతున్నారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యపౌరులను కూడా ఉగ్రవాదులుగా మారుస్తున్నారు. ఇంటర్నెట్ ఆధారంతో ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సాప్, తదితర సాంకేతిక పరిజ్ఞానంతో సామాజిక మాధ్యమాలతో తీవ్రవాద విషవాయువులను అంతటా విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. వివిధ దేశాల్లో రిక్రూట్‌మెంట్ కోసం, శిక్షణ కోసం వీరు అనుసరిస్తున్న మార్గాలు చూస్తుంటే అమెరికా వంటి అగ్రరాజ్యాలు కూడా ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వాలకు సంబంధించిన సైనికపరమైన సమాచారాలు రాబట్టడం కోసం కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతీ యువకులకు భారీమొత్తంలో డబ్బు చెల్లిస్తున్నట్లు సమాచారం. సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకొని ఉగ్రవాద భావజాలాన్ని యువతరం మెదళ్లలోకి చొప్పించే ప్రయత్నం జరుగుతున్నది. విద్వేష భరితమైన వ్యాఖ్యలు ప్రచారం చేయడం, వాటికి ఆకర్షితులై స్పందన చూపే వారిని గుర్తించి, వారిలో ఉగ్రవాద భావాలను బలంగా చొప్పించడం ఒక ఉద్యమంలా నడిచిపోతున్నది. దీంతో ఎక్కడ ఉగ్రవాదులు తయారవుతున్నారో గుర్తించలేని పరిస్థితి నెలకొంటున్నది. ప్రస్తుతం హైదరాబాద్, భోపాల్‌లో పట్టుబడినవారిలో కొందరు ఉన్నతపదవుల్లో ఉండడం గమనార్హం. ఏదిఏమైనా ఉగ్రవాద నిర్మూలనను భద్రతాదళాలపైనే వదలకుండా పిల్లలు దారితప్పకుండా చూసుకోవాల్సిన బాధ్యత పౌరసమాజం మీద కూడా ఉంది.

రోజంతా కష్టించి పనిచేస్తేరాత్రి హాయిగా నిద్రపట్టినట్లుగా, జీవితాన్ని సద్వినియోగం చేసుకుంటే మరణం ఆనందంగా ఉంటుంది.



లియొనార్డో డావిన్సీ

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.



బాల్జాక్


# పరీక్షల ఒత్తిళ్లతో ప్రాణాలొదులుతున్న విద్యార్థులు!

**ఢిల్లీ ప్రభుత్వంలాగా 25 శాతం బడ్జెట్ కేటాయింపులతో ప్రభుత్వమే అత్యంత నాణ్యమైన మాధ్యమిక విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించాలి. ఆ పరిస్థితి వచ్చేంత వరకు ప్రైవేట్ కళాశాలలో ఫీజులను నియంత్రించాలి. యేటా కార్పొరేట్ కళాశాలల ఆదాయవ్యయాలపై సోషల్ ఆడిట్ జరపాలి. సుశిక్షితులైన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రతిరోజూ అనివార్యంగా పి.టి క్లాసులను నిర్వహించాల్సిందే. వీటికి అదనంగా విద్యార్థులలో మానసిక ఒత్తిళ్లను తగ్గించి చదువుల పట్ల మరింత ఆసక్తిని కలిగించడానికి కావల్సిన ఉత్తేజాన్ని అందించడానికి అవసరమైన వీకెండ్ వినోదాన్ని అందించాలి. అదేవిధంగా సుశిక్షితులైన మనోవిజ్ఞానవేత్తల చేత కౌన్సిలింగ్ సదుపాయాన్ని కలిగించే బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తించాల్సిందే.**



నీలం సంపత్

పాఠశాల విద్య బాలారిష్టాలనధిగమించి వందకి 80మంది డ్రాప్ ఔట్లుగా ఆగిపోగా కేవలం 20 మంది విద్యార్థులు మాత్రమే కోటి ఆశలతో ఇంటర్మీడియేట్ కోర్సులో చేరుతున్నారు. రాష్ట్రంలో మాధ్యమిక విద్యాశాఖ తీరుకు దర్పణంగా ఇంటర్ విద్యా వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుని సదరు విద్యార్థులలో కొంత మంది తమ ఆశల సౌధమైన ఉన్నత విద్యను చేరుకోలేక బలవంతపు మరణాలకు పాల్పడుతూ తమ తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిలిస్తున్న వైనం కన్నీళ్లు తెప్పిస్తోంది. మరికొన్నిసందర్భాల్లో కొంత మంది తల్లిదండ్రులు ఇంటర్ విద్యలో తమ పిల్లల వైఫల్యానికి నిరాశ చెంది ప్రాణాలొదులుతుండడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. రాజ్యాంగ ధర్మాన్ని అనుసరించి ఈదేశప్రజలకు ఉన్నతప్రమాణాలతో కూడిన ఉచిత పాఠశాల విద్యను సమకూర్చాల్సిన ప్రభుత్వాలు 80శాతం మంది విద్యార్థులను పాఠశాల స్థాయిలోనే డ్రాప్‌ఔట్లుగా మారుస్తున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో దేశసంపద పిడికెడు మంది చేతుల్లో బందీగా మారి కోట్లాదిదేశ ప్రజలు ఆకలి చావులతో అల్లాడుతుంటే ఇంటర్మీడియేట్ స్థాయికి చేరుకున్న 20శాతం విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంటర్ విద్యను ప్రభుత్వాలు సమకూర్చలేకపోవడం బాధాకరం. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ప్రభుత్వాలువిద్యారంగం నుండి వైదొలుగుతూ ప్రైవేటీకరణ వైపు పరుగులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మూడురకాల జూనియర్ కళాశాలలు ఇంటర్మీడియేట్ విద్యను అందిస్తున్న వైనం బహిరంగ రహస్యమే. ప్రభుత్వ నిధులతో నడిచే ప్రభుత్వ జూనియర్ కళాశాలలతోపాటు విద్యాధికులైన వ్యక్తులు తమ సమిష్టి నిర్వహణలో కొనసాగిస్తున్న సహకార జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ రంగంలో భాగంగా కొనసాగుతున్న బడ్జెట్ జూనియర్ కళాశాలలు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు కాగా ఆత్మహత్యల పరంపర కేవలం కార్పొరేట్ కళాశాలల్లోనే కొనసాగుతుండడం అత్యంత దురదృష్టకరం. మాధ్యమిక విద్యాశాఖ నిబంధనలననుసరించి కళాశాలల్లో అవసరమైన సంఖ్యలో తరగతిగదులు కానీ, ఆహ్లాదకరమైన క్యాంపస్ వాతావరణం కానీ, సుశిక్షితులైన అధ్యాపకుల నియామకం కానీ,క్రీడామైదానాలు కానీ, లైబ్రరీ, లాబోరేటరీ సదుపాయాలు కానీ సమాకూర్చకుండా పట్టణకూడళ్లలో, ఇరుకు గదుల్లో, కోళ్ల ఫారాలను మరిపించే ఆవరణలతో ఉన్నప్పటికీ ప్రభుత్వాల దాతృత్వంతోనే కార్పొరేట్ కళాశాలలు పుట్టుకొస్తున్న వైనం బహిరంగ రహస్యమే. ఓ దశాబ్దం రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు,నెల్లూరు, విజయవాడ ప్రాంతాల్లో ట్యుటోరియల్స్ ద్వారా విద్యావ్యాపారాన్ని ప్రారంభించిన వారే అదే వ్యాపార దృక్పథంతో ఆనాటి,నేటి ప్రభుత్వాలిచ్చే ప్రోత్సాహకాలతో స్పెషల్ అకాడమిక్ జోన్లుగా రూపాంతరం చెంది కార్పొరేట్ కల్చర్‌తో తిమింగలాలుగా మారి చిన్నచిన్న పట్టణాల్లో, గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలను తమ స్వాధీనంలోకి తీసుకుంటూ ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థ విధ్వంసానికి పాల్పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ఎసి,నాన్ఎసి క్యాంపస్‌ల పేరుతో యేడాదికి రెండు నుండి మూడు లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ 95 శాతం మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను సమకూర్చకుండా కేవలం ఐదుశాతం మంది విద్యార్థులపైనే ఫోకస్‌పెడుతూ మార్కులపోటీకి, ర్యాంకుల వేటకు వారిని మాత్రమే సిద్ధం చేస్తుండడం గమనార్హం. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియేట్ నుండి ఎలాంటి అనుమతుల్లేకుండానే అనధికారికంగా రెండు, మూడు వేల మంది విద్యార్థులతో వివిధ ప్రాంతాలలో క్యాంపస్‌లను నడుపుతున్న వైనం ప్రభుత్వ ఆజమాయిషీని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. ఆకు రౌడీల్లాంటి వార్డెన్ల క్రూరత్వంలో జైళ్లను మరిపించే హాస్టల్ వాతావరణంలో అరకొర వైద్యసదుపాయాలతో అమాయకులైన విద్యార్థులు వారి టార్చర్‌ని భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనంతో గుండెచెరువౌవుతోంది.



అకడమిక్ షెడ్యూల్‌ని ఫాలో కాకపోవడం. అడ్మిషన్ నోటిఫికేషన్ రాకముందే కాదు, ఇంకా యస్.యస్.సి పరీక్షా ఫలితాలు వెల్లడికాక ముందే తమతమ పి.ఆర్.ఓ సిస్టమ్ ద్వారా ఏజెంట్ల నియామకంతో, మోసపూరితమైన, ఆకర్షణీయమైన వ్యాపార ప్రకటనలతో విద్యార్థుల ఇళ్లకు చేరుకుని వారిని అంగడి సరుకుగా మార్చి తమ ప్రచార పటాటోపంతో మసిపూసిమారేడుకాయ జేసి అడ్మిషన్లను పూర్తిచేసుకోవడం షరామామూలుగా కొనసాగుతుంది. విద్యాబోధన రెండునెలలకే పూర్తి చేయడం. సెలవులు కేలండర్‌కు మాత్రమే పరిమితం కావడం బి.ఓ.ఐ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనే మాధ్యమిక విద్యాశాఖ ఉడత బెదిరింపులు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలను నియంత్రించలేకపోవడం జరుగుతోంది. తక్కువ గ్రేడ్‌పే కలిగిన తమ పిల్లలను డబ్బులున్న తల్లిదండ్రులు లక్షల రూపాయలు చెల్లించి ఐఐటి లాంటి అకడమిక్ ప్రోగ్రామ్‌లో చేర్పించే నేపథ్యంలో సదరు ప్రోగ్రామ్‌లో తోటి విద్యార్థులతో పోటీపడలేక ఒత్తిళ్లకు లోనవడం, ఉదయం 5 గంటలనుండి రాత్రి 11 గంటల వరకు అవిశ్రాంతంగా తరగతుల నిర్వహణ, రిపీటెడ్‌గా పరీక్షల నిర్వహణ ఫలితంగా విద్యార్థులు రోజూపరీక్షలతో తీవ్రమానసిక ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బంగారు భవిష్యత్తును కలగంటూ కార్పొరేట్ కళాశాలల్లోకి అడుగిడుతున్న యువతీయువకులు ర్యాంకులు, గ్రేడ్‌ల ఒత్తిళ్లలో పిట్టల్లారాలిపోతుంటే దానికి కారణమవుతున్న కళాశాలలపై చర్యలుమృగ్యమవుతున్న వైనం సమాజాన్ని కలవరపెడుతోంది. మధ్యతరగతి, దిగువ మధ్య తరగతులకు చెందిన మెజారిటీ తల్లిదండ్రులు తమపిల్లల మెడికల్, ఇంజినీరింగ్ చదువులతో తమ కుటుంబాలు భూతలస్వర్గంలోకి చేరుకొని అమెరికన్ డాలర్లతో అద్భుతమైన జీవితాన్ని అనుభవించే స్థితికి ఎదగడానికి కార్పొరేట్ కళాశాలలో విద్యాభ్యాసమే ఏకైక మార్గమనే గుడ్డి విశ్వాసంతో ముందుకు సాగాలనే నిర్ణయమే వారి పిల్లలను బలవంతపు ఆత్మహత్యలవైపు తీసుకెళ్తుందేమోనని భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. పిల్లల మేధస్సునీ సదరు సబ్జెక్టులపై వారికున్న అవగాహననూ ఆసక్తినీ ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా ఇరుగూ, పొరుగు వారి ప్రదర్శనాప్రభావంతో తమ పిల్లలు కూడా డాక్టర్లుగా, ఇంజినీర్లుగా మారాలన్న సదరు తల్లిదండ్రుల అహేతుకమైన కోరికే పిల్లలపట్ల మృత్యుపాశంగా మారుతున్నవైనం బాధాకరం. స్వతహాగా వారికాశక్తి లేకపోవడంతోపాటు సబ్జెక్టుపై ఓ మోస్తరు అవగాహన గల సగటు విద్యార్థులను అత్యుత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే నైపుణ్యాలు, అనుభవంగల అధ్యాపక వర్గాలను కార్పొరేట్ కళాశాలలు సమకూర్చలేకపోవడం కూడా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అవసరపు ఒత్తిళ్లలోకి నెట్టివేస్తున్నాయని చెప్పకతప్పదు. విద్యార్థులు తమ విద్యార్థి జీవితంలో ఎదుర్కొనే ఒత్తిళ్ల నుండి బయటపడడానికి అవసరమైన పరిస్థితులను సృష్టించడానికి అవసరమైన క్రీడామైదానాలు గాని, వ్యాయామ ఉపాధ్యాయులతోడ్పాడు లేకపోవడం కూడా ఓ బలమైనకారణమే. నాలుగేళ్ల క్రితం గ్లోబరీనా సంస్థ నేతృత్వంలో జరిగిన ఇంటర్మీడియేట్ పరీక్ష పేపర్ల మూల్యాంకనంలో జరిగిన తప్పుల నేపథ్యంలో 3.28 లక్షల మంది విద్యార్థులు ఫెయిలైన నేపథ్యంలో ఓటమిని తట్టుకోలేక 23 మంది విద్యార్థులు ఆత్మహత్యల చేసుకున్నవైనం బి.ఓ.ఐ చరిత్రలో ఓ చీకటి అధ్యాయంగా నిలిచిన వైనం బహిరంగ రహస్యమే. సదరువైఫల్యాన్ని అంగీకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఫెయిలైన విద్యార్థులందరికీ ఉచిత రీ వాల్యూయేషన్ సదుపాయాన్ని కలిగించడంతోపాటు కారణాలను అధ్యయనం చేసి తగు చర్యలను ప్రతిపాదించడానికి ముగ్గురు సాంకేతిక నిపుణులతో ఓ కమిటీని నియమించడం తెలిసినదే. సదరు కమిటీయే కాదు గతంలో ఇంటర్మీడియేట్ విద్యావ్యవస్థను పటిష్టం చేయడానికి కొండల్‌రావు కమిటీ, నిరదారెడ్డి కమిటీల ప్రతిపాదనలతో పాటు ఎంతో అనుభవజ్ఞులైన జూనియర్ కళాశాలల అధ్యాపక సంఘాల నాయకులు సలహాలను, సూచనలను బేఖాతర్ చేస్తున్నవైనం ఫలితమే నేటి ఇంటర్మీడియేట్ విద్యార్థుల ఆత్మహత్యలకు కారణంగా మారుతుందేమోనని మాధ్యమిక విద్యారంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా ఢిల్లీ ప్రభుత్వంలాగా 25 శాతం బడ్జెట్ కేటాయింపులతో ప్రభుత్వమే అత్యంత నాణ్యమైన మాధ్యమిక విద్యను విద్యార్థులకు ఉచితంగా అందించాలి. ఆ పరిస్థితి వచ్చేంత వరకు ప్రైవేట్ కళాశాలలో ఫీజులను నియంత్రించాలి. యేటా కార్పొరేట్ కళాశాలల ఆదాయవ్యయాలపై సోషల్‌ఆడిట్ జరపాలి. సుశిక్షితులైన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించడం ద్వారా ప్రతిరోజూ అనివార్యంగా పి.టి క్లాసులను నిర్వహించాల్సిందే. వీటికి అదనంగా విద్యార్థులలో మానసిక ఒత్తిళ్లను తగ్గించి చదువుల పట్ల మరింత ఆసక్తిని కలిగించడానికి కావల్సిన ఉత్తేజాన్ని అందించడానికి అవసరమైన వీకెండ్ వినోదాన్ని అందించాలి. అదేవిధంగా సుశిక్షితులైన మనోవిజ్ఞానవేత్తల చేత కౌన్సిలింగ్ సదుపాయాన్ని కలిగించే బాధ్యతను ప్రభుత్వం నిర్వర్తించాల్సిందే. ●

# ప్రజావాక్కు



## రైతులను మోసం చేయడం కాదా?

రాష్ట్రమంత్రి బొత్స సత్యనారాయణ అమరావతి రైతులపై అవాకులు చవాకులు పేలడం సరికాదు. అమరావతి రాజధానిగా ముఖ్యమంత్రి అప్పటి ప్రతిపక్షనేతగా, చట్టసభ సాక్షిగా మద్దతు పలికారు. తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆ తర్వాతే రైతులు ప్రభుత్వంతో ఓ ఒప్పందం చేసుకుని మరీ భూములు ఇచ్చారు. అమరావతే రాజధానిగా ఉంటుందనిఎన్నికల ముందు నమ్మబలికి, నాలుగు సంవత్సరాలుగా పాడుపెట్టారు. ఇప్పుడు ఒప్పందం అమలు చేయకపోతే రైతులకు భారీగా పరిహారం ఇవ్వవలసి ఉంటుంది. కోర్టుతీర్పు కూడా ఒప్పందాన్ని అమలు చేయాలనిఉంది. కోర్టుతీర్పుని ఉల్లంఘించిన వారు జైలుకుపోవడం ఖాయం. ఇప్పటికే పలువురు అధికారులకు జైలు శిక్ష పడుతున్న వైనం ప్రజలందరూ చూస్తున్నారు. పేదలపై అంత ప్రేమ ఉంటే గత ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన ఐదువేల టిడ్కో ఇళ్ల వారికి ఎందుకు పూర్తి చేసి ఇవ్వలేదు. ఇడుపుల పాయలో కబ్జా చేసిన వెయ్యి ఎకరాలు పేదలకు ఎందుకు పంచడం లేదు? పాలకులే మోసగాళ్లైతే ఎలా?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## శ్రమదోపిడీ

శ్రామికుడికి ప్రభుత్వాలు చాలా అన్యాయం చేస్తున్నాయనే చెప్పాలి. ఇప్పటికే ఎనిమిది గంటల పని విధానంతో కార్యాలయానికి రాకపోకలకు అదనంగా సుమారుగా రెండుగంటలు సమయాన్ని వెచ్చిస్తూ ప్రతిదినం పదిగంటలు శ్రమిస్తున్న కార్మికుడిపై ఇప్పుడు పన్నెండు గంటలు పనిభారాన్ని మోపాలని ప్రభుత్వాలు యోచించడం అన్యాయమే అవుతుంది. 12 గంటలు పని, రెండు గంటలు రాకపోకలకు వెరసి పధ్నాలుగంటలు ఒకరోజులో ఒక వ్యక్తి శ్రమించడం కష్టసాధ్యమే. దానివలన ఆ వ్యక్తి కుటుంబంపట్ల తనబాధ్యతను, ఆరోగ్యంపట్ల శ్రద్ధ చూపలేకమానసికంగానూ, శారీరకంగానూ కృంగిపోవలసి వస్తుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

## చులకన భావం తగదు!

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులు తమ గోడు వెళ్లబోసుకోవడానికి వస్తే మంత్రులు వారిపై వెకిలి వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం! మరల ఆ వ్యాఖ్యలకు వక్రభాష్యం చెప్పడం సిగ్గుచేటు. రైతు ఏమీ చేయలేరన్న అహంకారంతో మాట్లాడుతున్నారు. ఈ ముణ్ణాళ్ల ముచ్చటకు అంత మిడిసిపాటు తగదు. రైతులను ఆదుకోకపోతే దేశం అధోగతిపాలుకాక తప్పదు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

## టీచర్ల బదలీలు, ప్రమోషన్స్ తేలేదెప్పుడు?

తెలంగాణ రాష్ట్రంలో టీచర్లబదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ ఒక్క అడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది. బదలీలు ప్రమోషన్స్‌కి అనుమతి ఇచ్చి షెడ్యూల్ ప్రకటించినప్పటికీ న్యాయపరంగా ఎదురయ్యే చిక్కులను . ఫిబ్రవరి మార్చి నెలల్లో బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియ పూర్తి చేసి ఏర్పడే ఖాళీలను టీఆర్టి ద్వారా 15వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో టీచర్ల సీనియారిటీ లిస్టు వెల్లడించి ఖాళీలను వెల్లడించారు. ఈ ప్రక్రియ కొనసాగుతుండగా అంతర్ జిల్లా బదలీలు, స్పౌజ్ బదలీలు చేపట్టాలని కొంత మంది టీచర్లు ఆందోళన చేశారు. స్పౌజ్ నాన్ స్పౌజ్ కేటగిరిలో పాయింట్స్ వాదం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో హైకోర్టు టీచర్ల బదలీలు ప్రమోషన్స్ ప్రక్రియపై విచారణ జరిపి ఈ ప్రక్రియపై స్టే ఇచ్చింది. దీంతో ఉపాధ్యాయులు నిరాశ చెందారు.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

## ఇప్పడైనా రైతుకు ఆదరణ లేదా?

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అరకొరగా పండిన ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం విక్రయించడం కోసం అడుగడుగునా లంచం ఇవ్వక తప్పట్లేదు. తూకం చేసే గుమస్తాల నుంచి విక్రయ దస్తావేజులు పరిశీలించే అధికారుల వరకు అందిన కాడికి దండుకుంటున్నారు. ఆరుగాలంకష్టపడి నష్టపోయిన రైతును ఆదరించాల్సిన అధికారులు సైతం ఇటువంటి దురాక్రమణాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలి.

-పుప్పాల నవీన్‌పటేల్, మహబూబాబాద్ జిల్లా

## ఛార్జీలు తగ్గించాలి

వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒకప్రణాళికను సిద్ధం చేసింది. అయితే ముఖ్య విషయం ఏమిటంటే సికింద్రాబాద్ నుంచి విజయవాడకు 905రూపాయల ఛార్జీకాగా నాలుగు గంటల సమయంపడుతోంది. అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఛార్జి 172 రూపాయలే కాగా అవి గమ్యస్థానానికి ఆరు గంటల్లో చేరుస్తాయి. అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటల సమయం కోసం అదనంగా 725 రూపాయలు చెల్లించుకోవాల్సి వస్తుండడంతో అవి ధనికుల రైళ్లుగా మారే ప్రమాదం ఉంది.

-సి.హెచ్.ప్రతాప్,శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాలుష్యాలను అరికట్టలేమా?

ఐ.పి.రావు

భవిష్యత్తు మానవ మనుగడకు ప్రమాదకారులుగా క్లైమేట్ చేంజ్,పాండమిక్స్ ప్రముఖపాత్ర వహించనున్నాయి. గత శతాబ్దకాలంలో రవాణా సౌకర్యాలు పెరుగుట వలన మానవులు సంచారం ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. వాయు కాలుష్యం పెరిగిపోతోంది. పారిశ్రామికీకరణ ప్రభావంతో రకరకాల కాలుష్యాలు ప్రపంచాన్ని చుట్టిముట్టిన పరిస్థితి. ప్లాస్టిక్ వినియోగం, ఎలక్ట్రానిక్ వస్తువులు వాడకం, రకరకాల యూజ్ అండ్ త్రో వస్తువులతో పర్యావరణ కాలుష్యం అధికం అవుతుంది. ఎక్కడచూసినా వ్యర్థాలు అనకొండ లాగా విస్తరించి ఉంది. తరచూ వివిధ దేశాల మధ్య ఘర్షణలు, యుద్ధాలు సైనిక విన్యాసాలు, క్షిపణి ప్రయోగాలు, కొన్నిదేశాల్లో, రాష్ట్రాల్లో అంతర్గత హింసతో చెలరేగుతున్న హింస, బాంబుల వర్షం మొత్తం పర్యావరణ అసమతౌల్యానికి కారణం అవుతూ మనుషులు ఆ మాటకు వస్తే సమస్త జీవుల మనుగడకు ప్రమాదం పొంచి ఉంది. జనాభా పెరుగుదల వలన, వారి ఆవాసాలు కొరకు, అవసరతలు కొరకు అటవీ ప్రాంతం తగ్గుతుంది. చెట్లు మొక్కలు నరకడంతో డి ఫారెస్టేషన్ పెద్ద ఎత్తున జరుగుతుంది. దీంతో క్లైమేట్ ఛేంజ్ పెద్ద ఎత్తున ఇటీవల కాలంలో జరుగుతున్నది. అకాల వర్షాలు, వడగళ్లు,అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ మనుషులు మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అదే సమయంలో అడవుల్లో నివసించే పులులు, చిరుతలు, ఏనుగులు కోతులు వంటివి జనావాసాల్లోకి వస్తూ భయభ్రాంతులను కలుగ చేస్తున్నాయి. పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి. ఆధునీకరణ పేరుతో మానవ జీవన విధానం పలు కొత్తపుంతలు తొక్కుతోంది. ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. ఫాస్ట్‌ఫుడ్స్, ఫ్రైడ్‌ఫుడ్స్, జంక్‌ఫుడ్స్ ఆయిల్‌ఫుడ్స్, నాన్‌వెజ్, ప్యాకింగ్‌ఫుడ్ భుజిస్తూ రకరకాల అనారోగ్యాలకు గురవుతున్నారు. ఊబకాయం పెరుగుతుంది. యన్.సి.డి వ్యాధులకు గురవుతున్నారు. ఇటీవల కాలంలో గుండెపోటుతో అనేకులు మరణిస్తున్నారు. ప్రతీఒక్కరూ దాదాపు ఏదో ఒకరోగంతో చిన్నపిల్లలు నుంచి పెద్దల వరకూ బాధపడుతున్నారు అంటే అతిశయోక్తికాదు. రకరకాల మహమ్మారులు ప్రపంచవ్యాప్తంగా తిష్టవేసి ఉన్నాయి. 2019లో బయటపడి, అనేక లక్షల మంది ప్రాణాలు తీస్తున్న కరోనా వైరస్ నేడు ఇంకా రకరకాల రూపాల్లో ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నది. దీనికితోడు రకరకాల అలెర్జీ వ్యాధులు, నీటి సంబంధమైన రోగాలు, మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు మనుషులను పట్టిపీడిస్తున్నాయి. ఇక మహిళల్లో అనేక రుగ్మతలు పౌష్టికాహారలోపం, రక్తహీనత, పలురకాల కేన్సర్లు వెంటాడుతున్నాయి. ఇక ఆరోగ్యసంరక్షణ కోసం వాడే వివిధ డిస్పోజబుల్ వస్తువులు (మాస్కులు, గ్లోవ్స్, కాటన్, సిరంజులు వంటివి) భూభాగాన్ని ఆక్రమించి, పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. శిలాజ ఇంధనాలు వాడకం, ఫ్రిజ్, మోటార్ వాహనాలు వలన అపరిమితంగా గాలి కాలుష్యం పెరిగిపోతోంది. పంట వ్యర్థాలు తరచూ కాల్చడం వలన మరింతగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అడవులు తగలబడుతూ వేడి ప్రబలిపోతున్నది. ఇటువంటి అంశాలు అన్ని భవిష్యత్తులో ఈ భూమి మీద మానవుడిని నిండునూరేళ్ల ఆరోగ్యంగా బతకనిచ్చే పరిస్థితి కనపడుట లేదు. ఇంకా మానవుడు భుజించే ప్రతీ ఆహార పదార్థాలు దాదాపు కెమికల్స్‌తో తయారు చేసినవే. ఇటువంటి పరిస్థితుల్లో మానవుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే అడవులను కాపాడుకోవాలి. కాలుష్య నియంత్రణకు ప్రాధాన్యత ఇవ్వాలి. కల్తీలకు దూరంగా ఉండాలి. పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలి. సైకిల్ వాడకం పెంచాలి. శిలాజ ఇంధనాలు వాడకం తగ్గించాలి. చెట్లుపెంచాలి. కాంక్రీట్ జంగిల్ నుంచి బయటపడాలి. భూగర్భజలాలు పెంచడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. పరిశుభ్రత పాటించాలి. ప్రభుత్వాలు అటవీ చట్టాలను, పర్యావరణ పరిరక్షణ చట్టాలను సక్రమంగా అమలుచేయాలి. పౌర సమాజమూ మనం కూడా మనకోసం, భావితరాల కోసం పర్యావరణ పరిరక్షణకు మనవంతు కృషి చేయడం ద్వారానే ఈభూగోళంపై మరికొన్ని సంవత్సరాలు జీవరాశి మనుగడ సురక్షితంగా ఉంటుంది అని గ్రహించి ముందుకు సాగటమే మన కర్తవ్యం. ●

# సాంకేతిక పరిజ్ఞానంతోనే సమాజాభివృద్ధి!

రామ కిష్టయ్య సంగనభట్ల

భారతదేశంలో జాతీయ సాంకేతిక దినోత్సవం ప్రతి సంవత్సరం మే 11న భారతదేశ సాంకేతిక పురోగతికి సూచకంగా నిర్వహించబడుతుంది. భారతదేశం 1944లో సొంత అణు కార్యక్రమాన్ని ప్రారంభించింది. క్రమానుగత పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశంలో మొట్టమొదటి అణుపరీక్షలను 1974లో నిర్వహించారు. ఆ తర్వాత చాలా కాలానికి అంటే సుమారు24 ఏళ్ల తర్వాత రెండవ అణు పరీక్షలు జరిగాయి. భారత సైన్యం 1988, మే 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో అప్పటి ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో రెండవ అణ్వస్త్ర పరీక్షలు నిర్వహించారు. దీన్నే పోఖ్రాన్-11 (ఐదు న్యూక్లియర్ బాంబుల విస్ఫోటనాల పరీక్షల వరుస) అంటారు. అప్పటి ఏరోస్పేస్ ఇంజినీర్ డా. అబ్దుల్ కలాం నిర్వహించిన మన మొదటి దేశీయ విమానం హంస-3 పరీక్షలు,త్రిశూల్ క్షిపణులు, ఆపరేషన్లు విజయవంతంగా పరీక్షించబడ్డాయి. ఈ విజయానికి గుర్తుగా భారతదేశాన్ని అణుదేశంగా ప్రకటించడమే కాకుండా మే 11 వ తేదీని జాతీయ సాంకేతిక దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా సంతకం చేశారు. అలా జాతీయ సాంకేతిక దినం (టెక్నాలజీ డే)గా జరుపుకుంటున్నారు. అణుశాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశానికి గుర్తింపు తేవడంలో రాజారామన్న పాత్ర అద్వితీయం. భారతదేశ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో సంచలన విజయాలు సాధించడంలో అద్భుతమైన ప్రగతిని సాధించడంలో కీలకపాత్ర వహించిన వారిలో డాక్టర్ రాజారామన్న ఒకరు. భారతదేశం అణుబాంబును తయారు చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇందిరా గాంధీ హయాంలో భారతదేశం 1974 మే 18వ తేదీన జరిపిన అణుపరీక్ష అప్పట్లో ఒక సంచలనం. దాని వెనుక రామన్న కృషి అసమానం. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు భారతదేశపు మొట్టమొదటి భూగర్భ అణుపేలుడులో రాజారామన్న కీలకపాత్ర పోషించారు. భారతదేశం మొట్టమొదటి అణుబాంబు నిర్మాణం దేశంలో కూడా రహస్యంగానే సాగింది. బాంబు రూపకల్పన, నిర్మాణం, పరీక్షలలో పాల్గొన్న రాజారామన్న, పికె అయ్యంగార్, రాజగోపాల చిదంబరం, ఇతరుల నేతృత్వంలో 75మందిశాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందం 1967 నుండి 1974 వరకు దీనిపై పనిచేసింది. 75 మంది శాస్త్రవేత్తలకు తప్ప భారత మంత్రులకు ఎవరికీ బాంబు నిర్మాణం అవుతున్న సంగతి తెలియదు. శాస్త్రవేత్తలు కాకుండా



భారత ప్రధాని ఇందిరాగాంధీ, ఆమె సలహాదారు అప్పటి మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి పి.ఎన్‌హక్సర్, అప్పటి ప్రిన్సిపల్ కార్యదర్శి డి.పి ధర్‌లకు తప్ప రక్షణమంత్రికి కూడా బాంబు సంగతి తెలియదు. 1972 సెప్టెంబరులో బార్క్ సందర్శించిన ఇందిర నోటి మాటతో బాంబునిర్మాణానికి, పరీక్షకు ఆదేశాలు ఇచ్చారని భావించబడింది. 1997లో డాక్టర్ రాజారామన్న స్వయంగా పోఖ్రాన్‌లో పేల్చింది అణుబాంబే అని చెప్పేవరకూ అధికారికంగా దాని గురించి తెలియకపోవడం గమనార్హం. ఇక 1998 మే 11 పోఖ్రాన్-11 పరీక్షల్లో ఐదు విస్ఫోటనాలు జరిగాయి. మొదటిది ఫ్యూజన్ బాంబు కాగా, మిగిలివన్నీ ఫిషన్ బాంబులు. ఆపరేషన్ శక్తి పేరిట ఒక ఫ్యూజన్ బాంబు, రెండు ఫిషన్ బాంబుల విస్ఫోటనంతో పరీక్షలు 1999 మే 11న ప్రారంభమయ్యాయి. 1998 మే 13న అదనంగా మరో రెండు ఫిషన్ బాంబులు కూడా విస్ఫోటనం చేశారు. కొద్దిసేపటికి ఆనాటి భారత ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ఆధ్వర్యంలోని భారత ప్రభుత్వం ఒక పత్రికా సమావేశం నిర్వహించి భారతదేశం పూర్తిస్థాయి అణ్వస్త్రదేశమని ప్రకటించింది. ఈ పరీక్షల కారణంగా తర్వాత జపాన్, అమెరికా, సంయుక్త రాష్ట్రాలు సహా పలు ప్రధాన దేశాలు భారతదేశంపై రకరకాల ఆంక్షలు విధించాయి. అలా భారతదేశం విజ్ఞాన శాస్త్ర మేధావుల అకుంఠిత కార్యదీక్ష అంకితభావం అన్నిటికీ మించి చిత్తశుద్ధితో చేసిన కృషి వల్ల శాస్త్ర సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధి సాధించగలిగింది. నేడు శాస్త్ర సాంకేతిక రంగమే ప్రపంచాన్ని శాసిస్తున్నది. అభివృద్ధి అంతా సైన్స్‌పైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక విద్యారంగంలో విషయ ప్రాధాన్యం నుంచి ఉత్పత్తి ప్రధాన విద్య దిశగా మార్పు చోటుచేసుకుంటోంది. ఇటీవలి కాలంలో భారత్‌లో సాంకేతిక విద్యాసంబంధ కళాశాలల సంఖ్య శరవేగంగా పెరిగింది. ఐఐటీలు, మరికొన్ని ప్రతిష్టాత్మక సంస్థలు మినహా దేశంలోని అత్యధిక శాతం ప్రైవేట్ సాంకేతిక కళాశాలలు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నాయి. పలక బలపం పెన్ను పెన్సిల్ బ్లాక్‌బోర్డ్ కనుమరుగు అవుతూ, పాఠ్యపుస్తకాల స్థానంలో ఈబుక్స్, టాబ్‌లద్వారా విద్యాబోధన జరుగుతున్న నేటి విద్యావ్యవస్థలో సాంకేతికత వలన అందరికి అందుబాటులోకి వచ్చింది. చెప్పేవారు ఉంటే ఏ సమయంలోనైనా ఆన్‌లైన్ ద్వారా విద్య అభ్యసించవచ్చు. అయితే సమకాలీన, సమాజ పరిస్థితులకు అనుగుణంగా బహుళ అంశాల సమన్వయ కూర్పుతో కూడిన సిలబస్, విద్య అనివార్యంగా మారింది. నేర్చుకునే విద్యలో నాణ్యత ఉండాలి, మేధాపరమైన నైపుణ్యాలను విజ్ఞానాన్ని అభివృద్ధిపరచడమే ప్రధానం కావాలి. తద్వారా యువ మేధావులు, నాణ్యమైన విద్య ఆర్జించి, నైపుణ్యాలు సాధించి, అంతర్జాతీయ వ్యవస్థలో నూతన ఆవిష్కర్తలుగా, సమర్థ నిర్ణాయకులుగా భాసిల్లి సమాజాభివృద్ధికి దోహదపడగలుగుతారనేది నూటికి నూరుపాళ్లు నిజం. ●

# మధ్యప్రదేశ్ బాటలో యోగి సర్కార్
## ది కేరళ స్టోరీకి పూర్తిగా పన్ను మినహాయింపు

**లక్నో, మే 9:** ట్రైలర్ విడుదలైనప్పటి నుంచే ది కేరళ స్టోరీ సినిమా వివాదలో చిక్కుకుంది. ఈ సినిమాపై పలు రాష్ట్రాలు తీవ్ర నిరసనలు వ్యక్తమవుతుండగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మద్దతు లభిస్తోంది. తాజాగా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ సినిమాకు పన్ను మినహాయింపు నిస్తున్నట్లు ప్రకటించింది. ది కేరళ స్టోరి సినిమాపై ఉత్తరప్రదేశ్‌లో పన్ను రహితం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ట్వీట్‌చేశారు. యోగి ఆదిత్యనాథ్ సహా ఆయన క్యాబినెట్ మంత్రుల కోసం సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. ఇప్పటికే ఈ వివాదాస్పద చిత్రానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం పన్ను మినహాయింపు ఇచ్చింది. దీంతో పన్ను రహితంగా ప్రకటించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఈ చిత్రానికి పన్ను రహితంగా ప్రకటించే అవకాశం ఉంది. ఆ రాష్ట్ర సిఎం ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ప్రకటన చేస్తారని తెలుస్తోంది. డెహ్రాడూన్‌లోని పివిఆర్ మల్టీప్లెక్స్ ఆయన సినిమాను చూసే అవకాశం ఉంది. ఆయనతో పాటు క్యాబినెట్ మంత్రి గణేష్ జోషి కూడా పాల్గొననున్నారు. మరోవైపు, సినిమా విడుదలను ఆపేయాలని పలువురు కేరళ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా స్టే విధించేందుకు నిరాకరించింది. ట్రైలర్‌లో ఏ ఒక్క వర్గానికి అభ్యంతకరమైన అంశాలు లేవని పేర్కొంది. సినిమా ప్రదర్శనకు వ్యతిరేకంగా కేరళ రాష్ట్రంలోని వివిధ యువజన సంఘాలు ప్రదర్శనలు నిర్వహించాయి. తమిళనాడులోని మల్టీప్లెక్స్ థియేటర్లు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని పేర్కొంటూ మే 7 నుంచి కేరళ స్టోరీ ప్రదర్శనను నిలిపివేశాయి. బెంగాల్ ప్రభుత్వం కూడా ఈ సినిమాను నిషేధించింది.

# హైకోర్టు ఆవరణలోనే మాజీ ప్రధాని ఇమ్రాన్ అరెస్టు

**ఇస్లామాబాద్, మే 9:** పాకిస్థాన్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను మంగళవారం ఇస్లామాబాద్‌హైకోర్టు ఆవరణలోనే అరెస్టుచేసారు. గత ఏడాది ఆయన పదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత డజ్లకొద్దీకేసులు ఆయనపై పెండింగ్‌లోఉన్నాయి. 70 ఏళ్ల మాజీ ప్రధానమంత్రిని కోర్టు ఆవరణలోనే పోలీసులు, మిలిటరీ అదుపులోకి తీసుకున్నారు.పారామిలిటరీ సిబ్బంది భారీ స్థాయిలో కోర్టు ఆవరణలోకి వచ్చారు.పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ తమ అధినేతను అరెస్టుచేయడంపై తీవ్రనిరసన వ్యక్తంచేసింది. అంతేకాకుండా కోర్టు ఆవరణలోకి పోలీసులు ప్రవేశించడాన్ని తప్పుపట్టింది. గదికి ఉన్న అద్దాలను పగులగొట్టారని, ఇమ్రాన్ బయోమెట్రిక్ డేటా తీసుకునే గదిని కూడా ధ్వంసంచేసారని ఆరోపించారు. గదినుంచి ఇమ్రాన్‌ను బయటికి లాక్కుని వచ్చి అరెస్టుచేసి ప్రత్యేకవాహనంలో తరలించారు. అయితేప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్‌ను మాత్రం ఖాదిర్‌ట్రస్ట్‌కేసులో అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. కోట్లాదిరూపాయల విలువైన భూమిని బహ్రియా పట్టణంలో అల్‌ఖాదిర్‌ట్రస్టుకు కేటాయించారని, ఈ ట్రస్టు పిటిఐ ఛైర్మన్ ఇమ్రాన్‌ఖాన్ ఆయన భార్యకు చెందినదని ఇస్లామాబాద్‌పోలీసులు ఉర్దూలో ట్వీట్‌చేసారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణల ఆధారంగానే ఆయన్ను అరెస్టుచేసామని పోలీసులు వెల్లడించారు. కోర్టు ఆవరణపరిసరాల్లో సెక్షన్ 144ను విధించారు. పిటిఐ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ప్రదర్శనలుచేసినా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దేశ అంతర్గత వ్యవహారాలమంత్రి సనాముల్లా ఇమ్రాన్‌ఖాన్ కోర్టు ఎదుట హాజరయ్యేందుకు విఫలం అయ్యారని, అనేకసార్లు నోటీసులు జారీచేసినా ఆయన హాజరుకాలేదని అందువల్లనే పాక్‌నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో ఆధ్వర్యంలో అరెస్టుచేసారని, దేశ ఖజానాకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినందువల్లనే ఆయన్ను అరెస్టుచేసినట్లు తెలిపారు. ఆయన అరెస్టుపరంగా ఎలాంటి హింస జరగలేదన్నారు. కోర్టును వీడే క్రమంలో ఇమ్రాన్‌ఖాన్ వీడియోను కూడా విడుదలచేసారు. గతంలో ఐఎస్ఐకి చెందిన ఒక సీనియర్ అధికారిపై ఇమ్రాన్ నిరాధారమైన ఆరోపణలుచేయడాన్ని ఆదేశ ఆర్మీ తీవ్రంగా ఖండించింది. ఐఎస్ఐ అధికారి మేజర్‌జనరల్ ఫైసల్ నసీర్‌కు తనపై జరిగిన హత్యాప్రయత్నాల్లో ప్రమేయం ఉందని ఆరోపించారు. వజీరాబాద్‌లో తనపై హత్యాయత్నం సంఘటనలో ఆయనప్రమేయం ఉందని ఇమ్రాన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఐఎస్ఐ చీఫ్ తనను రెండుపర్యాయాలు హత్యచేసేందుకుకుట్రచేసారని ఆ ర్యాలీలో ఇమ్రాన్ ఆరోపించారు. అర్షద్‌షరీఫ్ హత్యకేసులో ఆయన ప్రమేయం ఉందని, తన పార్టీ సెనేటర్ ఆజమ్ స్వాతిని నగ్నంగా చేసి క్రూరంగా హింసించారని పిటిఐ చీఫ్ ఆరోపించారు. ఈనెల ఏడోతేదీ లాహోర్‌లో జరిగిన ర్యాలీలోనే ఇమ్రాన్ తన వాహనంపైనుంచి ర్యాలీలో ఆర్మీ చీఫ్, ఐఎస్ఐ చీఫ్, షరీఫ్‌ప్రభుత్వంపైనా తీవ్రస్థాయి విమర్శలుచేసారు. సెక్యూరిటీ ఏజెన్సీలనుంచే తనకు ప్రాణహాని ఉన్నదన్న భయంతో టివి యాంకర్ అర్షద్‌షరీఫ్ కెన్యాకు పారిపోయినా గత ఏడాది అక్టోబరులో కెన్యాలోనే హత్యకు గురయ్యాడని ఐఎస్ఐ చీఫ్‌ప్రమేయం ఉందని ఆరోపించారు. ఇటీవలికాలంలోనే ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కూడా అనేకపర్యాయాలు అరెస్టునుంచి తప్పించుకున్నారు. లాహోర్‌లోని జమన్‌పార్క్ నివాసంపై పోలీసుల దాడినుంచి కూడా తృటిలో తప్పించుకున్నారు. పాకిస్తాన్ మిలిటరీ రేంజర్స్ ఇమ్రాన్‌ను చుట్టుముట్టి సాయుధ వాహనంలో ఎక్కించుకుని తరలించుకుని పోతున్న విడియోలు సోషల్‌మీడియాలో హల్‌చల్‌చేసాయి. తమ అధినేతను క్రూరంగా లాక్కుని వెళ్లారని, తీవ్ర గాయాలయ్యాయని ఆరోపించారు. అరెస్టు అయిన 15 నిమిషాలకే ఇస్లామాబాద్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఆమర్ ఫరూక్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి, అదనపు అటార్నిజనరల్, పోలీస్ చీఫ్‌లు 15 నిమిషాల్లోపు తనముందు హాజరుకావాలని ఆదేశించినట్లు పాకిస్థాన్ డాన్‌పత్రిక వెల్లడించింది. కోర్టుకు హాజరయి ఇమ్రాన్‌ను ఎందుకు అరెస్టుచేసారో వివరణ ఇవ్వాలని, ఏకేసులో ఇమ్రాన్‌ను అరెస్టుచేసారన్నది తెలియాలని జస్టిస్‌ఫరూఖ్ ఆదేశించినట్లు పత్రిక ఉటంకించింది. ఇస్లామాబాద్ హైకోర్టు ఆవరణ మొత్తం పాకిస్థాన్ రేంజర్స్ ఆక్రమించుకున్నట్లుగా ఉందని న్యాయవాదులను హింసించారని, ఇమ్రాన్ ఖాన్ కారునుసైతం చుట్టుముట్టారని పిటిఐ నేత ఫవద్‌చౌదరి ఆరోపించారు. ఇమ్రాన్‌ఖాన్ న్యాయవాదిగా చెపుతున్న ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచారని, కోర్టు ఆవరణలోనే గాయపరిచినట్లు పిటిఐ ఆరోపించింది. దేశప్రజాసామ్యవ్యవస్థలో ఇదొక దుర్దినమని పిటిఐ వ్యాఖ్యానించింది.





## రాహుల్‌గాంధీకి ఢిల్లీ యూనివర్సిటీ నోటీసులు!

**న్యూఢిల్లీ, మే 9:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి ఢిల్లీయూనివర్సిటీ నోటీసులు పంపించింది. అనుమతులు లేకుండా భవిష్యత్తులో వర్సిటీ క్యాంపస్‌లోకి ప్రవేశించవద్దని నోటీసు పంపించినట్లు సీనియర్ అధికారులు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు యూనివర్సిటీ హాస్టల్‌లో కొందరు విద్యార్థులను కలుసుకోవడంపై వర్సిటీ తీవ్రంగాపరిగణించింది. మంగళ,బుధవారాల్లో ఈనోటీసులను పంపించనున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వికాస్ గుప్తా వెల్లడించారు. ఈతరహా పర్యటనలవల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, సరైన ప్రోటోకాల్‌ను కూడా పాటించాలని, విద్యార్థులతో ముఖాముఃః నిర్వహించేందుకు వర్సిటీ అధికారిక ప్రోటోకాల్‌ను పాటించాలని సూచించింది. గత శుక్రవారమే రాహుల్ వర్సిటీలోని పోస్టుగ్రాడ్యుయేట్ మెన్స్ హాస్టల్‌ను సందర్శించి కొందరు విద్యార్థులతో ముఖాముఃః నిర్వహించి వారితోనే భోజనంచేసారు. రాహుల్‌పర్యటన అనధికారికమని ఇలాంటి పర్యటనలను సహించబోమని మేం నోటీసు జారీచేస్తామని రిజిస్ట్రార్ వెల్లడించారు. అయితే కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యుఐ రిజిస్ట్రార్‌చర్యలను తీవ్రంగా ఆక్షేపించింది. ప్రభుత్వ ఒత్తిడితోనే వర్సిటీ అధికారులు ఈచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమపై ఎలాంటి వత్తిడి లేదని, క్రమశిక్షణలోభాగంగా మాత్రమే వ్యవహరిస్తామని రిజిస్ట్రార్ స్పష్టంచేసారు. రాహుల్ పర్యటన జరిగిన వెంటనే వర్సిటీ యాజమాన్యం నోటీసుబోర్డులో ఎలాంటి అక్రమ అనుమతి లేనిప్రవేశాలను ఉపేక్షించబోమని ఇలాంటివాటివల్ల విద్యార్థుల భద్రతతోపాటు వచ్చిన నాయకుని భద్రతకుసైతం ముప్పు వాటిల్లుతుందని అన్నారు.

# 'కీలక మలుపు వద్ద ప్రపంచం'
## విక్టరీ డే సందర్భంగా పుతిన్ వ్యాఖ్యలు

**మాస్కో, మే 9:** రష్యాకు వ్యతిరేకంగా పశ్చిమ దేశాలు యుద్ధాన్ని ప్రారంభించాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రపంచం కీలక మలుపు వద్ద ఉందని అన్నారు. మంగళవారం విక్టరీ డే సందర్భంగా మాస్కోలోని రెడ్‌స్క్వేర్ వద్ద జరిగిన పరేడ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా యేటా విక్టరీ డే' మే 9న రష్యా ఘనంగా నిర్వహిస్తుంది. 'ప్రస్తుతం ఈ ప్రపంచం ఒక కీలక మలుపు వద్ద ఉంది. మన మాతృభూమికి వ్యతిరేకంగా ఒక అసలైన యుద్ధాన్ని ప్రారంభించారు' అని పుతిన్ తీవ్ర ఆరోపణలుచేశారు. ఈ యుద్ధంలో రష్యా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మనం అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని తరిమికొట్టాం. డాన్‌బాస్ ప్రాంత ప్రజలకు రక్షణగా కల్పిస్తాం. అలాగే ఉక్రెయిన్‌లో సైనిక చర్యలో భాగమై నందుకు గర్వంగా ఉంది అని అన్నారు. అంతేకాకుండా హుర్రే అంటూ పరేడ్‌లో పాల్గొన్న సైనికులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా భారీ స్థాయి సైనిక కవాతు నిర్వహించారు. గత యేడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం జరుగుతోంది. రోజుల్లో ముగుస్తుందనుకున్న ఈ యుద్ధానికి యేడాది దాటింది. దీంతో ఇరువైపులా ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తున్నాయి. అయినా దీనికి ముగింపు మాత్రం కనిపించడం లేదు. ఈ సమయంలోనే ఇటీవల రష్య అధ్యక్షుడి నివాస, కార్యాలయ భవనాలున్న క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడియత్నం జరిగింది. వాటిని గుర్తించిన పుతిన్ సేన ముందుగానే ఆ డ్రోన్లను పేల్చివేసింది. ఇది ఇరువైపులా తీవ్ర వ్యాఖ్యలకు దారితీసింది. క్రెమ్లిన్ ఘటనవెనుక అమెరికా హస్తం ఉందని రష్యా ఆరోపించింది. మరోపక్కో విక్టరీ డే ముందు ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసింది.



# ప్రపంచ దేశాల్లో 68.79 కోట్లకు పెరిగిన బాధితులు
## 68.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 9:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. మంగళవారం నాటికి మొత్తం 68.79 కోట్లమందికి కరోనాసోకి 68.71 లక్షలమంది చనిపోయారు. మరో 38,977 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.03 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6333 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6267 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగామరో 25.60 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.69 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,612 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13,.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# మీ ప్రేమాభిమానాలు నాకు దేవుని ఆశీస్సులు
### కర్ణాటక ఓటర్లకు ప్రధాని
## మోడీ బహిరంగ లేఖ



**న్యూఢిల్లీ, మే 9:** అసెంబ్లీఎన్నికల పోలింగ్‌కు ముందురోజు ప్రధాని మోడీ కర్ణాటక ప్రజలకు బహిరంగ లేఖ రాసారు. ఆదేవుడే తనకు ఆశీస్సులు అందచేసినట్లు కర్ణాటకప్రజలంతా ఎంతో ప్రేమాభిమానాలుచూపించారని ఆజాదీకా అమృత్‌కాల్‌సమయంలో మన భారత దేశాన్ని అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. కర్ణాటక ప్రజలకు అభివృద్ధిపట్ల పూర్తిస్థాయిలో అవగాహణ ఉందని పేర్కొన్నారు పార్టీ అంకితభావంతో కర్ణాటక అభివృద్ధికి పనిచేస్తుందని,ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. కొవిడ్‌మహమ్మారి సమయంలోకూడా కర్ణాటకకు 90వేల కోట్ల వార్షిక పెట్టుబడులు వచ్చాయని, బిజెపి ప్రభుత్వంలో మాత్రమే ఇది సాధ్యం అయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 30 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చాయన్నారు. పెట్టుబడులపరంగా కర్ణాటకను నంబర్‌వన్ స్థాయికి తీర్చిదిద్దుతామని, పెట్టుబడులు, పారిశ్రామికరంగం, సృజనాత్మక ఐటిరంగంలోను ప్రథమ స్థానానికి తెస్తామన్నారు. అలాగే విద్యారగంగం, ఉపాధిరంగం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలనుప్రోత్సహించడంలోకూడా కర్ణాటక ముందడుగు వస్తుందని ఆయన అన్నారు. మంత్తం 5.2 కోట్లమంది ఓటర్లలో కర్ణాటకలో ఈసారి 9.17 లక్షలమంది మొదటిసారి ఓటుహక్కువినియోగించుకుంటున్నారు. గ్రామీణ,పట్టణ మౌలికవనరులపరంగా సమస్యలనుప్రస్తావిస్తూ రవాణరంగం, ఉపాధి రంగాలు వృద్ధిచెందాలన్లారు. బిజెపి ప్రభుత్వం నిరంతరం భావితరం మౌలికవనరులను కల్పించేందుకు ఎంతోకృషిచేస్తుందన్నారు. రవాణారంగాన్ని ఆధునీకరిస్తుందన్నారు. గ్రామీణ,పట్టణప్రాంతాల్లోకూడా ప్రజల జీవనశైలిని మార్చేదిశగాకృషిచేస్తామని చెప్పారు. మహిళలు,యువతకు ఉపాధి అవకాశాలు మరింతపెరుగుతాయన్నారు. కర్ణాటకలో ప్రతి పౌరుని కలలు తనవిగానే భావిస్తానని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపి 224 మంది అభ్యర్థులను పోటికి దించింది. కాంగ్రెస్ 223 మందిని పోటీకి దించితే జెడిఎస్ 207 మందిని పోటీలో ఉంచింది. మొత్తం అన్ని నియోజకవర్గాలకు పదవ తేదీ పోలింగ్ జరుగుతుంది. 13వ తేదీ ఓట్లలెక్కింపుతో ఫలితాలను వెల్లడిస్తారు.

# కర్ణాటకలో ఎన్నికల ఎఫెక్ట్
## ఒకేసారి 5,500 బస్సులు మాయం



**బెంగళూరు/మంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 10వ తేదీన జరగనుంది. మే 13వ తేదీన ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్‌కు ఎన్నికల అధికారులు, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇన్ని రోజులు కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న 5,500 బస్సులు మాయం అయ్యాయి. బెంగళూరు నగరంతో పాటు కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. ప్రతి నియోజక వర్గంలో పలు ప్రాంతాల్లో పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు విధులు నిర్వహించడానికి అన్ని ఏర్పాటు చేశారు. ఒక ప్రాంతంలో ఉన్న అధికారులు, పోలీసులను మరో ప్రాంతంలో విధులు నిర్వహించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇవిఎం యంత్రాలు, ఎన్నికల అధికారులు, పోలీసులు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి పిలుచుకుని వెళ్లి వారిని మళ్లీ స్ట్రాంగ్ రూమ్‌లకు పిలుచుకుని రావడానికి ఎన్నికల అధికారులు కెఎస్ఆర్‌టిసి, బిఎంటిసి బస్సులను వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రతి రోజు రోడ్ల మీద వివిధ ప్రాంతాల్లోని ప్రయాణికులను తరలిస్తున్న 5,500 బస్సులు ఎన్నికల విధుల కోసం పంపించడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కోసం కెఎస్ఆర్‌టిసి బస్సులు 3,700, బెంగళూరు సిటీలో నిత్యం సంచరించే 1,868 బస్సులు ఎన్నిక విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది, పోలీసులను తరలించడానికి తీసుకున్నారు. కర్ణాటకలో రెండు రోజుల పాటు కెఎస్ఆర్‌టిసికి చెందిన 46శాతం బస్సులు, బెంగళూరులోని 28శాతం బిఎంటిసి బస్సులను రెండు రోజులు ఎన్నికల విధుల కోసం తీసుకోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# గుజరాత్‌లో ఇప్పటికీ తెలియని
## 2124 మంది మహిళల ఆచూకీ

**అహ్మదాబాద్, మే 9:** గుజరాత్‌లో మొత్తం 41,621 మంది మహిళల ఆచూకీ తెలియడంలేదన్న సంచలన వార్తలతో గుజరాత్‌పోలీసుల్లోకలకలం బయలుదేరింది. ఒక ఆంగ్లపత్రిక వెలువరించిన కథనంపై ప్రభుత్వానికి మద్దతుగా పోలీస్‌శాఖ రక్షణగా నిలుస్తూ ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకి గుర్తించామని, వారు తిరిగి వచ్చినట్లు ప్రకటించింది. అయితే 2124 మంది మహిళల ఆచూకీ ఇప్పటికీ మిస్టరీగానే ఉందని, పోలీసులు వారి ఆచూకీని గుర్తించలేనిపరిస్థితి నెలకొందని వెల్లడించింది. రాష్ట్రప్రభుత్వం ఇప్పటికీ 2021, మరియు 2022 సంవత్సరాల మహిళల మిస్సింగ్ డేటాను ప్రకటించలేదు. 2016 నుంచి 2020 మధ్యకాలంలో మొత్తం 41,621 మంది మహిళలు అదృశ్యం అయ్యారని, వారిలో ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకిని గుర్తించామని పోలీసులు ప్రకటించారు. వారందరినీ కూడా వారి కుటుంబాలతో కలిపామన్నారు. కుటుంబ కలహాలు, లేవదీసుకుపోవడం, పరీక్షల్లో ఫెయిల్ కావడం వంటి అంశాలతోనే ఎక్కువమంది మహిళల ఆచూకీ లభించడంలేదన్నారు. జాతీయ క్రైమ్‌రికార్డుల బ్యూరో డేటాప్రకారం 2016లో 7105మంది, 2017లో 7712 అలాగే 2018లో 9246, 2019సంవత్సరంలో 9268 మంది మహిళలు అదృశ్యం అయినట్లు ప్రకటించింది.

# పార్టీ ఎలా నడపాలో మాకు తెలుసు: పవార్ కౌంటర్

**పుణె, మే 9:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి వారసుడిని తయారు చేయడంలో శరద్ పవార్ విఫలమయ్యారంటూ ఉద్ధవ్ వర్గానికి చెందిన శివసేన చేసిన విమర్శలకు పవార్ తనదైన శైలిలో బదులిచ్చారు. అలాంటి వ్యాఖ్యలను తాము పట్టించుకోబోమంటూనే పార్టీని ఎలా నడపలో తమకు తెలుసని వ్యాఖ్యానించారు. ఈమేర విలేకరులతో ఆయన మంగళవారం మాట్లా డారు. ఎన్సీపీలో ఇటీవలి చోటు చేసుకున్న పరిణామాలపై శివసేన (ఉద్ధవ్ వర్గం) అధికారిక పత్రిక సామ్నాలో సోమవారం ఓ సంపాదకీయం వెలువడింది. పార్టీ వారసుడి ఎంపికలో ఆయన విఫలమయ్యారని పేర్కొంది. పవార్ రాజీనామా తర్వాత ఏర్పాటైన జంబో కమిటీలో బిజెపితో కలిసి వెళ్లాలనుకునే నాయకులూ సభ్యులుగా ఉన్నారని తెలిపింది. అయితే ఎన్సీపి శ్రేణుల నుంచి ఒత్తిడి కారణంగా ఆ కమిటీ పవార్‌కే మళ్లీ బాధ్యత అప్పగించాలని నిర్ణయించిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో సామ్నా సంపాదకీయంపై పవార్‌ను విలేకరులు ప్రశ్నించగా ఆయన స్పందించారు. పార్టీ నాయకత్వం గురించి ఎవరో ఏదో రాస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రాయడం వారి హక్కు విస్మరించడం మా పని. మేమేం చేస్తున్నామనే విషయంలో మేం సంతృప్తిగా ఉన్నాం. పార్టీని ఎలా నడపాలో, నాయకత్వాన్ని ఎలా రూపొందించాలో మాకు తెలుసు. ఎవరో చెప్పే వాటిని పట్టించుకోం అని పవార్ వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల మధ్య అన్ని విషయాల్లో 100శాతం పొంతన ఎప్పుడూ ఉండదని, కొన్ని విషయాల్లో భిన్నాభిప్రాయాలు ఉంటాయని అవేవీ మహావికాస్ అఘాడిపై ప్రభావం చూపవని పేర్కొన్నారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 1327, మృతులు 11
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,72,800

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1327 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,72,800కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,18,351మంది కోలుకోగా 22,742మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,707చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా,80,17,530మంది వరకు కోలుకున్నారు.1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,01,014కి చేరింది.



# కెనడా, చైనా మధ్య దౌత్యయుద్ధం
## టొరంటో రాజకీయాల్లో బీజింగ్ జోక్యం !

**బీజింగ్, మే 9:** చైనా, కెనడా మధ్య సంబంధాలు నానాటికీ దిగజారుతున్నాయి. ఇరు దేశాలు దౌత్యయుద్ధానికి దిగుతున్నాయి. తమ దేశానికి చెందిన ఎంపిపై నిఘా పెట్టారనే ఆరోపణలతో చైనా దౌత్యవేత్తను కెనడా బహిష్కరించగా, డ్రాగన్ అందుకు ప్రతీకారం తీర్చుకుంది. షాంఘైలోపని చేస్తున్న కెనడా దౌత్యవేత్తను చైనా బహిష్కరించింది. ఝూవోవెయ్ బహిష్కరణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చైనా విదేశాంగ శాఖ ప్రకటించింది. టోరంటో చర్యకు ప్రతిగా షాంఘైలోని కెనడా కాన్సులేట్ జనరల్‌లో రాయబారిగా పని చేస్తున్న జెన్నీఫర్ లిన్ లాలోండేను బహిష్కరించింది. మే 13లోగా తమ దేశాన్ని విడిచి వెళ్లాలని జెన్నీఫర్‌ను చైనా ప్రభుత్వం ఆదేశించింది. చైనా, కెనడా మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంతగా దిగజారుతున్నాయి. కెనడాలో చైనా ప్రాబల్యం పెరుగుతుండటం పట్ల ఆందోళనలు తలెత్తుతున్నాయి. కెనడాలో 2019,2021ల్లో జరిగిన ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు చైనా ప్రయత్నించిందనే ఆరోపణల పట్ల జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. లాలోండేను బహిష్కరిస్తామని బీజింగ్ ప్రకటించిన కొద్ది గంటలకే విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి కెనడా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కెనడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తమ దేశం దృఢంగా, బలవంతంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించారు. కెనడా మీడియా, కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు సమాచారాన్ని రూపొందించారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన చట్టసభ సభ్యుడు మైకెల్ చోంగ్‌తో పాటు చైనాలోని ఆయన బంధువులను చైనా దౌత్యవేత్త లక్ష్యంగా చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారని కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ గుర్తించింది. దీనిపై స్పందించాలని కెనడా ప్రభుత్వంపై ప్రజల నుంచి ఒత్తిడి తీవ్రమైంది. దీంతో ఝూవోను కెనడా తమదేశం నుంచి బహిష్కరించింది. ఉయ్ఘుర్ ముస్లింల పట్ల చైనా వ్యవహరిస్తోన్న తీరును ఖండిస్తూ చోంగ్ కెనడా పార్లమెంట్‌లో ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఆయన్ను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమ అంతర్గత వ్యవహారాల్లో ఏ విధంగాను విదేశీ జోక్యాన్ని సహించబోమని కెనడా విదేశాంగ మంత్రి మెలనీ జోలే వ్యాఖ్యానించారు. దౌత్యవేత్తలు ఎవరైనా ఇలాంటి ప్రవర్తనను కనబరిస్తే వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. కాగా కెనడాలో రాజకీయ జోక్యం ఆరోపణలు చైనా మరోసారి ఖండించింది. చైనా, కెనడా సంబంధాలు గత కొన్నేళ్లుగా క్షీణిస్తున్నాయి. 2018లో చైనాకు చెందిన మహిళా వ్యాపారవేత్త మెంగ్ వాంఝౌను కెనడా అరెస్ట్ చేయగా అందుకు ప్రతిగా చైనా ఇద్దరు కెనడీయులను అదుపులోకి తీసుకుంది. మాజీ దౌత్యవేత్త కోవ్రిగ్, వ్యాపారవేత్త అయిన మైఖెల్ స్పావోర్‌ను చైనా తిరిగి వెళ్లడానికి 2021లో అనుమతిచ్చింది. కెనడాలో భారీ సంఖ్యలో చైనా సంతతి ప్రజలు నివసిస్తున్నారు. వీరి సాయంతో తమ రాజకీయాల్లో చైనా జోక్యం చేసుకుంటోందని ఆరోపణలు తలెత్తుతున్నాయి. చైనా జోక్యం పెరుగుతుండటం కెనడా ప్రభుత్వానికి, ప్రధాని జస్టిస్ ట్రూడోకు సంకటంగా మారింది.

# ఒక్క మామిడి పండు ధర రూ.1900 - జపాన్‌లో ప్రకృతి సాగుతో కొత్త మామిడి

**టోక్యో, మే 9:** మామిడి ఉత్పత్తిలో జపాన్‌రైతు కొత్తచరిత్ర సృష్టించాడు. మైనస్ 8 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే వాతావరణంలో మామిడిని పండించి అందరి దృష్టి తనవైపు తిప్పుకోగలిగాడు. హక్కైడో ద్వీపంలోనితోకచి ప్రాంతానికి చెందిన హిరోయుకి నకగావా అనేరైతు 2011నుంచి మామిడిసాగుచేస్తున్నారు. గడ్డకట్టే చలి వాతావరణంలో గ్రీన్‌హౌస్ లోపల 36 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండేలా ఏర్పాట్లుచేసి మామిడితోటలు పెంచాడు. అక్కడ పండిన ఒక్కొక్క పండును ప్రస్తుతం 230 డాలర్లకు విక్రయిస్తున్నాడు. అంటే భారత కరెన్సీలో 19వేల రూపాయలు అన్నమాట. సుస్థిర వ్యవసాయంలో ఆతడుచేసిన ప్రయోగం ఒక్కరోజున ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడిని ఉత్పత్తిచేస్తుందని భావించలేదు. ఒక పెట్రోలియం కంపెనీని నడిపిన నకగావా తాను వ్యవసాయం చేస్తానంటే ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. హక్కైడోలో నేను ప్రకృతిసహజమైన ఉత్పత్తులనే సృష్టించాలని నిర్ణయించినట్లు చెప్పాడు. మియాజాకి దక్షి ప్రిఫెక్చర్‌కు చెందిన మరొక మామిడిరైతు మార్గదర్శకత్వంలో శీతాకాలంలో మామిడి పండించడంకూడా సాధ్యమేనని నిరూపించాడు. నోరావర్క్స్ జపాన్ పేరుతో స్టార్టప్ వ్యవసాయ క్షేత్రాన్ని స్థాపించి తన మామడిబ్రాండ్‌నుహాకుగిన్ నో తైయోగా అంటే మంచుసూర్యుడు బ్రాండ్‌గా మార్చి పండించాడు. నకగావా సాగురహస్యం మంచు వేడినీటి బుగ్గలు రెండు సహజవనరులను మాత్రమే వినియోగించాడు. శీతాకాలంలో మంచును నిల్వచేసి వేసవిలో తన గ్రీన్‌హౌస్‌లను చల్లబరిచేందుకు ఉపయోగిస్తున్నాడు. దీనివలన లపండ్లు ఆలశ్యంగా పక్కావనికి వస్తాయి. గ్రీన్‌హౌస్‌ను వేడిచేయడానికి సహజమైన వేడినీటి బుగ్గలు ఉపయోగిస్తాడు. సీజన్‌లో సుమారు ఐదువేల మామిడి పండ్లనుపండిస్తున్నట్లు తెలిపాడు. 2014లో ఇసేటాన్ డిపార్టుమెంటల్‌స్టోర్‌లో తన మామిడిపండును ప్రదర్శనకు ఉంచితే 400 డాలర్లకు అమ్ముడుపోయిందని, ఒక్క మామిడిపండుకు కళ్లుచెదిరే ధర పతాక శీర్షికలకు ఎక్కి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇపుడు నకాగవా క్లయింట్లలో మామిడిపువ్వులకేకులలో పండ్లను ఉపయోగించే ఆసియాస్ బెస్ట్ ఫిమేల్‌చెఫ్ నాట్సుకో షోజి వంటి రెస్టారెంట్‌లు కూడా ఉన్నాయి. విదేశాల్లోకూడా వందలాదికస్టమర్లు ఉన్నారు. హాంకాంగ్‌ల్లోని సిటీసూపర్ వంటి అత్యాధునిక రిటైలర్లకు తన మామిడి పండ్లను ఆయన సరఫరాచేస్తున్నాడు. శీతాకాలంలో వ్యవసాయం వల్ల ఆయన ఊహించని విధంగాప్రనయోజనాలు పొందుతున్నట్లు తెలిపాడు. మామిడి టీకోసం ఒక ప్రముఖ కంపెనీ లుపిసియా తనను సంప్రదించిందని నకగవా చెప్పాడు. శీతాకాలంలో టోకాచిని పండ్ల ఉత్పత్తికేంద్రంగా మార్చేందుకు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందించడానికి అదేపద్ధతిని ఉపయోగించి ఇతర ఉష్ణమండల ఉత్పత్తులనెంచాలని లక్ష్యంగాపెట్టుకున్నాడు. వెచ్చని వాతావరణంలో వృద్ధిచెందడానికిప్రసిద్ధిచెందిన పండ్లను సాగుచేయాలని నిర్ణయించాడు.



# ప్రజా సమస్యల పరిష్కారంపై రాజీపడేది లేదు : కలెక్టర్ వెంకటేష్

## - అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవు

## - 1902 టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చే సమస్యలపై తక్షణ చర్యలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్,చిత్రంలో జెసి లావణ్య

**ప్రభాతవార్త-ఏలూరు** ప్రజా సమస్యలు పరిష్కరించే విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్పష్టం చేశారు. ప్రతి వారం స్పందనలో వచ్చే ఫిర్యాదులపై అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక నుండి ప్రజా సమస్యలు మరింత క్షేత్రస్థాయిలో పరిష్కరించే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వరో ౦జగనన్నకు చెబుదాం" 1902 టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌కు వచ్చే సమస్యలపై అధికారులు అప్రమత్తతతో ఆయా సమస్యలపై స్పందించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారని వివరించారు. బుధవారం ఏలూరులోని కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య దూరాన్ని తగ్గించి వారి సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కారం అయ్యేందుకు ప్రభుత్వం మూడు విధానాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా గ్రామ పరిపాలనకు శ్రీకారం చుట్టగా గడప గడప కార్యక్రమంతో ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రజల వద్దకు నేరుగా వెళ్ళి ప్రభుత్వ పథకాల అమలు తీరు, సమస్యలను తెలుసుకున్నారన్నారు. మూడవ దశలో 1902 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా జగనన్నకు చెబుదాం కార్యక్రమంతో ప్రజలకు మరింత చేరువగా వెళ్ళనున్నామని వివరించారు. ఒక వేళ ఏమైనా సర్వర్ ఇబ్బందులు తలెత్తితే జెకెసి వెబ్‌సైట్‌లో తమ పేరు, మొబైల్ నెంబర్, సమస్య పొందుపరిస్తే వెంటనే సిఎంఓ కార్యాలయంలోని పిఎంఇ విభాగం నుండి (యువర్ సెల్ఫ్ రిఫరెన్స్) వైఎస్ఆర్ ఐడి కేటాయిస్తూ బాధితులకు ఫోన్ చేసి తమ సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసేలా సిఎం జగన్మోహనరెడ్డి చర్యలు తీసుకున్నారన్నారు. ప్రధానంగా ఈ 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసిన తర్వాత ప్రాథమిక దశలో సచివాలయ సిబ్బంది ఆ సమస్యపై స్పందించాల్సి వుంటుందని, ఒక వేళ వారేమైనా అశ్రద్ధ వహించినట్లు మరోసారి బాధితుడు ఫిర్యాదు చేస్తే ఆ సమస్యను రీ-ఓపెన్ చేసి వెంటనే వారి పైస్థాయి అధికారికి ఆ సమస్య బదలాయించబడుతుందన్నారు. అక్కడ కూడా పరిష్కారం కానిపక్షంలో ఆ సమస్యను వారి పైస్థాయి అధికారికి బదలాయిస్తూ ఈ విధంగా జిల్లా కలెక్టర్ వరకు కూడా ఆ సమస్యను పిఎంఇ కార్యాలయం సమీక్షిస్తుందన్నారు. అంతేకాకుండా సమస్య పరిష్కారమైతే ఆ సంఘటనా స్థలంలో సమస్య పరిష్కరిస్తున్న ఫోటోలతో పాటు బాధితుడు సంతృప్తి చెందారా లేదా అనే ఫీడ్ బ్యాక్‌ను కూడా తిరిగి తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి వారం ఈ టోల్‌ఫ్రీ నెంబర్‌కు వచ్చే సమస్యలు ఏ స్థాయిలో పరిష్కరించారనే దానిపై తహశీల్దార్ ఆధ్వర్యంలో మండల ఆడిట్, జిల్లా పరిషత్ సిఇఓ ఆధ్వర్యంలో జిల్లా ఆడిట్ కమిటీలు సమీక్షించడం జరుగుతుందన్నారు. ఒక వేళ ఈ ఆడిట్ సమీక్షల్లో ఉద్యోగులు 1902 టోల్ ఫ్రీ నెంబర్‌కు వచ్చే సమస్యల పట్ల ఏమైనా అశ్రద్ధ వహించినట్లు నిరూపణ అయితే వారి సమస్య తీవ్రతను బట్టి షోకాజు నోటీసు జారీ చేయడం దగ్గర నుండి సస్పెండ్ చేయడం వరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. టోల్ ఫ్రీ నెంబర్‌కు వచ్చే బాధితుల సమస్యల్లో ఏమైనా న్యాయ పరమైన ఇబ్బందులు వుంటే సాధ్యమైనంత మేర న్యాయ సహాయం అందించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. గ్రామాల్లో, నగరాల్లో రోడ్లు వేయడం, అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు విడుదల వంటి సమస్యలు వస్తే వాటిని ఆయా పంచాయతీలు, మున్సిపాల్టీల్లో తీర్మాణం చేసిన పిదప నిధులు విడుదలకు ప్రభుత్వానికి సిఫార్సు చేయడం కూడా జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ 1902 నెంబర్‌కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందని వారు, అమ్మఒడి సొమ్ములు అందని వారు కూడా ఫోన్ చేస్తే వివరాలు అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఏలూరు జిల్లా మూడవ స్థానంలో నిలిచిందని చెప్పారు. జిల్లాలో సమస్యలు అధిక స్థాయిలో పరిష్కరిస్తున్నారనే ఉద్దేశ్యంతోనే ప్రతి వారం స్పందన కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య ప్రజాస్పందన లభిస్తుందని చెప్పారు. కొన్ని న్యాయ పరమైన ఇబ్బందులు ఎదురయ్యే 22ఏ, పారిశుద్ధ్యం, స్థల ఆక్రమణ, స్థల వివాదం తదితర వాటి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రతి వారం అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని, ఆ సమయంలో గుర్తించే సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు బాధ్యతా రాహిత్యంగా వుండే సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రతి రోజు ఉదయం 8.45 గంటల నుండి 9.30 గంటల వరకు స్పందన కార్యక్రమంలో వచ్చే సమస్యలపై జిల్లాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కడియం ఆవ రైతులకు అండగా పవన్‌కళ్యాణ్

## - మండుటెండలో జనసేనాని కోసం రైతులు ఎదురుచూపు - సావధానంగా రైతులు గోడు విన్న అధినేత - అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన జన సైనికులు



**కడియం, మే 10, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయి అయోమయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న కడియం ఆవ ప్రాంత రైతులకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అండగా నిలిచారు. ఆయన రాకకోసం భారీగా రైతులు తరలివచ్చారు. జనసైనికులు మండుటెండను సైతం లెక్కచేయలేదు. అనుకున్న సమయానికి రెండు గంటల పైగా ఆలస్యమైన పవనుడు రాకతో రైతుల్లో ఉత్సాహం నెలకొంది. మధురపూడి విమానాశ్రయం నుండి నేరుగా రాజమహేంద్రవరం, బొమ్మూరు, రాజవోలు మీదుగా భారీ కాన్వాయ్‌గా తరలివచ్చి కడియం ఆవ వరి పోలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కళ్లాల్లో నిలువ ఉన్న, మొలకెత్తిన, తడిసిన ధాన్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పలువురు రైతులతో ముఖాముఃఖ మాట్లాడి, పంట నష్ట వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు అధికారులు తమ గూడ వినిపించుకోవడం లేదని, రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే భారీగా కోతలు విధిస్తున్నారని, ఒక్కొక్క ఎకరానికి 35 నుంచి 40వేల వరకు పెట్టుబడి పెట్టామని, గత మూడు సంవత్సరాలుగా అధిక వర్షాలు, తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయామని, ఎకరానికి 15 నుండి 20వేల వరకు నష్టపోయామని ఆయన వద్ద వాపోయారు. గత విధానంలో రైతులకు మిల్లర్లు కమిషన్ ఏజెంట్లు తక్కువ వడ్డీకి సర్దుబాటు చేసే వారని, ఈ కొత్త విధానాల వల్ల కమిషన్ ఏజెంట్లు ప్రాబల్యం తగ్గి, బయట మూడు రూపాయల అధిక వడ్డీకి రుణాలు తేవాల్సి వస్తుందని వాపోయారు. మీరు వస్తారని తెలుసుకున్న అధికార యంత్రాంగం గత అర్ధరాత్రి అధికారులే కూలీల అవతారం ఎత్తి ధాన్యాన్ని తరలించారని ఆయనకు తెలిపారు.సుమారు గంటకు పైగా మండుటెండలో రైతుల గోడు విన్న ఆయన విలేఖరులతో మాట్లాడారు. జనసేన పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఆరుగాలం శ్రమించిన రైతులకు కష్టమేస్తే ఆదుకోవాల్సిన పాలకులు, అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల ఆయన మండిపడ్డారు. రంగు మారిన, మొలకెత్తిన ప్రతి గింజ ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకే కొనాలన్నారు. అనంతరం ఆయన కడియం, వేమగిరి, కడియపులంక మీదుగా కొత్తపేట తరలివెళ్లారు. ఆయనకు జనసైనికులు, వీరమహిళలు, స్థానికులు పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు.

## మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో

# 12న తాడేపల్లిగూడెంలో శ్రీనివాస కళ్యాణం

**తాడేపల్లిగూడెం,మే10,ప్రభాతవార్త** శ్రీ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు, విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీ శుక్రవారం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరగనుంది. దీనికి సంబంధించిన వివరాలను స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సత్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో మారం వెంకటేశ్వరరావు వెల్లడించారు. తాడేపల్లిగూడెంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహించాలనే తన రెండేళ్ల సంకల్పం నేడు నెరవేరబోతోందన్నారు. దీనికి సహకరిస్తున్న అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. తన ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణం నిర్వహించే అదృష్టం దక్కడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. పార్టీలు, కులాలు, మతాలు అన్నింటికీ అతీతంగా లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న కలియుగ దైవం శ్రీనివాస కళ్యాణం ప్రతీ ఒక్కరూ తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి శ్రీవారి కృపకు పాత్రులు కావాలని మారం వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక తణుకు రోడ్డు లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించే శ్రీనివాస కళ్యాణానికి సుమారు 8 నుంచి 10 వేల మంది వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. దానికి తగ్గట్లుగా భక్తులు సౌకర్యార్థం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సుమారు 8 వేల మంది కూర్చునేలా కుర్చీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 15 వేల ప్రసాదం ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు 30 వేల వరకు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ నెల 12వ తేదీ శుక్రవారం సాయంత్రం 6 గంటల 9 నిముషాలకు శ్రీనివాస కళ్యాణానికి సుముహుర్తంగా నిర్ణయించారన్నారు. ముందుగా స్థానిక ఏలూరు రోడ్డు లోని చక్కా రమణమూర్తి ఇంటి నుంచి కోలాటం బృందాలతో కళ్యాణ మూర్తులను ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకురావడం జరుగుతుందని మారం వెంకటేశ్వరరావు తెలియజేసారు. భారీ ఏర్పాట్లు : మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన తాడేపల్లిగూడెం లో నిర్వహించే శ్రీనివాస కళ్యాణానికి భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. గత పదిహేను రోజులుగా పలువురు దీనికోసం శ్రమిస్తున్నారు. పట్టణమంతా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఆ రోజు గోవింద నామ స్మరణతో పట్టణం మార్మోగేలా మైకులు ఏర్పాటు చేస్తున్నారు. శ్రీనివాస కళ్యాణం జరిగే ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద భారీ ముఖద్వారం ఏర్పాటు చేసారు. పోలీస్ ఐలాండ్ నుంచి ఏలూరు-తణుకు రోడ్లు వైపు భారీగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే ఆటు భీమవరం, ఇటు నల్లజర్ల వైపు వెళ్లే వైయస్సార్ మార్గ్ లో ట్రాఫిక్ డివైడర్లను విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రీనివాస కళ్యాణం ఫ్లెక్సీలు పెద్ద ఎత్తున వెలిసాయి.

ఏ కార్యక్రమం తలపెట్టినా ఖర్చుకు వెనుకాడకుండా భారీగా చేసు మారం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీనివాస కళ్యాణ మహోత్సవానికి కూడా అదే భారీ స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. అడుగడుగునా మారం వెంకటేశ్వరరావు (యం.వి.ఆర్.) మార్కు కనిపిస్తోంది.

విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం పూర్వాధ్యక్షులు ఒబిలిశెట్టి నటరాజ్, ప్రస్తుత కోశాధికారి నున్న బాల త్రిపుర సుందరరావు, దాగారపు నాగు, కొర్లేపర రాము, నీరుకొండ పండు, గ్రంధి సూరిబాబు, కె.సత్యం, ఎన్.నాని, మండవల్లి హనుమంతరావు, యం.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మినరసింహుని బ్రహ్మరథోత్సవం

**ఉరవకొండ, మే 10 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళ క్షేత్రంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామివార్ల బ్రహ్మరథోత్సవం స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం బహుళ పంచమి బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా జరిగింది. ఈనెల 2వ తేది శుద్ధ ద్వాదశి రోజు నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, అర్చన, ఉత్సవ నిత్యహోమం, మంగళహారతి కార్యక్రమాల అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీ నృసింహస్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ముస్తాబుచేసి ఆలయ అర్చకులు ఇతర వేద పండితులు మేళతాళాల నడుమ రథంలో ప్రతిష్టించి బ్రాహ్మణులు మడుగుతేరు కార్యక్రమాన్ని శాస్త్రోత్తంగా నిర్వహించారు. సాయంత్రం 5.18 గంటల సమయంలో ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రధానాలయంలో ప్రత్యేక పూజల అనంతరం దేవాదాయశాఖ జిల్లా సహాయ కమీషనర్ రామాంజినేయులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి విజయ్‌కుమార్, డివిజినల్ ఇన్‌స్పెక్టర్ రామతులసి, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ సుశీలమ్మ, ఎంపీపీ చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ అశోక్‌కుమార్, తదితరులు వెంటరాగా రథం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులు నమో నారసింహ అంటూ బ్రహ్మరథాన్ని (ధూళోత్సవం) లాగారు. శ్రీ ఉద్భవలక్ష్మి ఆలయంవద్ద నుండి ప్రధాన ఆలయమున్న కొండచుట్టూ రథాన్ని లాగి తిరిగి యధాస్థానానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమం 25 నిమిషాలపాటు కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పి.చంద్రమౌళి, అర్చకులు ద్వారకనాథాచార్యులు, బాలాజీచార్, గుండురావుస్వామి, సత్య నారాయణస్వామి, వాసు స్వామి, ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు దేవాదాయశాఖ కార్యాలయ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, మీకు తోడు.. నీడగా

## గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే బియ్యపుమధుసూధనరెడ్డి



**శ్రీకాళహస్తిరూరల్, మే 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 24గంటలూ మీ సేవలో అందుబాటులో ఉంటున్నానని ఎవరికి ఏ సమస్య వచ్చినా ఏ సమయంలో అయినా తనకు ఫోన్ చేయవచ్చునని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన శ్రీకాళహస్తికి సమీపంలోని చుక్కల నిడిగల్లు గ్రామంలో గడప గడపకు మా ప్రభుత్వం' కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిరుపేదల సంక్షేమానికి చేపట్టిన పథకాల ఫలాలు అందించాల్సిన బాధ్యత అధికారులదే అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.బుధవారం మండలం చుక్కల నిడిగల్లు సచివాలయ పరిధిలో ఆయన 'జగనన్నే మా నమ్మకం' పథకంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాల తీరును అడిగి తెలుసుకున్నారు.అంతేకాక ప్రతి గడపకు వెళ్ళి జగనన్న మీ కోసం రూపొందించిన పథకాల ఫలాలు అందుతున్నాయా? అని అడిగి తెలుసుకున్నారు.భారత దేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేపట్టని రీతిలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి రూ.5నుంచి పది లక్షలు లబ్ధి పొందుతున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.

**శ్రీకాళహస్తి నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి:**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజవర్గ అభివృద్ధి ఏమి కోరినా లేదనకుండా అందిస్తున్నారని వివరించారు.ముఖ్యంగా ఆలయాలకు నిధులు,వివిధ సమస్యలతో సతమతమౌతున్న బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి సహాయం చేయటంలో పెద్దపీట వేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి సహాకరించని విధంగా ముఖ్యమంత్రి పుణ్యక్షేత్రం అభివృద్ధికి సహాకరిస్తున్నారని ఎంఎల్ఏ వివరించారు.

గ్రామంలో కార్యక్రమాలను సర్పంచ్ చుక్కల కిరణ్,ఉప సర్పంచ్ ఎల్లయ్యాల సారధ్యంలో భారీ ఎత్తున స్వాగతం ఏర్పాటు చేసారు.పూల వర్షం కురిపించారు.క్రేన్‌లు ఏర్పాటు చేసి పూల మాలలను వేసారు.కార్యక్రమాలల్లో చుక్కల ధనకుమార్,రమణయ్య, మోహన్,వెంకటరమణమ్మ,మల్లికార్జున్ రాజు, చిరంజీవినాయుడు, లక్ష్మీ, మహేష్, శివ, శివరాజు,ఘణ కుమార్, మల్లికార్జున్, ప్రసాద్,నవీన్, బాలగున్నయ్య, పెంచల రామయ్య,రాజేంద్ర ఇతర వైకాపా నాయకులు, మండలాధికారులు, సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

# పచ్చ మీడియాతో రాజ్యాధికారాన్ని దక్కించుకోలేరు : మంత్రి పెద్దిరెడ్డి

## - దేశం గర్వించతగ్గ ముఖ్యమంత్రిగా జగన్‌రెడ్డి

## - నాలుగేళ్లలో 40యేళ్ల అభివృద్ధి



సభలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి

**చౌడేపల్లి, మే 10 ప్రభాతవార్త** పచ్చ, ఎల్లో మీడియాలతో రాజ్యాధికారాన్ని దక్కించుకోలేరని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. చౌడేపల్లి మండల పరిపాలనాభవనం ప్రాంగణంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల అవగాహన సమదస్సుకు మంత్రి పెద్దిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధిని రెండుకళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన జరుగుతోందన్నారు. తేదేపాకు చెందిన పచ్చ, ఎల్లో మీడియాలు కావాలనే ప్రభుత్వంపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ప్రజల జీవన సరళిలో మార్పులు రావడమే కాకుండా ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరేలా పాలన జరుగుతున్నా చంద్రబాబు నాయుడుకు వత్తాసు పలుకుతూ వార్తలు రాస్తున్నారన్నారు. ప్రజల మద్దత్తు తమకుందనీ, నేరుగా ప్రజల్లోకి వెళుతున్నామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా దేశంలోనే గర్వించతగ్గ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చరిత్రకెక్కారన్నారు. తాము కొండంత మేలు చేస్తే గోరంత చూపుతూ, చంద్రబాబునాయుడు గోరంత చేస్తే కొండతగా రాసి ప్రజలను పక్కదారిపట్టించే ప్రయత్నాలు ఎల్లో మీడియా చేస్తోందని పలు పత్రికలపై ధ్వజమెత్తారు. అమరావతి పేరుతో గ్రాఫిక్స్ చూపించి మోసం చేశారనీ, చంద్రబాబు కట్టిన భవనాలు వర్షాలకు ఉరుస్తున్నాయనీ, పార్లమెంటు భవనాన్ని రూ. 2వేల కోట్లతో నిర్మిస్తుంటే చంద్రబాబు అమరావతిలో తాత్కాలిక భవనాలను రూ. 1200కోట్లతో నిర్మించి, నిధులు దోచుకొన్నాడని ఆరోపించారు. పుంగనూరు నియోజకవర్గంలో గడచిన 4యేళ్ళల్లో 40యేళ్ళ అభివృద్ధిని చేసి చూపించామన్నారు. తాగు, సాగునీటి కోసం 3ప్రాజెక్టులు నిర్మిస్తున్నామన్నారు. సుగాలిమిట్ట వద్ద నిర్మించిన ప్రాజెక్టు పూర్తయిందనీ, త్వరలో హంద్రీ-నీవా కాలవ ద్వారా నీరందిస్తామన్నారు. పేదరికాన్ని కొలమానంగా పాలన జరుగుతోందన్నారు. రాష్ట్రం అప్పులపాలవుతోందని గగ్గోలు పెడుతున్నారనీ, చంద్రబాబు 3యేళ్ళల్లో రూ. 3లక్షల కోట్ల అప్పులు చేయలేదా అని ప్రశ్నించారు. సమస్యలే లేని సమాజం కోసం వైకాపా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు ప్రతి ఇంటికీ వెళ్ళి జరిగిన లబ్ధిని వివరించాలనీ, టిడిపి కార్యకర్తల ఇళ్ళకు సైతం వెళ్ళి మనం చేసిన అభివృద్ధిని తెలపాలన్నారు. అందరి కృషితో వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డెప్ప, ధర్మవరం పరిశీలకుడు పెద్దిరెడ్డి, మంత్రి పిఏ మునితుకారామ్, పుంగనూరు పరిశీలకుడు జింకా చలపతి, రాష్ట్ర దృశ్య కళలు అకాడమీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు, జడ్పీటీసీ ఎన్.దామోధర్‌రాజు, ఎంపిపి జి.రామ్మూర్తి, మండల కన్వీనర్ రుక్మిణమ్మ, ఆసుపత్రి ఛైర్మన్ కళ్యాణ్‌భరత్, సర్పంచు శ్రీరామ్‌భరత్‌వరుణ్, ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, ఎంపిటీసీ తొండ శ్రీరాములు, వైకాపా నాయకులు, గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు ఎంపిడిఓ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎపి సిఐడికి తగిన ఆదేశాలివ్వండి : బెజవాడ బార్ అసోసియేషన్

**విజయవాడ క్రైం,.మే 10,ప్రభాతవార్త** మార్గదర్శి చిట్‌ఫండ్ కేసుకు సంబంధించి జరిగిన చర్చలో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న న్యాయవాదులు సుంకర రాజేంద్రప్రసాద్,గొట్టిపాటి రామకృష్ణప్రసాద్,జడ శ్రవణకుమార్ తదితరులను హాజరుకమ్మంటూ ఎపి సిఐడి నోటీసులను జారీ చేయడంపై రాజ్యాంగ పరిరక్షణ నిమిత్తం తగిన ఆదేశాలు జారీ చేశాలని బెజవాడ బార్ అధ్యక్షులు కెబి సుందర్,బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు రాష్ట్ర గవర్నర్‌కు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎపి సిఐడి వాక్ స్వాతంత్ర్యాన్ని కాలరాస్తోందని, రాజ్యాంగం ద్వారా ప్రజలకు సంక్రమించిన హక్కుల పరిరక్షణ కోసం గతంలో సుప్రీంకోర్టు పేర్కొన్న పలు తీర్పులను వినతిపత్రంలో ఉటంకించారు. సెక్షన్ 160,91 క్రింద ఎపి సిఐడి పోలీసులు న్యాయవాదులు సదరు కేసుల్లో సాక్షులు కానప్పటికి సమన్లు ఇచ్చారని అది న్యాయసమ్మతం కాదన్నారు. దీనిలో జోక్యం చేసుకొని సిఐడి అధికారులు భవిష్యత్తులో ప్రజలపై కాని, న్యాయవాదులపై కాని ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారా వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతేకాక న్యాయవాది హారేరాంపై జరిగిన భౌతిక దాడిని కూడ గవర్నర్ దృష్టికి తీసుకొచ్చి దానికి సంబంధించి కూడ వినతిపత్రాన్ని సమర్పించారు.

# 12 నుంచి 17 వరకు విజయవాడ లో మహాయజ్ఞం

## దేవదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,మే10,ప్రభాతవార్త** రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధిని కాంక్షిస్తూ ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో అష్టోత్తర శత (108) కుండాత్మక చండీ రుద్ర రాజ శ్యామల సుదర్శన సహిత శ్రీలక్ష్మి మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు జరగని విధంగా ఈ మహా యజ్ఞం జరగబోతోందన్నారు. ఈ నెల 12 వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల 30 నిముషాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి సంకల్పంతో ఈ మహా యజ్ఞం ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ బాగుండాలని సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ ఈ మహా యజ్ఞం చేపట్టామని తెలియజేసారు. రాష్ట్రం అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించాలని కోరుకుంటూ ఈఆ యజ్ఞం నిర్వహిస్తున్నామన్నారు. ప్రకృతి సహకరించి రైతులకు పంటలు బాగా పండాలని, పారిశ్రామిక రంగం పరుగులు తీయాలని కోరుకుంటున్నామన్నారు. ఆరు రోజులు పాటు జరిగే ఈ మహా యజ్ఞం లో దేవదాయ మంత్రిగా తమ దంపతులు దీక్షా ధారణ చేపడతామని మంత్రి కొట్టు సత్యనారాయణ తెలియజేసారు. ధర్మో రక్షతి రక్షిత: అన్నట్లుగా సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించి భావితరాలకు సైతం మన ధర్మం గొప్పతనాన్ని చాటి చెప్పే విధంగా ఈ యజ్ఞం దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో ఆగమ సలహా మండలిని తొలిసారిగా ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. అలాగే ధార్మిక పరిషత్తు, అర్చక ట్రైనింగ్ అకాడమీ లను ఏర్పాటు చేసామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో ధార్మిక కార్యక్రమాలు ద్వారా హిందూ ధర్మ పరిరక్షణకు దేవదాయ శాఖ పాటుపడుతుందన్నారు. అన్ని దేవాలయాలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడంతో పాటు ధర్మ ప్రచారం కోసం ప్రత్యేక నిధిని కేటాయిస్తున్నామని ఆయన చెప్పారు. ఎనిమిది ప్రధాన ఆగమాలు, 108 కుండాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 64 మంది ఉద్దండులైన ఘనాపాఠీలు చతుర్వేదాలను పూర్తి స్థాయిలో వేద పఠనం చేస్తారన్నారు. అనేకమంది పీఠాధిపతులు అనుగ్రహ భాషణం చేస్తారన్నారు. 550 మంది రుత్వికులు, వారికి సహాయకులుగా మరొక 300 మంది పాల్గొంటారని తెలిపారు. యాగశాల చుట్టూ ప్రదక్షిణలు చేసుకునే విధంగా నాలుగు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా కనీ వినీ ఎరుగని రీతిలో ఈ మహా యజ్ఞం నిర్వహించబోతున్నామన్నారు. దీనిని ప్రతీ ఒక్కరూ వీక్షించి యజ్ఞ ఫలం పొందాలని కోరారు. ఆరవ రోజు 17వ తేదీన మహా పూర్ణాహుతి ఉంటుందన్నారు. దీనికి ముఖ్యమంత్రి జగన్ హాజరవుతారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, ద్వారకాతిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ ముప్పిడి సంపత్ కుమార్, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ కొలుకులూరి ధర్మరాజు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కైగాల శ్రీనివాసరావు, కొమ్ముగూడెం సొసైటీ ఛైర్మన్ వెలిశెట్టి నరేంద్ర కుమార్, వైకాపా నాయకులు కొట్టు విశాల్ పాల్గొన్నారు.

# భారత్ కోరుకునేది పాకిస్థాన్‌లో శాంతి, సుస్థిరత :ఎంపి విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, మే 10, ప్రభాతవార్త**పొరుగు దేశాలు చల్లగా ఉండాలి. వాటితో మనకు సుహృద్భావ సంబంధాలు ఉండాలి. అనేది భారత విదేశాంగ విధానం ముఖ్య సూత్రం. ఇప్పుడు పశ్చిమాన సరిహద్దు దేశం పాకిస్థాన్ రాజకీయ అశాంతి చుట్టుముట్టే పరిస్థితిని ఎదుర్కొంటోంది. పాక్ మాజీ ప్రధాని, మాజీ క్రికెట్ స్టార్ ఇమ్రాన్ ఖాన్‌ను శనివారం పారా మిలిటరీ రేంజర్లు దేశ రాజధాని ఇస్లామాబాద్‌లోని హైకోర్టు ముందు అరెస్ట్ చేయంతో సంక్షోభం తీవ్రమౌతోంది. కిందటేడాది ఏప్రిల్ మొదటివారం పాక్ కేంద్ర చట్టసభ నేషనల్ అసెంబ్లీలో నాటిప్రధాని ఇమ్రాన్ మెజారిటీ కోల్పోవడంత మన దాయాది దేశంలో రాజకీయ సంక్షోభం మొదలైంది. మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ తమ్ముడు, పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి షెహబాజ్ నాయకత్వాన రెండు ప్రధాన పార్టీల (పాకిస్థాన్ ముస్లింలీగ్-ఎన్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ)తో కూడిన సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఏడాది కాలంగా అధికారంలో ఉన్న ప్రస్తుత పాక్ కేంద్ర ప్రభుత్వం మొదటి నుంచి సమస్యలు ఎదుర్కొంటూనే ఉంది. 2022 ఆగస్టు మాసంలో వచ్చిన వరదలు దేశంలో మున్నెన్నడూ కనీవినీ ఆర్థిక సంక్షోభానికి దారి తీశాయి. ఈ వరదలు దేశంలో తీవ్ర ఆహార కొరత సృష్టించడంతో పాటు ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేశాయి. ఇటీవలి రంజాన్ మాసంలో ఆహార ధాన్యాల కొరత, ఆర్థిక సమస్యలు ప్రజలను కుంగదీశాయి. ఈ నేపథ్యంలో పాత కేసులకు సంబంధించి మాజీ ప్రధాని, ప్రధాన ప్రతిపక్షం పాకిస్థాన్ తెహరీక్ ఈ ఇన్సాఫ్ (పీటీఐ) నేతను అరెస్ట్ చేయడంతో పాక్ ప్రధాన నగరాలు భగ్గుమన్నాయి జాతీయ రాజకీయాల్లో పాక్ ఆర్మీ తెర వెనుక నుంచి క్రియాశీల పాత్ర పోషించడం జగమెరిగిన సత్యం. కొత్త పాక్ ఆర్మీ చీఫ్‌పై ఇమ్రాన్ ఆరోపణలు, ఆర్మీతో విభేదాలు దేశ రాజకీయాలను మరిన్ని చిక్కుల్లోకి నెట్టే ప్రమాదం కనిపిస్తోంది. నిన్నటి అరెస్ట్‌తర్వాత సర్వశక్తిమంతమైన పాక్ ఆర్మీ ఉన్నతాధికారుల కార్యాలయలపై ఇమ్రాన్ అనుచరులు, అభిమానులు చేసిన దాడులు పాక్ ప్రజలను భయకంపితులను చేస్తున్నాయి. అసలే ఆర్థిక, సామాజిక సమస్యలు తీవ్రమైన సమయంలో మాజీ ప్రధాని, మంచి జనాకర్షణ శక్తి ఉన్న ఇమ్రాన్ అరెస్ట్ పాకిస్థాన్‌ను అగ్నిగుండంలోకి నెట్టివేసే ప్రమాదం ఉందని భారత రక్షణ, రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1947 నుంచి నాలుగు యుద్ధాలు చేసిన దాయాది దేశాలు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దాయాది దశాలైన ఇండియా, పాకిస్థాన్ మధ్య నాలుగు (1947-48, 1965, 1971, 1999) యుద్ధాలు జరిగాయి. ఈ యుద్ధాల వల్ల రెండు దేశాలకు ఆర్థికంగా నష్టమే జరిగింది. అయినా ఎప్పటికప్పుడు పాకిస్థాన్‌తో శాశ్వత శాంతి కోసమే భారత్ ప్రయత్నిస్తోంది. 1947 ఆగస్టు 14 వరకు ఒకే దేశంలో ఉన్న ఈ రెండు దక్షిణాసియా దేశాలు కశ్మీర్ కారణంగా 20వ శతాబ్ధంలో పోరుకు తలపడడం దురదృష్టకర పరిణామం, మతం ఆధారంగా జరిగిన దేశ విభజన పర్యవసానాల వల్ల ఇప్పటికీ రెండు దేశాలు మానసికంగా బాధపడుతూనే ఉన్నాయి.

# విశ్వనగరంగా ముందుకు దూసుకెళ్తోన్న హైదరాబాద్



హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త : హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా మరింత అభివృద్ధి చెందుతున్నదని, ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్‌తో భాగ్యనగర అభివృద్ధి మరింతగా కొనసాగుతోందని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారాకరామారావు అన్నారు. మంగళ వారం కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్ పరిధిలోని ధనియాల గుట్టలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామం (శ్మశాన వాటిక)ను మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. సుందరంగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన వైకుంఠధామంలోని ప్రతి ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. హైదరాబాద్ నగరంలో

**రూ. 985కోట్ల ఖర్చుతో స్ట్రాటజిక్ నాలా అభివృద్ధి కార్యక్రమం**

**అత్యాధునిక వసతులున్న వైకుంఠధామాన్ని**

**ప్రారంభించిన ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్**

**అద్భుతమంటూ అధికారులకు ప్రశంసలు**

నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ప్రతి యేటా వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగాలంటే ఫ్లైఓవర్లు, మెట్రో సౌకర్యాలు, తాగునీటితోపాటు చక్కటి వాతావరణాన్ని అందించే శ్మశాన వాటికలు సైతం అవసరం అని అన్నారు. గతంలో జూబ్లీహిల్స్‌లో మహాప్రస్థానం ఉండేదని, నేడు హైదరాబాద్ నగరంలోని అన్ని నియోజకవర్గాల్లో వైకుంఠధామాల నిర్మా ణాన్ని ప్రారంభించి పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా ఎల్బీనగర్‌లో హిందూ, క్రిస్టియన్, ముస్లిం మతాల కోసం ఒకేచోట ఏర్పాటు చేసామని మంత్రి కెటిఆర్ చెప్పారు.

హైదరాబాద్ నగరంలో వరదముంపు ముప్పు తట్టుకునేలా నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి అన్నారు. అదే విధంగా ఆగస్టు 15నాటికి హైదరాబాద్ నగరంలో మురుగును పూర్తిగా శుద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం 3800కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని మంత్రి ప్రకటించారు. మౌలికవసతుల కల్పనలో ప్రభుత్వం చిత్రపటంలో ముందుకు వెళుతున్నదని ఆయన అన్నారు.

అలాగే ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ ఈ మధ్యకాలంలో హైదరాబాద్ నగరం సందర్శించి న్యూయార్కులా ఉందని అభిప్రాయం వ్యక్తం చేసారని, అలాగే అమెరికాలో నివసిస్తున్న సినీనటి లయ ఈ మధ్య కాలంలో హైదరాబాద్ నగరాన్ని సందర్శించి లాస్‌ఏంజెల్స్‌లా మారిందన్న కితాబు ఇచ్చారని మంత్రి వెల్లడించారు. పల్లె, పట్టణ ప్రగతిలో తెలంగాణా ప్రభుత్వానికి అవార్డులు గెల్చుకుం టున్నదని, ఇది తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. మంచి నాయకులు, మంచి ప్రభుత్వాన్ని ప్రజలు కాపాడుకోవాలని, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి కోసం అహర్నిశలు తపిస్తుంటాడని, అలాంటి నాయకుడికి ప్రజలు అండగా ఉండి కాపాడు కోవాలని పిలుపు నిచ్చారు.

త్వరలోనే డబుల్‌బెడ్ ఇళ్లను పంపిణీ చేయనున్నామన్నారు. ప్రజావాణాను మరింతగా మెరుగు పరుస్తున్నా మన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఈ స్థాయిలో నిలబెట్టిన ఈ ప్రభు త్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి కెటిఆర్ కోరారు. కార్యక్రమంలో మంత్రి తలసాని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముఠాగోపాల్, ఎమ్మెల్సీలు నవీన్‌రావు, శంభిపూర్ రాజు, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి, కూకట్‌పల్లి నియోజక వర్గంలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తదితరులు

## భూములను దోపిడీ చేస్తున్న కెసిఆర్ సర్కార్‌ను గద్దె దింపుతాం

### పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

హైదరాబాద్ (సరూర్‌నగర్), మే 9, ప్రభాతవార్త: గత కాంగ్రెస్ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూములను దోపిడీ చేస్తున్న బిఆర్ఎస్ ప్రభు త్వాన్ని గద్దె దింపుతామని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్యాయానికి గురవుతున్న ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోల్పోయిన భూములను, ఇంటి స్థలాలను ప్రజలకు తిరిగి పంపిణీ చేస్తామని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పీపుల్స్ మార్చ్ పేరిట భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర మహేశ్వరం నియోజకవర్గానికి చేరుకుంది. 54వ రోజు పాదయాత్ర మంగళవారం నియోజకవర్గంలోని జిల్లెలగూడ నుండి ప్రారంభమై మీర్‌పేట్, అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్, నాదర్‌గుల్‌ల మీదుగా సాగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూముల వివరాలను నియోజకవర్గాల వారీగా లెక్కలు తీస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ చుట్టూ సుమారు 25 లక్షల కోట్ల విలువ చేసే ప్రజల భూములను కెసిఆర్ ప్రభుత్వం బలవంతంగా లాక్కున్నదనీ ఇది అతిపెద్ద కుట్ర అని ఆయన అభివర్ణించారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫార్మాసిటీ కోసం రైతులకు చెందిన 500 ఎకరాల భూమిని బలవంతంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుందనీ మరో 400 ఎకరాలు బఫర్ జోన్‌లో పెట్టి ప్రజలకు అన్యాయం చేసిందని భట్టి ఆరోపించారు. ప్రభుత్వం బలవంతంగా గుంజుకున్న భూముల్లో బాధితులతోనే దున్నిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన అతివేగం

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 9 ప్రభాతవార్త : అతి వేగంతో బైక్‌పై వెళుతూ డివైడర్ ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భూత్పూర్‌కు చెందిన ఆనంద్ (26) తన వ్యక్తిగత పని నిమిత్తం మహబూబ్‌నగర్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అమిస్తాపూర్ వద్ద ఉన్న తన సోదరి నాగమణి (26), మేనత్త వెంకటమ్మ అలియాస్ లక్ష్మమ్మ (60)లు భూత్పూర్‌కు బబయలుదేరారు. భూత్పూర్ మున్సిపల్ హైసూనకల్ వద్ద తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా యూటర్న్ ఉండగా బైక్ అతివేగంగా రావడంతో అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొట్టాడు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆనంద్ తల డివైడర్‌ను ఢీకొట్టడంతో నుజునుజ్జుగా మారింది. ఘటనా స్థలానికి సిఐ రజితారెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డిలు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సిఐ రజితారెడ్డి మాట్లాడుతూ అతివేగం వల్లేప్రమాదం జరిగిందని బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం కూడా ఇందుకు కారణమని పేర్కొన్నారు. వాహనదారులు నిదానంగా ప్రయాణించాలని సూచించారు.

## బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం

### పిల్లలను చూడకుండా పదేళ్లుగా అక్కడే ఉద్యోగం

### ఇంటికొచ్చిన గంటలోనే కొడుకు మృతితో విషాదం



శివకార్తిక్ (ఫైల్)

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ పోషణకై చౌట్‌పల్లి మోహన్ గల్ఫ్ వెళ్లి డబ్బు సంపాదించుకొని వద్దామని వెళ్లి పది సంవత్సరాలు అక్కడే ఉండి ఇంటి కొచ్చిన గంటలోనే కొడుకు మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నా యి. తండ్రి తన కొడుకు పుట్టిన రెండేళ్లకే ఉపాధి వెతుక్కుంటూ గల్ఫ్ వెళ్లాడు. పదేళ్ల పాటు అక్కడే ఉండి ఒక్కసారి కూడా ఇంటి ముఖం చూడలేదు. కుటుంబ వ్యవహారాలు, పిల్లల బాగోగులు ఫోన్‌లో మాట్లాడి తెలుసుకునేవాడు చాలాకాలం నిరీక్షణ పూర్తయ్యాక ఎట్టకేలకు ఇంటికి బయటు దేరాడు. కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వచ్చి ప్రేమతో ఇంటికి తీసుకెళ్లారు. ఇంటికెళ్లిన తర్వాత తాగడానికి నీరు లేకపోవడంతో నీటి డబ్బా తీసుకొస్తానని బైక్‌పైవెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లి పోయాడు. విగత జీవిగా పడి ఉన్న కొడుకుని చూసి తండ్రి కుప్పకూలి పోయాడు. ఈ ఘటన జగిత్యాలలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాలలోని మహాలక్ష్మినగర్‌కు చెందిన చౌట్‌పల్లి మోహన్, పద్మిని దంపతులకు కుమార్తె హర్ష, కుమారుడు శివకార్తిక్ (12) ఉన్నారు. తండ్రి మోహన్ ఉపాధి నిమిత్తం పదేళ్ల క్రితమే సౌదీ అరేబియా వెళ్లారు. సోమవారం ఆయన గల్ఫ్ నుంచి స్వదేశానికి తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వెళ్లి తోడ్కొని వచ్చారు. ఇంట్లో తాగునీరు అయి పోవడంతో తాను తీసుకొస్తానని శివకార్తిక్ ద్విచక్రవాహనంపై వెళ్లాడు. బైపాస్ రహదారిలోని దేవిశ్రీ గార్డెన్ సమీపంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు .తీవ్రగాయాలవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యం లోనే చనిపోయాడు. పదేళ్ల తర్వాత తన కొడుకును చూసుకున్న ఆ తండ్రి ఆనందం అంతలోనే మాయమైపోయిందని అంతా కంటతడి పెట్టారు.

## మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి లైంగిక వేధింపులు దేశానికే అవమానం




ప్రదర్శనలో పాల్గొన్న సిపిఐ నేతలు అజీజ్ పాషా, సాంబశివరావు, వెంకట్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త: ఒలింపిక్, కామన్వెల్త్ పోటీలలో పతకాలను సాధించి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌శరన్‌సింగ్ లైంగిక వేదింపులకు పాల్పడటం దేశానికి అవమానకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట్‌రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. బ్రిజ్‌భూషన్ వంటి నిందితులను కాపాడుతూ న్యాయకోసం పోరాడుతున్న మహిళా క్రీడాకారులను అవమానపరుస్తూ బిజెపి దేశ పరువు ప్రతిష్టలను దిగదార్చు తున్నదని వారు ధ్వజమెత్తారు. గత కొన్ని రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న రెజ్లర్లులకు సంఫీుభావంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి హిమాయత్‌నగర్‌లోని మఖ్ధూం భవన్ నుంచి హిమాయత్‌నగర్‌లోని వైజంక్షన్ వరకు మంగళవారం ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే బ్రిజ్‌భూషన్‌ను అరెస్టు చేయాలని, మహిళా రెజ్లర్లుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మైనర్‌తోసహా 7గురు రెజ్లర్లుపై లైంగిక వేధింపులకు పాల్పడిన శరణ్‌సింగ్ విషయంలో బిజెపి కేంద్ర నాయకత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని వారు ప్రశ్నించారు. రెజ్లర్లుకు న్యాయం జరిగేంతవరకు సిపిఐ దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, టి.శ్రీనివాస్‌రావు, శంకర్, ఎన్.బాలమల్లేష్, ఇటి నరసింహా , పశ్య పద్మ, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాల్‌రాజ్, ఎం.డి.యూసఫ్, బి.హేమంత్‌రావు, ఎస్.ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆయన నోటికి అడ్డూ.. అదుపు లేదు!

### పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగిన మంత్రి తలసాని

హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం నూత నంగా నిర్మించి ప్రారంభించిన సచివాలయంపై విపక్షాలు బిఆర్ఎస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. మంగళవారం బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ధనియాలగుట్టలో రూ 8కోట్ల 54లక్షలతో అత్యా ధునికంగా నిర్మించిన వైకుంఠధామాన్ని మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి తలసాని మాట్లాడుతూ తీవ్రపదజాలంతో ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. సెక్రటేరియట్ అనేది ఈ రాష్ట్ర పౌరులందరికీ సంబంధించిన విషయం.. ఈ రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, అందించాలంటే సచివాలయమే కేంద్ర స్థానం. పాత సెక్రటేరియట్ స్థానంలో నూతన భవనాన్ని నిర్మిస్తామంటే ఆరోజు (విపక్షాలు) ఎన్ని గొడవలు చేసారో అందరికీ తెలుసు. కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ రోజు వీరంతా సచివాలయంలోకి మేం కూడా వస్తాం అంటారు. అని నిప్పులు చెరిగారు. ఇది అద్భుతమైన సెక్రటేరియట్ అని, చూస్తే అమెరికాలోని వైట్‌హౌస్ చూడాలి. లేకపోతే తెలంగాణలో మన సచివాలయాన్ని చూడాలి అని తలసాని అభివర్ణించారు. రాజ్యాం గాన్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని, సచివాలయానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో తలసాని టీపీసీసీ చీఫ్ రేవంత్‌పై ఘాటైన పదజాలంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. నిన్న ఆమె(ప్రియాంక గాంధీ) వచ్చింది. ఆమె ఒక డిక్లరేషన్ ఇచ్చింది. ఆ పొట్టివాడు డిక్లరేషన్ గురించి మాట్లాడుతాడు. ఆయన నోటికి అడ్డు అదుపు లేదు. ఎమ్మెల్యే, మంత్రి లేదు. అందరి గురించి అవాకులు, చవా కులు మాట్లాడుతాడు అంటూ రేవంత్‌రెడ్డి గురించి పరుషంగా మాట్లా డుతూ తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించారు. ఇంకొకరు మతాల మధ్య చిచ్చుపెట్టేలా ప్రవర్తిస్తున్నారు. వీరు మాకు బొట్టు పెట్టుకోవడం నేర్పు తారా? వారు సొంతంగా ఏమైనా ఆలయాలు నిర్మించారా? మతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపు కోవాలని చూడటం దారుణమైన చర్య అన్నారు. చేసిన అభివృద్ధి ఏమి లేనపుడే ఇలా రెచ్చగొడుతుంటారని, ప్రజలకు అభివృద్ధి ఎవరూ చేస్తున్నారన్న విషయం ఇప్పటికే పూర్తిగా అర్థమైందని, ప్రజలు అలాంటి పగటి వేషగాళ్లను నమ్మరని తలసాని అన్నారు.

# కార్పొరేట్‌కు దీటుగా తార్నాక ఆర్టీసి ఆస్పత్రి

### ● అందుబాటులోకి మరో 25 ఐసియు పడకలు: ఎండి విసి సజ్జనార్



తార్నాక ఆర్టీసి హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్లను ప్రారంభిస్తున్న ఎండి విసి సజ్జనార్

హైదరాబాద్ (తార్నాక), మే 9, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల ఆరోగ్యానికి సంస్థ పెద్ద పీట వేస్తూ కార్పొరేట్ హాస్పిటల్‌లకు దీటుగా ఆసుపత్రిలో సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టీఎస్‌ఆర్టీసీ ఎండి వీసి సజ్జనార్ పేర్కొన్నారు. తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో నూతనంగా నిర్మించిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు 15 బెడ్ల మెడికల్, 10 బెడ్ల సర్జికల్ ఐసీయూలను మంగళవారం ఎండీ వీసీ సజ్జనార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్లలోని వైద్య పరికరాలను పరిశీలించి హాస్పిటల్లో సిబ్బందికి అందుతున్న వైద్య సేవలను డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్య సంక్షేమంపై సంస్థ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు సంస్థ అభ్యున్నతి దిశగా తీసుకెళ్లడానికి అందరి సహకారంతో ముందుకు వెళ్లుతున్నానని వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో కూడిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో మద్ద తుతో 25 ఐసీయూ బెడ్లతో పాటు అవసరమైన పరికరాలను సమకూ ర్చుకుం టున్నామని చెప్పారు. ఈ ఆసుపత్రిపై గతంలో చాలా ఫిర్యాదులు వచ్చేయని నేడు ఆ పరస్థితిలేకపోవడం మంచి పరిణామం అన్నారు.

**ఉద్యోగుల ఆరోగ్యం కోసం**

**హెల్త్ వలంటీర్ల వ్యవస్థ: ఎండి సజ్జనార్**

తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో ఉద్యోగుల సౌకర్యం కోసం కొత్తగా వాలంటీర్లను అన్ని డిపోలల్లో ఏర్పాటు చేస్తున్నామని ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. వీరు ఉద్యోగుల ఆరోగ్యకరమైన అలవాట్లపై మాట్లాడుతారని, నిత్యం కౌన్సిలింగ్‌తో పాటు పలు సూచనలు చేస్తారని వెల్లడించారు. డాక్టర్లు సూచించిన సమయానికి అనుగుణంగా మందులు వేసుకునేలా, ఆహారపు అలవాట్లపై వీరు సూచిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ డా.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సీపీఎం ఎస్.కృష్ణకాంత్, సీసీవోఎస్ విజయభాస్కర్, సీసీఈ రాంప్రసాద్, తార్నాక హాస్పిటల్లో ఓఎస్డీ సైదిరెడ్డి, ఆసుపత్రి సూపరెండెంట్ డా. శైలజామూర్తి, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న పోలీసు అధికారులు

## మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

### గ్రా. 41 ఎండిఎంఎ, ద్విచక్రవాహనం స్వాధీనం

మేడ్చల్ మే 9, ప్రభాతవార్త: అత్యంత ప్రమాదకరమైన నిషేధిత మాదకద్రవ్యాలను దొంగ చాటుగా విక్రయిస్తున్న వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.మేడ్చల్ ఏసిపి వెంకట్ రెడ్డి ఆధ్వరంలో మంగళవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు వివరాల ప్రకారం ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదారి జిల్లా తాడేపల్లి గూడెంకి చెందిన పోతిరెడ్డి మెహర్ బాబా (30) గత కొంతకాలంగా నగరంలోని బేగంపేట్ కుందన్ బాగ్‌లో గల వరద అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటు న్నాడు. కాగా విలాసవంతంగా బతకాలనీ ఉద్దేశంతో అత్యంత ప్రమాదకరమైన ఎండిఎ డ్రగ్ మాదకద్రవ్యాన్ని విక్రయించేందుకు గాను ఢీల్లీకి చెందిన జిన్ని అనే వ్యక్తితో పరిచయం ఏర్పరచుకొని గత రెండు సంవత్సరాలుగా నగరంలో ఈ డ్రగ్ విక్రయిస్తున్నాడు.కాగా గత కొంతకాలంగా తప్పించుకుని తీరుగుతున్న ఇతను మేడ్చల్ పోలీసులకు పట్టుబడ్డాడు..మేడనచల్ ఎస్ఓటీ పోలీసుల అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టపూర్ గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయం పక్కన 8వ తేది సుమారు 6గంటల సమయంలో మెహర్ బాబా మాదకద్రవ్యాలు విక్రయిస్తుండగా అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు కాపు కాసి పట్టుకున్నారు.కాగా అతని వద్ద నుండి 41 గ్రాముల ఎండిఎంఎతో పాటు రెండు సెల్‌ఫోన్లు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.దీని విలువ రూ. 3లక్షల 40వేలు ఉంటుందని పేర్కొన్నారు.అత్యంత చాకచక్యంతో పట్టుకున్న ఎస్ఓటి పోలీసులుతోపాటు మేడ్చల్ పోలీసులను అభినందించిన ఎసిపి వారికి నగదు రివార్డులను ప్రకటించారు.

## గెలుపు కోసం కాంగ్రెస్ వ్యూహం

### రాష్ట్రమంతా విలేజ్ కమిటీల ఏర్పాటు

### కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్

హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ దృష్టి సారించింది. అందులో భాగంగానే విలేజ్ కమిటీలపై దృష్టి సారించింది. ఇక రానున్న రోజుల్లో కాంగ్రెస్ త్రిముఖ పోటీ పడే అవకాశం కనిపిస్తుంది. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ నెలకొందని చెప్పొచ్చు. అందులో భాగంగానే గ్రామీణ ఎన్నికల బృందాలపై దృష్టిసారించింది. ప్రతి మండలంలో కనీసం 25 మంది సభ్యులతో ఎన్నికల బృందాన్ని ఏర్పాటు చేస్తుంది. ఇందులో 40 శాతం మంది మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బిసిలతో పాటు 50 సంవత్సరాలలోపు వారు ఉంటారు. ఈ నెలాఖరులోగా రూరల్ ఎన్నికల టీమ్‌లు అన్ని అందుబాటులోకి రానున్నాయి. ముందస్తు ప్రచారశిక్షణ తరగతుల అనం తరం ఆ బృందం గ్రామాల్లో ప్రచారం చేయ నున్నారు. తెలంగాణలో ఉన్న 119 నియోజకవర్గాలోని 600 మండలాలలో 13 వేలకు గ్రామపంచాయతీలు ఉన్నాయి.

### ఇంటర్‌లో ఫెయిల్ అవుతానని..

## ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి ఉత్తీర్ణత



కృష్ణ (ఫైల్)

కేసముద్రం, మే 9, ప్రభాతవార్త: ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అవుతా నేమోనన్న భయంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి తీరా ఫలితాలు వచ్చిన తర్వాత ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించిన సంఘటన మహబూ బాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో చోటు చేసుకుంది. అప్పటికే కొడుకును పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంతో ఉన్న ఆ తల్లిదండ్రులు తమ వాడు ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుదయ్యాడని తెలిసి గుండెలవిసేలా రోదిస్తు న్నారు. కేసముద్రం మండలంలో పీక్లాతండా శివారు బోడగుట్టతండా ఈ విశాదానికి వేదికగా నిలిచింది. తండాకు చెందిన గుగులోతు లచ్చు, జో  ్యతిలకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. అందులో పెద్దవాడైన గుగులోతు కృష్ణ (19) ఇటీవల ఏటూరునాగారం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి వార్షిక పరీక్షలకు హాజరయ్యాడు. మొదటి నుండి డాక్టర్ కావాలని కలలు కంటూ శ్రద్ధగా చదివి ఇంటర్మీడియట్ బైపీసి పూర్తి చేసాడు. డాక్టర్ కావాలనుకున్న తన కోరికను కూడా ఇంట్లోని తన గదిలో నినాదాల రూపంలో రాసుకున్నాడు. పరీక్షలు రాసి ఇంటికొచ్చిన కృష్ణ ఒకరోజు తల్లి దండ్రులు ఇంట్లోలేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ పరీక్షలు తాను సరిగా రాయలేకపోయానని, డాక్టర్ కావాలనుకున్న కోరిక తీరని పరిస్థితి ఉందని అందుకే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఉరివేసుకునే ముందు కృష్ణ వదిలిన సూసైడ్ నోట్‌లో పేర్కొ నడంతో అప్పుడు దీనిపై పోలీసు కేసు కూడా నమోదైంది. కాగా మంగళవారం వెలువడిన ఇం టర్ ఫలితాల్లో కృష్ణ 1000మార్కులకు 892 మార్కులు సాధించి ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుదయ్యాడు.

## పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేలా చర్యలు తీసుకోండి

### జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త: దేశంలోని 56శాతం గల బిసిల జనాభా అభివృద్ధికి కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని అలాగే కేంద్రబడ్జెట్‌లో రెండులక్షకోట్లు, పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హాంసరాజ్ గంగారామ్‌ను ఎంపి.ఆర్.కృష్ణయ్య



జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హాంసరాజ్ గంగారామ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య తదితరులు

కోరారు. ఈమేరకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న చైర్మన్‌ను మంగళవారం తన బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత 75ఏళ్లుగా దేశ జనాభాలో సగభాగం ఉన్న బిసిలకు విద్య,ఉద్యోగ, ఆర్థిక , రాజకీయ ,సామాజిక రంగాల్లో అన్యాయం చేస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం కనుక అన్నికులాల వారికి వారివారి జనాభా ప్రకారం వాటా దక్కాలన్నారు. కానీ మనదేశంలో బిసిలకులాలకు ఏరంగంలో కూడా వాటా దక్కలేదన్నారు. అందుకే రాజ్యాంగబద్ధమైన జాతీయ బిసి కమిషన్ జోక్యం చేసుకుని బిసిలకు అన్నిరంగాల్లో వాటా దక్కేలా చూడాలని కోరినట్లు తెలిపారు. చైర్మన్ కలిసిన జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్,నందగోపాల్, వేముల రామకృష్ణ, సుధాకర్, జోషి రాఘవ,నిఃల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ పచ్చదనానికి ముగ్గురు ఐఎఫ్ఎస్‌ల బృందం

### డ్రిప్ సిస్టమ్, పూలమొక్కలపై అధ్యయనం

### పచ్చదనం ప్రత్యేకతలను వివరించిన డైరెక్టర్ ప్రభాకర్

హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త: ఔటర్‌రింగ్ రోడ్డు పచ్చదనాన్ని చూసి ఇండియన్ ఫారెస్టు సర్వీస్ అధికారులు ఫిదా అయిపోయారు. దేశంలో ఎక్కడా లేదనివిధంగా ఏకంగా 160 కిలోమీటర్ల మేరకు పచ్చదనం నిర్వహణ కోసం నిరంతరంగా పనిచేసే ఓఆర్ఆర్ డ్రిప్ సిస్టం స్కోడా సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది. 1989 నుంచి 2014 బ్యాచ్‌లకు చెందిన తొమ్మిది రాష్ట్రాల నుంచి 16 మంది ఐఎఫ్ఎస్ అధికారుల బృందం 'ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్ మెంట్ : నీడ్ అండ్ మెథడ్స్ ఫర్ అసెస్‌మెంట్' అనే అంశంపై కంపల్సరీ ట్రైనింగ్ కోర్సులో భాగంగా మంగళవారం ఓఆర్ఆర్ గ్రీనరిని ఆద్యంతరం సందర్శించారు. వీరిలో 1989 బ్యాచ్‌కు చెందిన సీనియర్ పిసిసిఎఫ్ ఓంప్రకాష్ సింగ్ ఉన్నారు. ఓఆర్ఆర్ నిర్వహణలో తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎండిఎ అర్బన్ ఫారెస్టు డైరెక్టర్ డా.బి.ప్రభాకర్ ఓఆర్ఆర్ గ్రీనరి నిర్వహణలో తీసుకుంటున్న మెలకువలను వివరించారు. వరల్డ్ గ్రీన్ అవార్డు అందుతున్న తరువాత తమ బాధ్యత ఎంతో పెరిగిందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ మార్గదర్శకంతో, మెట్రోపాలిటన్ కమిషనర్ అరవింద్‌కుమార్ పర్యవేక్షణలో అనతి కాలంలోనే ఔటర్ రింగ్ రోడ్డు గ్రీనరి నిర్వహణ కోసం ప్రత్యేకంగా డ్రిప్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఓఆర్ఆర్ మొత్తం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు జరిగాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఓఆర్ఆర్ క్షేత్రస్థాయి పర్యటన తదుపరి నానక్‌రాం గూడలోని ఓఆర్ఆర్ డ్రిప్ ఆటోమేషన్ సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది, ఓఆర్ఆర్ మీద వివిధ రకాల ఫ్లవరింగ్ ప్లాంట్లు చూసి అధికారులు ముగ్దులయ్యారు. యేడాది పొడవుగా ఔటర్ రింగ్‌రోడ్డుపై పూల మొక్కలు కనువిందు చేస్తాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంట సర్వీస్ రోడ్డులో ఉన్న సోలార్ సైకిల్ ట్రాక్ పనులను కూడా ఐఎఫ్ఎస్ అధికారుల బృందం పరిశీలించింది. ఆ తరువాత వారు హెచ్‌ఎండిఎ దుండిగల్ నర్సరీని పరిశీలించారు.

# బ్యూటిఫుల్ మెలోడీయస్‌గా ఖుషీ సాంగ్



డాషింగ్ హీరో విజయ్ దేవరకొండ బర్త్‌డే స్పెషల్‌గా ఖుషీ మూవీ నుంచి ఓ బ్యూటిఫుల్ మెలో డియస్ సాంగ్‌ను విడుదల చేశారు.. శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందు తున్న ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మి స్తోంది.. ఇప్పటికే ఈచిత్రంపై భారీ అంచనాలున్నాయి.. వాటిని రెట్టింపు చేస్తూ విజయ్ దేవరకొండ బర్త్‌డే స్పెషల్‌గా సాంగ్ కన్పిస్తోంది.. హెషమ్ అబ్దుల్ వాహబ్ స్వరపరిచి ఈ పాటను తనే పాడా రు.. ఈ గీతాన్ని దర్శ కుడు శివ నిర్వాణ రాయటం విశేషం... నా రోజా నువ్వే.. అంటూ పాట మొత్తం లో లెజెండరీ డైరెక్టర్ మణి రత్నం సినిమాల పేర్లు కలిసి వచ్చేలా సాహిత్యం ఉండటం విశే షం.. నా కడలి కెరటంలో ఓమౌన రాగం,,, నువ్వేలే.. నీ అమృపు జడిలో ఓ ఘర్షణే మొదలైంది.. అంటూ మంచి సాహిత్యం కూడ ఈ పాటలో కన్పిస్తోంది.. ఏ సినిమా నుంచి అయినా మొదటి పాట వస్తోందంటే అది ఆ మూవీ ఫ్లేవర్‌ను తెలియజేస్తుంది. ఖుషీ నుంచి వచ్చిన ఈ గీతం కూడ ఓ ప్లెజెంట్ లవ్‌స్టోరీని చూడబోతున్నాం అనేలా కన్పిస్తోంది.. శివ నిర్వాణే నృత్యరీతులు సమకూర్చిన ఈ గీతాన్ని కశ్మీర్‌లోని అందమైన లొకేషన్స్‌లో చిత్రీకరించారు.. సమంత ఓ కశ్మీరి యువతిగా కన్పిస్తోంది. తన ప్రేమను గెలుచుకునే యువకుడిగా విజయ్ నటిం చారు.. వీరి మధ్య కెమిస్ట్రీ అద్భుతంగా కుదిరిందని పాటను చూస్తే తెలుస్తోంది.. ఫస్ట్ సాంగ్‌తోనే బెస్ట్ ఇంప్రెషన్ వేసిన ఖుషీ చిత్రాన్ని తెలుగుతోపాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పాటు హిందీలోనూ సెప్టెంబర్ 1న విడుదల చేయబోతున్నారు.

# విజయ్ దేవరకొండ బర్త్‌డే కానుకగా విడి12 పోస్టర్



యువ సంచలనం విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్‌సినిమాస్‌తో కలిసి ఓచిత్రాన్ని రూపొందిస్తోంది.. విజయ్ దేవరకొండ కెరీర్‌లో12వ చిత్రంగా తెరకెక్కనునన ఈచిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఎస్. నాగశంశీ ,సాయిసౌజన్య సంయు క్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే3న సినీప్రముఖుల సమక్షం లో పూజా కార్యక్రమాల తో ఘనంగా ప్రారంభమైంది.. కాగా మే 9న విజయ్ దేవరకొండ బర్త్‌డే సంద ర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఓప్రత్యేక పోస్టర్‌ను విడుదలచేశారు.. పోస్టర్ చాలాక్రియేటివ్‌గా ఉంది. పియానోని తలపిస్తూ పేర్చిన కాగితపు ముక్కలపై హీరో రూపం కన్పించటం ఆకట్టుకుంది.. హీరోకళ్లల్లో ఇంటెన్స్ కన్పిస్తోంది.. అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రంగా అందిస్తామని యూనిట్ నమ్మకంగా చెబుతోంది.. ఈచిత్రంలో విజయ్ సరసన శ్రీలీల నాయికగా నటిస్తోంది. తన అందం, అభినయం నాట్యంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వరుస సినిమాలతోదూసుకుపోతున్న ఈ యువ తార తొలిసారిగా విజయ్‌తో జోడీగా నటిస్తోంది.. ఈసినిమా షూటింగ్ జూన్ నుంచి ప్రారంభం కానుంది.

**ప్రముఖ నిర్మాణ సంస్థ స్వప్న సినిమా నిర్మాణంలో నందినిరెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం అన్నీ మంచి శకునములే.. సంతష్ శోభన్, మాళవిక నాయర్ ప్రధానపాత్రల్లో రూపొందించిన కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్.. మిత్ర విందా మూవీస్‌తో కలిసి ప్రియాంక దత్ నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచాలను పెంచేసింది.. మే 18న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో ఈచిత్రంలో కీలకపాత్రలోనటించిన నటి వాసుకి మీడియాతో మాట్లాడింది.**

## కంఫర్ట్ జోన్ ఫీలయ్యా



**తొలిప్రేమ చేశాక దాదాపు 23 ఏళ్లు తర్వాత ఇపుడు ఈచిత్రంలో చేశారు కదా.. ఈ కథతోనే రావాలని ఎందుకు అన్పించింది?**

తొలిప్రేమ తర్వాత చాలా అవకాశాలు వచ్చాయి..నాకు నచ్చిన అవకాశాలు కూడ వచ్చాయి. కానీ చేయం నాకు కుదరలేదు.. ఎందుకంటే నేను మల్టీ టాస్కర్‌కాదు.. అన్ని పనులు ఒకేసారి చేయలేను.. ముందు పిల్లలు, వాళ్ల చదవులు, ఇపుడు ఇద్దరు పిల్లలు యూకేలో చదువుకుంటు న్నారు. పాప మెడిసిన్ (ఫోర్త్ ఇయర్) బాబు సెకండ్ ఇయర్ ఆర్కి టెక్చర్.. ఆనంద్‌గారు ఆయన పనిలో బిజీగాఉంటారు. ఇపుడు ఏదైనా చేయ టానికి నాకు సమయం కుదిరింది.. ఇలాం టి సమయంలో నందినిరెడ్డిగారు ఈ కథతో వచ్చారు. నాకు నచ్చింది సినిమాతోపాటు చదువుపై కూడ దృష్టి పెట్టాను.. సైకాలజీలో పిహెచ్‌డి చేస్తున్నాను.

**ఇండస్ట్రీకి దూరం అయ్యారనే ఫీలింగ్ ఉండేదా?**

లేదండి.. ఇరవై మూడేళ్లుగాసినిమాలు చేయకపోయినప్పటికీ ఆనంద్‌గారి వలన ఏదో ఒక సినిమా గురించి ఇంట్ల చర్చ జరుగుతూనే ఉంటుంది.. అలాగే సినిమా చేసినపుడు కూడ నేను ఇండస్ట్రీ దగ్గర ఉన్నాననే ఫీలింగ్ లేదు (నవ్వుతూ)

**యాక్టింగ్ కెరీర్‌ను ఎందుకు సీరియస్‌గా తీసుకోలేదు?**

యాక్టింగ్ కాదు. నేను దేన్ని సీరియస్‌గా తీసుకోను.. ఇదే మన దారి. ఇదే చేయాలని అనుకోను.. అది నా తత్వం.. కొంచెం ఫిలసాఫికల్‌గా వెళ్లిపోతాను.

**ఇంత విరామం తర్వాత ఇందులో పాత్ర చేయటానికి మిమ్మల్ని ఆకర్షించిన అంశాలు?**

ఒక విరామం తర్వాత మళ్లీ సినిమా చేస్తున్నామంటే మన కంఫర్ట్‌జోన్‌ముఖ్యం.. తొలిప్రేమ చేసినపుడు నాకు 18 ఏళ్లు.అపుడు డైలాగ్ రాకపోయినా తెలుగు రాకపోయినా , కొత్త స్తలమైనా ఏదైనా ఒక ధైర్యంతో ముందుకు వెళ్లిపోతాం.. ఈ ఏజ్‌లోరీఎంట్రీ చేయాలంటే మాత్రం ఒక సేఫ్ అండ్ కంఫర్ట్‌జోన్ చూస్తాం... స్వప్న ఎపుడూ సినిమా చేయమని అడుగుతుండేది.. ఫైనల్‌గా నాకు సినిమా చేయాటానికి వీలు కుదిరింది..

**ఇందులో మీ పాత్ర ఎలా ఉంటుంది?**

ఇందులో చాలా క్యూట్ సిస్టర్ పాత్రలో కన్పిస్తా.. అన్నీ ఫ్యామిలీస్‌లో ఉన్న సిస్టర్ క్యారెక్టరే.. తమ్ముడు ఏం చేసినా, సపోర్ట్ చేసే ఒక అక్క ఉంటుంది.. అలాంటి పాత్రే నాది.. సంతోష్ పాత్రకు చాలా మంచి బాండింగ్ ఉంటుంది.. ప్రేక్షకులు కచ్చితంగా కనెక్ట్ అవుతారు

**మీరు చాలా రోజుల తర్వాత సినిమాచేస్తున్నారంటే ప్రేక్షకులకు కచ్చితంగా అంచనాలు ఉంటాయి కదా.. తొలిప్రేమ ప్రభావం ఉంటుంది కదా?**

అంచనాలు గురించి నాకు తెలియదు.. కానీ తొలిప్రేమ అనేది సపరేట్ ఏరా (యుగం),, అందులో ఉనన కొన్ని అంశాలు ఇందులో ఉంటేనే ఈ పాత్రని అంగీకరించిఉంటాను.. ఆ పేరుని పాడుచేసుకోను కదా..తొలిప్రేమకు దగ్గరగాఈ పాత్ర కన్పించింది..

**యాదాద్రి నిర్మాణంలో ఆనంద్‌గారి పనితీరుకు చాలా మంచి పేరు వచ్చింది..ఇందులోమీ పాత్ర ఎలా ఉండేది?**

యాదాద్రి ప్రాజెక్టు ఆరంభం నుంచి చివరిదాకా నేను ఆయనతోనే ఉన్నాను. చిన్న కాగితంలో కొండను గీసి చూపించినప్పటి నుంచిసిఎం కెసిఆర్‌గారు ఆయనకి సన్మానం చేసిన రోజు వరకూ ప్రాజెక్టుకు సంబంధించి ప్రతి డెవలప్‌మెంట్ నాకు తెలుసు.. ఆయనప్రతిది చెప్పేవారు.. యాదాద్రి ప్రాజెక్టుచేయటం మాకు దొరికిన గొప్ప ప్రాప్తం.. అది చరిత్రలో నిలిచిపోతుంది..

**భవిష్యత్‌లో ఎలాంటి పాత్రలు చేయాలని అనుకుంటున్నారు?**

నాకు నచ్చే విధంగా ఉండాలి... నాకు నచ్చాలి.. ఒక మార్క్ క్రియేట్ చేసేలా ఉండాలి... అలాంటి పాత్రలే నాకు వస్తాయని భావిస్తున్నాను.



# గర్వంగా ఫీలవుతున్నా: శ్రియశరణ్

శర్మన్ జోషి, శ్రియాశరణ్, షాన్,సుహాసిని మూలే, ప్రకాష్‌రాజ్ తదితరులు ప్రధానపాత్రలోల నటించిన చిత్రం మ్యూజిక్ స్కూల్... ఇళయరాజా సంగీత సారధ్యం వహిస్తున్న ఈ మల్టీ లింగ్వల్ మ్యూజికల్ మూవీ ఈనెల 12న రిలీజ్‌కాబోతోంది.. ఈనేపథ్యంలో నాయిక శ్రియాశరణ్ మీడియాతో కాసేపు మాట్లాడారు.. ఇదొక అందమైన సినిమా అన్నారు. ఇళయరాజాగారితో వర్క్ చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు, నిర్మాత పాపారావుగారుచాలా ప్యాషన్‌తో ఈసినిమానుచేశారన్నారు. నేటి తరంలో చదువు పేరుతోపిల్లలపై ఒత్తిడి తీసుకొచ్చి, వాళ్ల క్రియేటివిటీని చంపేస్తున్నారని అన్నారు. అయితే ఈ విషయాన్నిమంచి పాటలతో, ఆహ్లాదకరంగా చూపించబో తున్నామని తెలిపారు. ఇలాంటి సినిమాలో భాగమైనందుకు గర్వంగా ఉందన్నారు.

# 'చాంగురే బంగారురాజా' నుంచి పాట



మాస్ మహారాజ రవితేజ యువ ప్రతిభావంతులైన ఫిల్మ్ మేకర్స్‌తో కంటెంట్‌రిచ్ సినిమాలను తీయ టానికి ఆర్టీ టీమ్ వర్క్స్‌ను స్థాపించారు. లేటెస్ట్ ప్రొడక్షన్ చాంగురే బంగారు రాజా..ఫ్రేమ్ బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి రవితేజ నిర్మిస్తు న్నారు. ఈచిత్రానికి సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తు న్నారు. శ్వేత కాకర్లపూడి, షాలిని నంబు ఈచిత్రానిక క్రియేటివ్ ప్రొడ్యూసర్స్‌గా వ్యవహ రిస్తున్నా రు.. ఈచిత్రంలో కార్తీక్ రత్నం హీరోగా, గోల్డీ విస్సీ హీరోయిన్‌గా నటిస్తోంది.. రవిబాబు, సత్య ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. టీజర్‌కు మంచి స్పందన వచిచంది. తాజాగా ఈచిత్రం ఫస్ట్ సింగిల్ సామిరంగా.. పాటను విడుదల చేశారు.. కృష్ణసౌరభ్ క్యాచీ ట్యూన్‌గా కంపోజ్‌చేశారు.. ఈచిత్రం కోసం సతీష్ వర్మ కామెడీ ఎంటర్ టైనర్‌లో ఫ్రెష్‌క్రైమ్ జానర్‌ను ఎంచు కున్నారు. ఈచిత్రం విడుదలకు రెడీ అవుతోంది.

# కథ వెనుక కథ.. రిలీజ్‌కు రెడీ



కొత్త కాన్సెప్ట్ చిత్రాలను అందిస్తూ న్యూటాలెంట్‌ను ఎంకరేజ్ చేయ టానికి ప్రారంభమైన నిర్మాణ సంస్థ దండమూడి బాక్సాఫీసు.. ఈ బ్యానర్‌పై రూపొందిన తొలి చిత్రం ' కథ వెనుక కథ'.. విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభ శ్రీ ప్రధాన తారాగణంగా నటించారు. కృష్ణచైతన్య దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రానికి అవనీంద్ర కుమార్ నిరి ్మంచారు. సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందిన ఈమూవీని మే 12న విడుదల చేస్తున్నారు. ఈసం దర్భంగా చిత్ర నిర్మాత అవనీంద్ర కుమార్ మాట్లాడారు.. కథ వెనుక కథ సినిమాను మే12న విడుదల చేస్తున్నామని తెలిపారు. మా సాయి సినిమాను ముందుండి నడిపించారని అన్నారు. సినిమా చాలా బాగా వచ్చింది.. సీట్ ఎడ్జ్ మూమెంట్స్ తో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుందన్నారు. హీరో విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభశ్రీ సహ నటీనటులు, టెక్నీ షియన్లకు థాంక్స్ అన్నారు.. ఎగ్జిక్యూ టివ్ ప్రొడ్యూసర్ గొట్టిపాటి సాయి మాట్లాడుతూ ఇండస్ట్రీ లోకి వచ్చి 30ఏళ్లు అయ్యిందని, 80కిపైగా చ్రిరాలు చేశానని అన్నారు.. మే 12న వస్తున్న ఈచిత్రాన్ని ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు.

# విజువల్ ఫీస్ట్‌లా 'ఆదిపురుష్' ట్రైలర్

ప్యాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్,కృతిసనోన్ సీతారాములుగా నటించిన సినిమా ఆదిపురుష్...సైఫ్ ఆలీఖాన్, సన్నీసింగ్, దేవదత్త వాగే, వత్సల్ సేన్, సోనాల్ చౌహాన్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రమిది.. ఓంరౌత్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ మూవీ ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు.అంచనాలకు భిన్నంగా ట్రైలర్ ఈ సారి అద్భుతం అనే టాక్ తెచ్చుకుంటోంది.. ఎఎంబి మాల్‌లోజరిగిన ట్రైలర్ ప్రివ్యూ కు మూవీ టీం హాజరైంది.. ట్రైలర్ విజువల్ వండర్‌గా ఉంది.. హనుమంతుడి కోణంలోసాగే కథలా ఈ ట్రైలర్ ఆరంభంలోనే కన్పిస్తోంది.. ఇదే నా రాముడి కథ..



ఆయన మనిషిగా పుట్టిన భగవంతుడైన మహనీయుడు. ఆయన జీవితం ధర్మానికి, సన్మార్గానికి నిదర్శనం.. ఆయన నామం రాఘవ.. ఆయన ధర్మం, అధర్మానికి ఉన్న అహంకారాన్ని అంతం చేసింది.. ట్రైలర్‌ను బట్టిచూస్తే ఆదిపురుష్ రామాయణ కావ్యం మొత్తం కాకుండా కేవలం సీతా పహరణం ఎపిసోడ్‌ను మాత్రమే చూపించేలా కన్పిస్తోంది.. చివర్లో వచ్చిన రామ, రావణ యుద్ధానికి నేటి ఆధునిక టెక్నాలజీని జోడించినట్టు కన్పిస్తోంది.. ఇది సినిమాకు ప్రధాన బలంగా ఉండే అవకాశం ఉంది.. విజువల్స్ పరంగా సింప్లీ సూపర్బ్‌గా ఉన్నాయి.. మొదట్లో వచ్చిన విమర్శలకు ధీటైన జవాబుగావిజువల్ ఎఫెక్ట్స్ , గ్రాఫిక్స్ కన్పిస్తున్నాయి.. రాముడు ప్రభాస్, సీతగా కృతిసనోన్ జోడీ బాగుంది.. ఈఏడాది మోస్ట్ అవెయిటెడ్ మూవీగా ఉన్న ఈచిత్రం జూన్16న ప్రపంచ వ్యాప్తంగా రాబోతోంది.

**అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు తెలుగు,. తమిళ చిత్రం కస్టడీ.. కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు.. పవన్‌కుమార్ సమర్పిసుతన్నారు.. మే 12న ఈచిత్రం విడుదల సందర్భంగా దర్శకుడు వెంకట్ ప్రభు మీడియాతో మాట్లాడారు.**

## ఆడియెన్స్ ఎక్సయిట్ అవుతారు



**కస్టడీ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

కోవిడ్ సమయంలో ఈ కథ ఆలోచన వచ్చింది.. అపుడే రాసుకున్నా.. ఈ కథ ఆలోచనకు స్ఫూర్తి మలయాళం సినిమా నయట్టు.. అయితే అందులో కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండవు.. తెలుగు తమిళ ప్రేక్షకుల కోసం చేసినపుడు కమర్షియల్ ఎలిమెంట్స్ ఉండాలి.. పెద్ద ఆశయాతో ఉన్న ఒక సాధారణ కానిస్టేబుల్‌కథ చెప్పాలనేది ఆలోచన.. అలా రాయటం స్టార్ట్‌చేశాను.. అలా కస్టడీ పుట్టింది.. లవ్‌స్టోరీ లో ఒక పాట చూశాను.. అందులో నాగచైతన్య ఈ పాత్రకు సరిపోతాడని అన్పించింది.. నాగ చైతన్య కు కథచెప్పా... ఆయనకు నచ్చింది. అలాగే నిర్మాత శ్రీనివాసగారు జాయిన్ అయ్యారు.. ఆయనకు ఎప్పటి నుంచో తానుసినిమా చేయాలని ఉంది. అలా జర్నీ మొదలైంది.

**కస్టడీలో ప్రేమకథ ఉంటుందా?**

శివ ఒక చిన్న టౌన్ నుంచి వచ్చిన కానిస్టేబుల్.. తనకు కుటుంబం ఉంటుంది.అలాగే ప్రేమగా కూడ ఉంటుంది.. సినిమా శివకి వచ్చిన సమస్యతో మొదలౌతుంది.. తనది కాని సమస్యను తను ఎదుర్కోవాల్సి వస్తుంది.. ప్రీ ఇంటర్వెల్ నుంచి క్లైమాక్స్ వరకు సినిమా ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్‌గా ఉంటుంది.. తెలుగు, తమిళ ఆడియెన్స్ అభిరుచికి తగ్గట్టుగా ఈచిత్రాన్ని రూపొందించాం.. ఇది యూనివర్సల్ సబ్జెక్టు.. అందరూ ఎంజాయ్ చేసేలా ఉంటుంది.స్క్రీన్‌ప్లే ఫాస్ట్ ఫీస్ట్‌గా ఉంటుంది.

**నాగ చైతన్య నటన గురించి?**

నాగచైతన్య అద్భుతమైన నటుడు. ఈచిత్రంలో కొత్త చై..ని చూస్తారు. నాసినిమాల్లో హీరోలని డిఫరెంట్‌గా చూపించటానికి ఇష్టపడతాను.. ఇందులో కూడ చై .చాలా కొత్తగాకన్పిస్తారు.. యాక్షన్‌ఉ చాలా యూనిక్‌గా డిజైన్ చేశాం.. అన్నీ ఫ్రెష్‌గా ఉంటాయి.

**కృతిశెట్టి పాత్ర గురించి?**

ఇందులో కృతి పేరు రేవతి... చాలా అద్భుతంగా చేసింది..తన పాత్ర కథలోకీలకంగా ఉంటుంది.నేను రాసుకున్న పాత్రకు తగ్గట్టుగా స్క్రీన్‌పై కన్పించింది..

**కొత్త ప్రాజెక్టుల గురించి?**

ఒక పెద్ద ప్రాజెక్టు ఉంటుంది.త్వరలోనే చెబుతాను.

# 'చత్రపతి'తో హిందీలో శ్రీనివాస్ బెల్లంకొండ స్టార్ అవుతాడు...

డైనమిక్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, స్టార్ డైరక్టర్ వివి వినాయక్ దర్శకత్వంలోప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్‌లోరూపొందుతున్న చిత్రపతి తోబాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు.. రాజమౌళి బ్లాక్‌బస్టర్ చత్రపతికి రీమేక్‌గా అదే టైటిల్‌తోఈచిత్రాన్ని హిందీలోతెరకెక్కించారు.. ఈనెల 12న ఈచిత్రం విడుదల కానుంది. తాజాగా యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు వివి వినాయక్ మాట్లాడారు.. మంచి కథను అందించిన విజయేంద్ర ప్రసాద్‌గారికి కృతజ్ఞతలు అన్నారు.



రాజమౌళిగారు చత్రపతిని అద్భుతంగా తీశారన్నారు.. వారు చేసిన దాన్ని పాడుచేయకుండా ఐకానిక్ సీన్స్ షాట్‌స ఏమీ మార్చకుండా చాలా జాగ్రత్తగా చేశామన్నారు. ఏదన్నాచిన్నమార్పు ఉన్నా ప్రసాద్‌గారితో మాట్లాడి చాలాజాగ్రత్తగా చేశామని తెలిపారు.. సాయి సినిమాలన్నీ నార్త్‌లో బాగా ఆడాయని, ఆ నమ్మకంతో పెన్‌స్టూడియోస గడా గారు ఈసినిమా చేశారన్నారు.. బెల్లంకొండ సురేష్‌గారు మాకు బ్యాన్‌బోన్ అన్నారు.. ఈచిత్రంతో సాయిచాలా పెద్ద హీరోగా హిందీలోనిల బడతాడని అన్నారు. కార్యక్రమంలో బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ, అరవై కోట్లుతో పెన్ స్టూడియోస్ లాంటి నిర్మాణ సంస్థ మా అబ్బాయితో సినిమా చేయటం తండ్రిగా నేను ఎంతో గర్వపడే విషయం అన్నారు. నార్త్‌లో చాలా అద్భుతంగా ప్రమోట్ చేస్తున్నారని అన్నారు. కచ్చితంగా అందరూ ఎంజాయ్ చేస్తారని అన్నారు.

# సేంద్రియ సాగులో మహిళలను ప్రోత్సహిస్తూ..



కష్టాల కొలిమిలోంచి వచ్చిన వాళ్లకే కన్నీటి విలువ తెలుస్తుంది. చిన్న వయసులో కుటుంబ బాధ్యతలు మోసిన సామల్ల శ్వేత.. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబా వ్యధని అర్థం చేసుకున్నారు. వాళ్లకు అండగా నిలిచారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి విశిష్ట మహిళా పురస్కారాన్ని అందుకున్న ఆమె తన ప్రయాణం గూర్చి తెలులుసుకుందాం..

మాది సిద్దిపేట దిగువ మధ్యతరగతి కుటుంబం. అమ్మ భారతమ్మ కూలీ. నాన్న కృష్ణ హమాలీ పని చేసేవారు. నాకో చెల్లి ఇద్దరు తమ్ముళ్లు, అమ్మానాన్నలు ఇద్దరూ పనులకు వెళ్తే చెల్లి, తమ్ముళ్లను నేను చూసుకునేదాన్ని ఇంటి పనుల్లో పడి.. పదో తరగతి ఫెయిల్ అయ్యా. దాంతో పెళ్లి చేద్దాం అన్నారు. అప్పుడు మా పెద్దమ్మ కొడుకు అడ్డుపడి మళ్లీ పరీక్ష రాసేలా చేశాడు. ఉపకార వేతనాలతో ఇంటర్ నెట్టుకొచ్చా. అమ్మకు తోడుగా చిన్నచిన్న పనులకు వెళ్తూ ఉండేదాన్ని. డిగ్రీ అయిపోయిన వెంటనే మా బాబాయి సిసిసి (కేరింగ్ సిటిజన్స్ కలెక్టివ్) అనే స్వచ్ఛంద సంస్థలో చేర్చారు. ఉద్యోగం దొరికిందని సంబరపడ్డా. నా మొదటి జీతం రూ. 4 వేలు.

**ఒక్కొక్కరిది ఒక్కో కథ...** 18 ఏళ్లకే పెళ్లి... పిల్లలు వ్యవసాయంలో వచ్చిన నష్టాన్ని భరించలేక భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకే లేనప్పుడు కోడలెందుకు అన్నారు అత్తింటివాళ్లు. ఆమెకు చావు తప్ప వేరే దారి లేదనుకున్నప్పుడు ఆవిడ దగ్గరకు వెళ్లి ధైర్యం చెప్పా, ఆర్థికంగా మా సంస్థ అదుకుంటుంది అని భరోసా ఇచ్చాను. ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వ్యవసాయం చేసి అప్పుల పాలయ్యారు. భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. అటు పుట్టింటికి ఇటు అత్తింటికి కాక మిగిలిపోయిందా మహిళ. ఈ పదేళ్లలో ఇలాంటి ఎన్నో కన్నీటి కథలు విన్నా. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను కనుక్కోవడం, వారిని పరామర్శించడం, ధైర్యం చెప్పడం, ఎక్స్‌గ్రేషియాకు ఎలా దరఖాస్తు చేసుకునేలా చూడటం ముఖ్యంగా పిల్లలు కూలి పనులకు వెళ్లకుండా బడులకు పంపేదాన్ని. చిన్నవయసులో భర్తను కోల్పోయిన వారితో పదోతరగతి పరీక్షలు రాయించేవాళ్లం. వాళ్లని కలిసి వారి బాగోగులు తెలుసుకునేటప్పుడు కళ్లల్లో నీళ్లు తిరిగేవి. కూలీనాలీ చేసుకుంటూ బతుకు బండిని లాగే ఆడవాళ్లే ఎక్కువ. చేసిన అప్పులు తీర్చడానికి పస్తులుండేవారు. వాటిని తీర్చలేక లైంగిక వేధింపులను ఎదుర్కొన్న వారూ ఉన్నారు. కొన్నాళ్లకు చేస్తున్న పనిమీద మమకారం పెరిగింది. ఏదో రకంగా సమాజానికి ఉపయోగపడుతున్నందుకు సంతోషం కలిగింది. మావారు అశోక్ కారు డ్రైవర్. ఉద్యోగం వదిలేసి అత్తగారి ఊరు జనగామకు వెళ్లిపోయా. ఆయన జీతంతో ఇల్లుగడవడం కష్టంగా ఉండేది. ఏడు నెలల తరువాత సిద్ధిపేటకు మకాం మార్చి పాత ఉద్యోగంలోనే చేరాను.

**సిసిసి మంచి నేలమ్మ...** ఒంటరిగా ఉన్న, సన్నకారు మహిళా రైతులు, ఆత్మహత్యలు చేసుకున్న బాధిత కుటుంబ సభ్యులను ఏకతాటిపైకి తేవాలనుకున్నా. వీళ్లందర్నీ కలిపి నేలమ్మ అనే సంఘాన్ని ఏర్పాటు చేశాం. ఇది సిసిసి అధ్వర్యంలో నడిచే మరో సంస్థ 17 గ్రామాల్లో 202 మందిని ఒక సమూహంగా చేశాం. వారి సమస్యలు వారే పరిష్కరించుకునేలా శిక్షణ ఇచ్చాం. బాధితులకు సాయం ఆలస్యం కాకూడదనే నేలమ్మ లక్ష్యం. నేలమ్మ ద్వారా స్థానికంగా మహిళలకు తరగతులు నిర్వహిస్తున్నాం. హక్కులను చెబుతున్నాం. ఆహార పదార్థాలు తయారు చేసేలా శిక్షణ ఇస్తున్నాం. పాడి సమకూరుస్తున్నాం. చుట్టుపక్కల దాదాపు 60 ఎకరాల్లో సేంద్రియ సాగు చేసేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. వీటన్నింటికి చందాల ద్వారా వచ్చిన మొత్తాన్ని ఉపయోగిస్తున్నాం. ఒకప్పుడు ఆడపిల్లలని బరువుగా భావించేవారు. కానీ ఇప్పుడు మా అమ్మకు నేనే పెద్ద కొడుకుని, పెళ్లికి ముందు ఆడపిల్ల బయట తిరగడం ఏంటీ అనేవారు. పెళ్లి తరువాత ఆ పెత్తనాలేంటి అనేవారు. అనేవాళ్లు ఏం చేసినా అంటూనే అంటారు. మనం నిజాయితీగా ఉన్నప్పుడు అవేమీ పట్టించుకోకూడదు. నా సేవలకు మెచ్చి తెలంగాణ ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విశిష్ట మహిళా పురస్కారాన్ని అందించడం చాలా సంతోషంగా అనిపించింది. కమ్యూనిటీ మొబైజర్ వృత్తిని ఎంచుకోవడం నా జీవితాన్నిలా మలుపు తిప్పుతుందని అనుకోలేదు. ❑



# పండ్లలో రారాజు మామిడి..



వేసవికాలం వచ్చిందంటే ఎప్పుడెప్పుడు మార్కెట్లోకి వస్తుందో అని ఎదురుచూసే పండు మామిడి పండు ఈ పండు తినడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మంచి జరుగుతుంది. మామిడి పండును పండ్లలో రారాజుగా పిలుస్తారు.

- ఇందులో ఉండే పొటాషియం మరియు మెగ్నీషియం అధిక రక్తపోటు సమస్యను నివారిస్తుంది. విటమిన్ సి మరియు ఫైబర్ శరీరంలో హాని చేసే కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.
- మామిడి పండును తినడం వల్ల పంటి నొప్పి, చిగుళ్ల సమస్యలు, చిగుళ్ల నుండి రక్తం కారడం వంటి సమస్యలు దూరమవుతాయి. నోటిలోని బ్యాక్టీరియా నశిస్తుంది. దంతలు శుభ్రపడతాయి. పంటిపై ఎనామిల్ కూడా ధృడంగా ఉంటుంది.
- మామిడిపండు మంచి జీర్ణకారి. ఇది అజీర్ణం మరియు అరుగుదల సరిగా లేకపోవడం వంటి జీర్ణ సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది. మామిడి పండ్లను తీసుకోవడం ద్వారా సన్నగా ఉన్నవారు సహజవంతమైన బరువు పెరిగే అవకాశం ఉంది.
- దానిలో ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. అందువల్ల రక్తహీనత సమస్యతో మామిడిపండ్లను తీసుకోవడం ద్వారా మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఇందు లో ఉండే కాపర్ ఎర్ర రక్తకణాల వృద్ధికి దోహదపడుతుంది.
- ఈ పండులో వుండే విటమిన్లు, ఖనిజాలు గుండె జబ్బులు రాకుండా కాపాడుతుంది. వృద్ధాప్య సమస్యలను తగ్గిస్తుంది. చర్మపు ఆరోగ్యాన్ని పెంచుతుంది. మెదడుని ఆరోగ్యంగా ఉంచుతుంది. శృంగారంలో ఆసక్తిలేని వారికి శృంగార వాంఛ ను కలిగిస్తుంది.
- మామిడిపండు లో శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచే బిటాకెరోటిన్ అనే పదార్థం సమృద్ధిగా ఉంది. ఇది మన శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని బలోపేతం చేస్తుంది. ❑

# ముడిలో పూ మాలలు !





'జుట్టున్నమ్మ ఏ కొప్పు అయినా పెడుతుంది కానీ .. ఆ కొప్పున పెట్టే పూలను మాత్రం కాస్త వైవిధ్యంగా అమర్చి అందంగా మెరిసిపోవాలని తహతహలాడుతోంది ఈ తరం. అందుకేనేమో అమ్మ, అమ్మమ్మలు వేసుకునే ముడిని ఇష్టపడుతున్నారు. అక్కడితో ఆగితే ఎలా! ఒకప్పటి రెట్రో ట్రెండ్ జడ కింద నుంచి పూలను పెట్టుకునే శైలిని అనుసరిస్తున్నారు. మల్లె, గులాబీ..వంటి పూలతో చేసిన ఈ మాలల్ని అడుగునుంచి అర్ధభాగంలో అమర్చి మురిసిపోతున్నారు. వాటిని మీరూ చూసేయండి.







# వీటితో అలసట దూరం..

కొంత మంది మహిళలకు తరచుగా అలసట ఆవరిస్తుంది. చిన్న పని కూడా చేయలేనన్నట్లుగా శరీరం మొండికేస్తుంది. ఇటు వంటి సమస్య అందరు మహిళల్లో అప్పుడప్పుడు బయట పడుతుందంటున్నారు నిపుణులు. ఇది శారీరక, మానసిక అలసట కావొచ్చు అని చెబ తున్నారు.

**సమయం :** కొందరు ప్రతి నిమిషమూ విలువైనదిగా చూస్తారు. దాంతో తీరిక లేకుండా పని చేయడానికి ప్రాధాన్యం ఇస్తారు. ఇది శరీరం, మెదడు పైన తెలియని ఒత్తిడి కలిగిస్తుంది. అప్పుడే విరామం అవసరమని అర్థం చేసుకోవాలి. కాసేపు నిద్రకు సమయాన్ని కేటాయించి చూడండి.

**కలిసిమెలిసి..** కొందరు ఒంటరిగా ఉండటానికి ఇష్టపడతారు. దాంతో ఫోన్ వినియోగం ఎక్కువ. దీని ప్రభావం ఆకస్మాత్తుగా శరీరంలో శక్తి అంతా తగ్గిపోయినట్లుగా అనిపిస్తుంది. కుటుంబ సభ్యులతో గడిపితే మనసు తేలికవుతుంది.

**ఒత్తిడికి దూరంగా..** తెలియకుండానే మనసుని ఒత్తిడికి గురి చేస్తాం. అనవసర విషయాలకి ప్రాధాన్యం ఇస్తాం. ఇవన్నీ చెడు ప్రభావాన్ని కలిగిస్తాయి. ఏది ముఖ్యం అనే అవగాహన ఉంటే చాలు.

**ధ్యానం..** రోజూ అనగంట సేపు చేసే ధ్యానం మనసును ప్రశాంతంగా మారుస్తుంది. ఉదయంపూట, అలాగే రాత్రి నిద్రపోయేముందు పది నిమిషాలు చేసే ధ్యానం మంచి నిద్రను తెచ్చి పెడుతుంది.



**అలవాటు ..** ప్రతి ఒక్కరికీ అభిరుచులు ఉంటాయి. చిత్రలేఖనం, పుస్తకపఠనం, క్రీడలు, మొక్కల పెంపకం వంటివెన్నో ఉంటాయి. వాటిలో మనసుకు నచ్చింది ఎందచుకొని రోజూ కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. ఈ అలవాటు మనసుకు వ్యాయామంగా మారుతుంది.

**ప్రయాణం ..** కొత్త ప్రాంతాన్ని పర్యటించి రావడం లేదా బాల్యంలో తిరిగిన ప్రాంతాలను చూసిరావడం. ❑

## చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి.

# స్పైసీ సలాడ్

**కావలసిన పదార్థాలు :** కీరా దోసకాయ-ఒకటి, వేరుశనగ పొడి-రెండు స్పూన్లు, మిరియాల పొడి-అరస్పూను, పచ్చిమిర్చి-ఒకటి, ఆవాల పొడి-2 స్పూన్లు, ఎండుకొబ్బరి - స్పూను, నిమ్మరసం-స్పూను, ఆలివ్‌నూనె-స్పూను, నల్ల నువ్వులు-అర స్పూను.

**తయారుచేసే విధానం :** ముందుగా కీరా చెక్కుతీసి ముక్కలుగా కత్తిరించాలి. గిన్నెలో కీరా ముక్కలు, వేరుశనగపొడి, మిరియాలపొడి, ఆవాల పొడి, పచ్చిమిర్చి ముక్కలు, ఎండుకొబ్బరి, ఆలివ్ నూనె, నిమ్మ రసం వేసి అన్నింటినీ బాగా కలిపితే జపనీస్ స్పైసీ కుకుంబర్ సలాడ్ సిద్ధం. ❑



# ఆమెలో న్యూరోటిజం లక్షణాలు!



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** కొంత మంది అధికారులు, ఉద్యోగులు తమ బాధ్యతలు విస్మరించి ప్రవర్తిస్తుంటారు. కొందరు చట్టం, ధర్మం, మానవత్వం అనుసరించి వ్యవహరిస్తుంటారు. కొందరు స్వార్థంతో అవినీతి, అక్రమాలకు పాల్పడి ప్రజలకు ద్రోహం చేస్తుంటారు. అందరు మంచి విద్యార్హతలు కలిగి పోటీ పరీక్షలు రాసి ఉద్యోగంలోకి వస్తారు. ఉద్యోగ నిర్వహణకు అనుగుణంగా శిక్షణ పొందుతారు. అయితే వారి విధుల నిర్వహణలో ఒక్కొక్కరు ఒక విధంగా ఎందుకు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు. నేను ఇటీవల ఒక పనిమీద ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళాను. అక్కడ అధికారి కొంత మెతక స్వభావికావడంతో మరొక విభాగం అధికారికి కీలక నిర్ణయాలు తీసుకునే బాధ్యతలు అప్పగించారు. మహిళ అయిన ఆ అధికారి మహిళలపట్ల చాలా చులకనగా ప్రవర్తిస్తున్నది. మాకు జరిగిన అన్యాయం గూర్చి ప్రశ్నిస్తే చాల చులకనగా జవాబు చెప్పింది. ఒక అర్జీరాసి ఇచ్చి వెళ్ళు, వారం తరువాత అన్నీ పరిశీలించి వివరాలు చెపుతానన్నది. మేడమ్ అన్ని మీకు అందించాను కదా పది నిమిషాలలో చదివి నిర్ణయం చెప్పంది అని అడిగితే నీవేమిటి నాకు చెప్పేది అంటూ ఈసడించుకున్నది. గతంలో కొన్ని కోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం తనకు అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవలసివస్తుందని చెప్పాను. అవసరమైతే అధికారుల మీద కూడ ఫిర్యాధు చేయక తప్పదని చెప్పాను. దీంతో ఆమె రెచ్చిపోయింది. తన భర్త పేరున్న లాయరని, అవసరమైతే నామీద, నాతో పాటు వచ్చిన నా భర్త మీద తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని బెదిరించింది. అధికారులతో వాదించడం వల్ల మనకే నష్టమని భావించి బయటికి వచ్చేశాను. అక్కడ మాకు తారసపడిన మరొక ఉద్యోగికి మాగోడు వెళ్ళ బోసుకున్నాము. ఆయన సావదానంగా విని, ఆ అధికారికి స్వార్థం,అహంకారం ఎక్కువని చెప్పారు. మా పనిని బట్టి కనీసం లక్ష రూపాయలు లంచం ఇవ్వనిదే పనిచేయదని చెప్పారు. ఆమెకు అంత డబ్బు ఇవ్వడం కంటే హైకోర్టులో రిట్ వేసి డైరెక్షన్స్ ఇప్పించుకోమని సలహా ఇచ్చారు. ఆయన సలహామేరకు హైకోర్టులో రిట్ వేసి మాకు అనుకులంగా డైరెక్షన్స్ ఇప్పించుకున్నాము. దీని కోసం మాకు పాతిక వేలు ఖర్చు అయింది. అయితే చట్టం, ధర్మం, రూల్సు, రెగ్యులేషన్స్ తెలిసిన కొందరు ఎందుకు ఇలా ప్రవర్తిస్తారో అర్థం కావడం లేదు. ఇలాంటి వారిని మార్చడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే మంచిదో తెలుపగలరు.

- ఒక సోదరి, చిత్తూరు

**జవాబు:** అమ్మా, మీరు మంచి ప్రశ్నవేశారు. ఒకే రకమైన విద్యార్హతలు ఉండి, పోటీ పరీక్షలు రాసి, శిక్షణ పొందిన వారు అందరూ ఒక రకంగా విధులు ఎందుకు నిర్వహించడం లేదన్నదన్న దానికిచాలా కారణాలు చెప్పవచ్చు. అవినీతి, స్వార్థం, దురాశ, లంచగొండితనం లాంటివి పైకి కనిపించే కారణాలు అయితే వారి ప్రవర్తనకు మాత్రం వారి దృక్పథం వ్యక్తిత్వమే ప్రధాన కారణం. ఉదాహరణకు లంచం ఆశించినా ఇస్తే తీసుకుదాం, ఇచ్చినంత తీసుకుందాం, ఇవ్వకపోయినా పరవలేదను కునేవారు కొందరు. బెదిరించి, భయపెట్టి ముక్కుపిండి వసూలు చేసేవారు కొందరు. నిజాయితీగా పనిచేసేవారు మరికొందరు. ఉద్యోగ ధర్మాల నిర్వహణలో వారు వ్యవహరించే తీరునుబట్టి ఐదు రకాలుగా వర్గీకరించారు. నిష్కపటులు, మనసాక్షితో పనిచేసేవారు, అనుభవంతో అంగీకరించేవారు, బహిర్ముఖులు, న్యూరోటిజం ప్రవర్తన కలవారు, మీకు ఎదురైన ఆమె న్యూరోటిజం ప్రవర్తన గల అధికారిగా తెలుస్తోంది. ఇలాంటి వారికి స్వీయ శ్రేయస్సు, కోపం, ఆవేశం, అసహనం, ఉద్వేగలోపాలు, ఆందోళన చెందే తత్వం ఉంటుంది. ఇలాంటి వారిలో డిప్రెషన్ లక్షణాలు కూడా ఒక్కోసారి కనిపిస్తుంటాయి. అయితే ఇది ప్రవర్తనా లోపం అని వారు గుర్తించరు. సరైన శిక్షణ, క్రమ శిక్షణ చర్యలు, కౌన్సెలింగ్‌తో వారిలో మార్పు తీసుక రావచ్చు. ❑

వ్యథ

# శక్తి నొసగుమా..

ఆధ్యాత్మికం



శ్రీమతి బాపత్ సాయిబాబాను సందర్శించింది. ఎనిమిది అణాలు దక్షణగా సమర్పించాలనుకుంది. ఆవిడ వద్ద డబ్బు ఉన్నది. మనసు మార్చుకున్నది. ఎనిమిది అణాలు ఎందుకులే, 4 అణాలు చాలు అనుకున్నది. సాయికి 4 అణాలు ఇచ్చింది. సాయి ఆమెతో 'మిగిలిన 4 అణాలు ఇవ్వక ఎందుకీ పేద బ్రాహ్మణుడిని మోసగిస్తావ్'? అన్నారు. ఆమె తన తప్పుకు సిగ్గుపడి మరో నాలుగు అణాలు సమర్పించింది. ధనము లేని సమయములో, సాయికి గాని ఎవరికి గాని దక్షణగా గాని, ధన సహాయము చేద్దామనిపిస్తుంది. కానీ, శక్తి ఉండదు. డబ్బు ఇవ్వ శక్తి ఉన్నప్పుడు, ఇచ్చే బుద్ధి ఉండదు (మనస్సు అంగీకరించదు) బాలాసాహెబ్ భాటే కుమార్తె జానకీబాయి తంప్లే. ఆమె భర్త మరణించాడు. ఆస్తికి వారసురాలయినది. ఆమె తండ్రి (ఆమె వివాహమునకు పూర్వము) షిరిడీకి చేరాడు సాయిని దర్శించాడు. ఇక ఉద్యోగం కూడా చేద్దామనిపించలేదు భాటేకు. జానకీబాయి తంప్లేకు ధనం వచ్చింది. తండ్రి భక్తిని చూచింది. సాయి మహత్తు ఆమెకు అవగతమే. ఆమకు ఉన్న స్థిర చిరాస్తులన్నీ పాయి సంస్థానానికి రాసి ఇచ్చింది. అది జనవరి 2వ తారీకు 1943. ఆమె కంటే చాలా ముందు రాధాకృష్ణమాయి సాయి సంస్థానాన్ని నెలకొల్పింది. ఎంతో సేవ చేసింది. ఆరతులు, చావడి ఉత్సవము ఆ మహనీయురాలి రూపకల్పనలే. రాధాకృష్ణమాయి తనువు చాలించింది. ఆమె మరణానంతరం ఆమె లేని లోటును తీర్చినది జానకీబాయి తంప్లే. ధనాన్ని సాయి పరం చేయటం ఒక మినహాయింపు. మరో విశేషం కూడా ఉన్నది. ఆమె సంస్థాన భోజన గృహాన్ని అత్యంత సమర్థవంతంగా నడిపించింది. దానినే సాయినాథుని సేవా మందిరంగా మార్చింది. ఆమె ఆరోగ్యముగా లేకున్నా, తన శరీరాన్ని సాయి భక్తుల కొరకు అరగతీసింది. వారికి ఆదర్శంగా తీసుకుని అందరూ ఏ కొంచెంగానైనా ఆచరించి చూపిస్తే చాలు, అదే పదివేలు. అప్పుడే మనకు సాయి ఆశీ స్సులు లభిస్తాయి. సాయి చెప్పినట్లు మనకున్న దానిలో కొంతైనా ఇతరులకు పంచి వారిని సంతోషపరిస్తే సాయి మనసు సంతోషపరుస్తాడు. బుద్ధి నొసగుమా! శక్తి నొసగుమా !!

- యం.పి.సాయినాథ్



# భద్రం బికేర్‌ఫుల్‌బ్రదరూ!

## కోహ్లీకి రవిశాస్త్రి హెచ్చరిక

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి కీలక హెచ్చరికలుచేసాడు. మైదానంలో జాగ్రత్తగా ఉండాలని సూచించాడు. కెమేరాలన్నీ కోహ్లీచుట్టూనే ఉంటాయని, డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లేవరకూ జాగ్రత్తగా నడుచుకోవాలన్నాడు. ఐపిఎల్ 2023సీజన్‌లోభాగంగా లక్నో సూపర్‌ఝెయింట్స్‌తోజరిగిన మ్యాచ్ అనంతరం కోహ్లీ గౌతమ్ గంభీర్‌ల వాగ్యుద్ధం వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈసంఘటనపై కోహ్లీ, ధోనీఇలకు కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నా, మహేంద్రసింగ్‌దోనీకి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆతను పక్కాప్రొఫెషనల్. ధోనీ ఎక్కడుంటే అక్కడ కెమేరాలు ఉంటాయన్న అంశం ఆతనికి బాగా తెలుసు. క్రికెట్ రంగానికి ఆతడుచేసిన సేవలకు దక్కిన గుర్తింపు అది. సచిన్‌టెండూల్కర్‌కూడా అంతే సచిన్ ఎక్కడుంటే కెమేరాలన్నీ అటువైపే తిరుగుతాయి. ఈ ఇద్దరిలాగే కోహ్లీకూడా ఈ విషయం గుర్తించాలి. ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలని రవిశాస్త్రిసూచించాడు. మ్యాచ్ అయిపోయాకా కూడా కెమేరాలన్నీ తనవైపే ఉన్నాయన్నది గుర్తిస్తే చాలు. మన మాటలు చేతలు అదుపులో ఉంటాయి. కెమేరాలద్వారామనం జనాల మనసులు గెలుచుకోవచ్చు. ఎందరికో ఆదర్శంగా మారవచ్చని తెలిపాడు. అలాగే ఒక్కరోజులోనే విలన్‌గా కూడా మారవచ్చని కాబట్టి కోహ్లీ జాగ్రత్తపడితే బెటర్ అన్నాడు.

# ధోనీ వచ్చే ఐపిఎల్‌లో కూడా ఆడటం ఖాయం: సురేష్ రైనా

**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఈ ఏడాదే ఐపిఎల్‌కి రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కొన్నిరోజులుగా అందుతున్న ఊహాగానాలపై ఆతనికి అత్యంత సన్నిహితుడు అయిన క్రికెటర్ సురేష్‌రైనా అసలు వాస్తవం బయటపెట్టాడు. ధోనీ వచ్చే ఏడాదికూడా ఐపిఎల్‌లో ఆడతాడని ధీమా వ్యక్తంచేసాడు. ఇటీవలే చెన్నైలోని చేపాక్‌స్టేడియంలో ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్ ఢీకొట్టింది. చెన్నై విజయం సాధించగా ఆ మ్యాచ్‌కి కామెంటేటర్‌గా రైనా వ్యవహరించాడు. ధోనీతోకలిసి చేపాక్ స్టేడియంలోరైనా మాట్లాడుతూ కనిపించాడు. ఆ టైమ్‌లో ధోనీ తన రిటైర్మెంట్‌గురించి చెప్పిన వ్యాఖ్యల్ని రైనా బహిర్గతంచేసాడు. ఐపిఎల్ టైటిల్ గెలిచిన తర్వాత మరో ఏడాదికూడా తాను ఐపిఎల్ ఆడతానని ధోనీ నాతో చెప్పాడు. ధోనీ మంచి ఫిట్‌నెస్‌తో కనిపిస్తున్నాడు. అలాగే చెన్నై టీమ్ కాంబినేషన్‌కూడా బాగుంది. అన్నింటికీ మించి చాలామంది ఆటగాళ్లు ధోనీనుంచి చాలా అంశాలను నేర్చుకుంటున్నారని కానీ ఆతని శరీరం ఏమేరకు సహకరిస్తుందనేదానిపై ఐపిఎల్ భవిష్యత్తు ఉంటుందని, తాను ధోనీతో మాట్లాడిన తర్వాత అర్థమయింది ఏమిటంటే కచ్చితంగా మరో ఏడాది ఐపిఎల్‌లో ఆడతాడని రైనా తెలిపాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన చెన్నై జట్టు ఆరుమ్యాచ్‌ల్లో విజయం సాధించింది. నాలుగుమ్యాచ్‌ల్లో ఓటమి పాలుకాగా ఒక మ్యాచ్‌వర్షం కారణంగా ఫలితం రాలేదు. 13 పాయింట్లతో సిఎస్కే పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో ఉంది. వచ్చే మ్యాచ్‌ను ఢిల్లీకేపిటల్స్‌తో బుధవారం చెన్నైలో ఆడుతుంది.






# గంభీర్ పెద్దమనసు వెల్లడించిన రాహుల్‌శర్మ

**న్యూఢిల్లీ:** ఆర్సీబీ కెప్టెన్‌తో జరిగిన ఘర్షణతో వార్తల్లోకెక్కిన లక్నోజట్టు మెంటార్ గౌతమ్‌గంభీర్ పెద్దమనసు కూడా ఇటీవల వార్తల్లోకి వచ్చింది. గౌతమ్ గంభీర్ తమ కుటుంబానికిచేసిన సాయాన్ని భారత మాజీ క్రికెటర్ రాహుల్‌శర్మ వెల్లడించాడు. గతనెల తనకు ఎంతోకష్టంగా గడిచిందని, మా అత్తకు బ్రెయిన్ హ్యామరేజి వచ్చిందని, తనపరిస్థితి విషమంగా మారిందని, కష్టకాలంలో గంభీర్ అన్న సాయం చేసాడని వెల్లడించాడు. తక్కువసమయంలోనే బెస్ట్ న్యూరాలజిస్ట్ ఆసుపత్రిని అందించారని, మా అత్తకు విజయవంతంగా సర్జరీ జరిగిందని ఆమె ఇపుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని వివరించాడు. గౌతమ్ గంభీర్‌కు ఆయన పిఎ గౌరవ్ అరోరాకు ధన్యవాదాలని ఎంతోజాగ్రత్తగాచూసిన గంగారాం ఆసుపత్రికి వారిసిబ్బందికి ధన్యవాదాలని, శ్రద్ధతో చికిత్స అందించిన డాక్టర్ మనీష్ చుగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలని రాహుల్‌శర్మ వెల్లడించాడు. తనభార్య అత్తతోకలిసి దిగినఫోటోలను కూడా తన పోస్టులో షేర్‌చేసాడు.

# ప్లే ఆఫ్స్ రేసుకోసం పోటాపోటీ

## నేడు చేపాక్‌లో సిఎస్కే వర్సెస్ ఢిల్లీకేపిటల్స్



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరువగా ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. ఢిల్లీకేపిట ల్స్‌తో బుధవారం చెన్నై చేపాక్‌లో జరిగే మ్యాచ్‌లో ధోనీ సేన గట్టిపో టీ ఇచ్చేందుకు సిద్ధం అవుతోంది. వరుసగా రెండు ఓటముల తర్వాత ముంబయి ఇండియన్స్‌పై మంచి విజయం సాధించిన చెన్నై ఆరువిజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండోస్థానంలో ఉంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే చెన్నై చివరిమూడు మ్యాచ్‌ల్లోరెండింటిలో గెలవాలి. ఈనేప థ్యంలోనే ఢిల్లీకేపిటల్స్‌ను ఎలాగైనా ఓడించాలని ఆజట్టు భావిస్తోంది.

మరోవైపు వరుస పరాజయాల తర్వాత పుంజుకున్న ఢిల్లీ నాలుగు విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో చివరిస్థానంలో నిలిచింది. ప్లే ఆఫ్స్‌రేసులో నిలవాలంటే ఆ జట్టుప్రతిమ్యాచ్ గెలవాల్సిందే. ఈమ్యా చ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలాగే సిఎస్కే జట్టు కాంబినేషన్‌పైనా చర్చ సాగుతోంది. మోకాలి గాయంతో జట్టుకు దూరం అయిన బెన్ స్టోక్స్ ఫిట్ అయ్యాడని అంచనా. స్టోక్స్ నెట్‌ప్రాక్టీస్ సెషన్‌కు సంబం ధించిన ఫోటోలు, విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే బెన్‌స్టోక్స్ జట్టులోకి తీసుకుంటే ఎవరిని పక్కనపెట్టాలనేది సిఎస్కేకు తలనొప్పిగా మారింది. బ్యాటింగ్‌కోచ్ మైక్ హస్సీకూడా ఇదేభావనతో ఉన్నాడు. బెన్‌స్టోక్స్ ఫిట్ అయినా ఆతడు బెంచ్‌కే పరిమితం అయ్యే ఛాన్స్ ఎక్కువ ఉంది.

తుదిజట్టులో ఆడుతున్న మోయిన్ ఆలీ, మతీష పతిరణ, మహేశ్ తీక్షణ, మిచెల్‌శాంట్నర్‌లు అద్భుతంగా రాణిస్తుండ టంతో బెన్‌స్టోక్స్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్‌లేదు. అలాగే ఈమ్యాచ్ లో అదనపు స్పిన్నర్‌తో బరిలోకి దిగుతోంది. సూపర్‌ఫామ్‌లో ఉన్న బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంట ఇమార్పులు ఉండే అవకాశం లేదు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అంబటిరాయుడు, తుషార్‌దేశ్‌పాండేలు ఉన్నారు. ముందుగా బౌలింగ్‌చేస్తే తుషార్‌దేశ్‌పాండే, బ్యాటింగ్‌చేస్తే అంబటి రాయుడు బరిలోకి వస్తారు. తుదిజట్టుపరంగా డేవాన్ కాన్వే, రుతురాజ్‌గైక్వాడ్, అజింక్యా రహానె, అంబటిరాయుడు, శివమ్‌దూబే, మొయిన్ ఆలీ, రవీంద్రజడేజా, మహేంద్రసింగ్‌ధోనీ, దీపక్‌చాహర్, మహీశ్‌తీక్షణ, మహీశ్‌పతిరణలుంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా తుషార్‌దేశ్ పాండే ఉంటాడని అంచనా.

# స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ స్వదేశానికి పయనం



**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌కు గట్టిషాక్ తగిలింది. ఆజట్టు స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ ఐపిఎల్ 16 సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఆర్చర్ ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో స్వదేశానికి తిరుగుముఖం పట్టాడు. ఆతడి స్థానంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ క్రిస్ జోర్డాన్‌ను జట్టులోకి తీసుకుంటున్నట్లు ముంబయి ఇండియన్స్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించింది. క్రిస్ జోర్డాన్‌తో ముంబయి రెండుకోట్లకు ఒప్పందం చేసుకుంది. అయితే ఈసీజన్‌లో ఆర్చరన ఆశించినమేకు రాణించలేకపోయాడు. ఐదు మ్యాచ్‌లు ఆడి 9.50 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. 2016లో ఐపిఎల్ అరంగేట్రంచేసిన క్రిస్ జోర్డాన్ వివిధ సీజన్లలో ఆర్సీబీ సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్‌కింగ్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్ల తరపున ఆడాడు. మొత్తం 28 మ్యాచ్‌లు ఆడి 9.32 ఎకానమితో 27 వికెట్లుతీసాడు. ముంబయి ఇండియన్స్‌పరంగా ఈసీజన్‌లో ఇప్పటివరకూ 10 మ్యాచ్‌లు ఆడ ఐదు విజయాలు ఐదు ఓటములతో పాయింట్లపట్టికలో ఎనిమిదోస్థానంలో ఉంది.

# భారత్ స్టాక్ మార్కెట్లలోకి రష్యా ఇన్వెస్టర్లు


**న్యూఢిల్లీ, మే 9:** ఉక్రెయిన్‌పై దాడి అనంతరం రష్యాపై అమెరికా, ఐరోపాలు ఆంక్షలు విధించడంతో, రష్యా ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు భారత స్టాక్ మార్కెట్ల వైపు అడుగులు వేస్తున్నారు. రష్యాకు చెందిన రెండు సంస్థలు సెబి నుంచి 3 విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పిఐ) లైసెన్సులు పొందడం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఎఫ్‌పిఐలుగా సెబి వద్ద నమోదైన ఈ సంస్థలు మాస్కో కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఆల్ఫా కేపిటల్ మేనేజ్‌మెంట్ కంపెనీ కేటగిరి-1, కేటగిరి-2 విభాగాల్లో, సెవోలాడ్ రోజనోవ్ కేటగిరి-1 విభాగంలో నమోదైనట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీస్ వద్ద లభ్యమవుతున్న గణాంకాల ఆధారంగా తెలుస్తోంది. పైగా వీటికి జారీచేసిన లైసెన్సులు మూడేళ్ల పాటు అంటే 2026 ప్రారంభం వరకు చెల్లుబాటు కానున్నాయి. కాగా భారత్‌లో పెట్టుబడుల కోసం రష్యా ఇన్వెస్టర్లు ఎఫ్‌పిఐ మార్గాన్ని ఎంచుకోవడం ఇదే మొదటిసారి. సాధారణంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మార్గానికే వీళ్లు ప్రాధాన్యమిస్తుంటారు. పెట్టుబడులు పెట్టేందుకు భారత మార్కెట్ల వైపు రష్యా ఇన్వెస్టర్లు దృష్టిసారిస్తుండడం, కొత్త ఆర్థిక పరిణామాలకు దారి చూపొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డాలరుకు ప్రత్యామ్నాయ కరెన్సీపై విస్తృతంగా చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో రష్యా ఇన్వెస్టర్లు, సంస్థలు భారత కేపిటల్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టేందుకు యోచన చేస్తుండడాన్ని కూడా అదే కోణంలో చూడాల్సి ఉంటుందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ముఖ్య పెట్టుబడుల



వ్యూహకర్త వి.కె.విజయకుమార్ చెబుతున్నారు. పెట్టుబడుల పరంగా భౌగోళిక వైవిధ్యం ఉండడం కూడా భారత్‌కు మంచిదేనని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే అదానీ షేర్లలో ఎఫ్‌పిఐలు పెట్టుబడుల వ్యవహారం తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వెల్లడి నిబంధనలను సెబి మరింత కఠినం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.

# బెంగళూరులో ఫాక్స్‌కాన్ స్థల సేకరణ

**బెంగళూరు, మే 9:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ బెంగళూరు శివారులో పెద్ద మొత్తంలో స్థలాన్ని కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని కంపెనీ లండన్ స్టాక్ ఎక్స్ఛేంజీకి తెలియచేసింది. చైనా వెలుపలకు తయారీ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఫాక్స్ కాన్ భారత్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయం విదితమే. ఆపిల్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను చేపడుతున్న ప్రధాన కంపెనీల్లో ఫాక్స్‌కాన్ ఒకటి. ప్రస్తుతం ఈ కంపెనీ కార్యకలాపాలు చైనాలో కేంద్రీకృతమై ఉన్నాయి. కానీ అక్కడ తలెత్తిన వివిధ సమస్యల వల్ల తయారీని ఇతర దేశాలకు విస్తరిస్తోంది. భారత్‌లో వ్యాపార విస్తరణకు అపార అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్న ఆపిల్ కూడా ఇక్కడి మార్కెట్‌పై దృష్టిసారించింది. బెంగళూరు ఎయిర్ పోర్టుకు సమీపంలో ఉన్న దేవణహళ్లి ప్రాంతంలో 1.2 మిలియన్ చదరపు మీటర్ల స్థలాన్ని ఫాక్స్‌కాన్ కొనుగోలు చేసింది. దీని కోసం అనుబంధ సంస్థ ఫాక్స్‌కాన్ హాన్ హాయ్ టెక్నాలజీ ఇండియా మెగా డెవలప్‌మెంట్ దాదాపు రూ.300




కోట్లు చెల్లించినట్లు తెలిసింది. మరోవైపు వియత్నాంలోనూ ఫాక్స్‌కాన్ 4,80,000 చదరపు మీటర్ల స్థలం కొనుగోలు చేసింది. త్వరలోనే రాష్ట్రంలో కొత్త తయారీ కేంద్రంలో ఆపిల్ తమ ఐఫోన్లను తయారు చేయనుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మార్చిలో ప్రకటించిన విషయం విదితమే.

# హెచ్‌ఎస్‌బిసి బ్యాంకుపై ఆర్‌బిఐ భారీ జరిమానా..

**న్యూఢిల్లీ, మే 9:** నిబంధనలు పాటించని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపిస్తూ ఉంటుంది. ఇటీవల కొన్నింటిపై అపరాధ రుసుము విధించగా, మరికొన్నింటి లైసెన్సులు రద్దుచేసింది. తాజాగా హెచ్‌ఎస్‌బిసికి కేంద్ర బ్యాంకు వాత పెట్టింది. ఈ మేరకు భారీగా ఫైన్ కట్టాలని ఆదేశించింది. భారతీయ నిబంధనలను పాటించనందుకు హెచ్‌ఎస్‌బిసిపై రూ.1.73 కోట్ల జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సేవల్లో లోపాలపై ఆధారపడి ఈ చర్య తీసుకున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. మార్చి 31, 2021 నాటికి ఆ బ్యాంకు ఆర్థిక స్థితి, రిస్క్ అసెస్‌మెంట్ రిపోర్ట్ తయారు చేసేందుకు జరిపినప్పుడు దీనిని గుర్తించినట్లు పేర్కొంది. బకాయిలు లేని వివిధ క్రెడిట్ కార్డులకు సంబంధించి మొత్తం నాలుగు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు హెచ్‌ఎస్‌బిసి తప్పుడు సమాచారం అందించినట్లు ఆర్‌బిఐ గుర్తించింది. తద్వారా రిజర్వ్ బ్యాంకు నిబంధనలను అతిక్రమించినందుకు ఈ బ్యాంకుపై చర్యలకు ఉపక్రమించింది. దీని గురించి లోతైన దర్యాప్తు కోసం బ్యాంకుకు నోటీసు కూడా ఇచ్చినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సిఐసి నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎందుకు జరిమానా విధించకూడదో కారణం




చెప్పాలని హెచ్‌ఎస్‌బిసికి ఆర్‌బిఐ నోటీసులు పంపింది. అందుకు అది ఇచ్చిన సమాచారం, వ్యక్తిగత విచారణ సమయంలోని మౌఖిక సమర్పణలను పరిగణలోని తీసుకున్న తర్వాత, నగదు పెనాల్టీ విధించాలని నిర్ధారణకు వచ్చింది.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళ వారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నానికి ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి మళ్లాయి. మరోవైపు



ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్ వంటి దిగ్గజ షేర్లు నష్టపోవడం కూడా మార్కెట్లను కలవరపెట్టింది. చివరికి సెన్సెక్స 2.92 పాయింట్ల స్వల్ప నష్టంతో 61,761.33 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 1.55 పాయింట్ల స్వల్ప లాభంతో 18,265.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఐసిఐసిఐబ్యాంకు, సన్ ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భవిష్యత్తు వృద్ధిపై మెరుగైన అంచనాల నేపథ్యంలో జిందాల్ పాలీ ఫిల్మ్స్ లిమిటెడ్ షేరు ఇంట్రాడేలో రూ.740 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 9.63 శాతం పెరిగి రూ.696.75 వద్ద నిలిచిందిద. గణేశ్ హౌసింగ్ కార్పొరేషన్ బోర్డు ఒక్కో షేరుపై రూ.2.40 డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో కంపెనీ షేరు 8శాతం వరకు పెరిగింది. చివరికి ఎన్‌ఎస్‌ఇలో 4.41 శాతం పెరిగి రూ.362.00 వద్ద నిలిచింది.

# లింక్డ్ఇన్ 716 మంది తొలగింపు

**ముంబై, మే 9:** అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితులు చాలా డైనమిక్‌గా మారాయి. మైక్రోసాఫ్ట్ యాజమాన్యంలోని జాబ్స్ సెర్చ్ యాప్ లింక్డ్ఇన్ తాజాగా ఉద్యోగుల తొలగింపును ప్రకటించింది. జాబ్ సెర్చ్ దిగ్గజం లింక్డ్ఇన్ దాదాపు 716 మంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించింది. ఇదేసమయంలో అమెరికాకంపెనీ చైనా-ఫోకస్డ్ జాబ్ అప్లికేషన్‌ను మూసివేయడానికి సిద్ధమైంది. బలహీనపడుతున్న ప్రపంచ ఆర్థిక దృక్పథం, డిమాండ్ తగ్గుదల మధ్య తాజా నిర్ణయం వెలువడింది. లింక్డ్ఇన్‌లో దాదాపు 20వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. గతసంవత్సరం ప్రతి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం పెరిగినప్పటికీ, దాని మాతృసంస్థ మైక్రోసాఫ్ట్‌తో సహా కార్మికులను తొలగించడంలో ప్రధాన సాంకేతిక సంస్థల హోస్ట్‌లోచేరింది. ఇది దాదాపు 3.5 శాతం ఉద్యోగాల కోతలకు దారి తీసింది. కార్యక్రమాలను క్రమబద్ధీకరించడంతో పాటు నిర్ణయాలు వేగవంతం చేసేందుకు తగిన రూట్ ఏర్పాటు చేస్తామని సిఇఒ ర్యాన్ రోస్లాన్స్కీ ఉద్యోగులకు లేఖ ద్వారా తెలిపారు.

## వాణిజ్యం

# గో ఫస్ట్‌పై కేంద్ర మంత్రి క్లారిటీ..

**ముంబై, మే 9:** డబ్బు కొరతతో నేలకొరిగిన గోఫస్ట్ విహంగాలను తిరిగి గాల్లోకి తీసుకొచ్చేందుకు వాడియా గ్రూప్ ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ప్రభుత్వం నుంచి ఏ చిన్న సాయం అందినా తాము తిరిగి సేవలను పునరుద్ధిస్తామని కంపెనీ సిఇఒ ఇటీవల ధీమాగా తెలిపారు. అయితే ఎయిర్‌లైన్ ఆశలు అడియాశలుగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈవ్యవహారంపై కేంద్ర సహాయమంత్రి వికె సింగ్ తాజాగా స్పందించారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీతో ఇంజిన్‌ల సరఫరా సమస్యను పరిష్కరించే వరకు నగదు కొరతతో ఉన్న గోఫస్ట్ ఎయిర్ లైన్స్‌కు ప్రభుత్వం బెయిలౌట్ చేసే అవకాశం లేదని వెల్లడించారు. నగదు కొరతతో విమాన సేవలను అకస్మాత్తుగా రద్దు చేస్తున్నట్లు కంపెనీ గతవారం ప్రకటిస్తూ స్వచ్ఛందంగా దివాలా కోసం ఎయిర్‌లైన్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. కంపెనీ ఎదుర్కొంటున్న తాజా పరిస్థితులకు ఇంజిన్-మేకర్ ప్రాట్ అండ్ విట్నీని నిందించింది. లోపభూయిష్ట ఇంజిన్‌ల కారణంగా 54 ఎయిర్‌బస్ ఎ320 నోయిస్ విమానాల్లో 50శాతం గ్రౌండింగ్ అయ్యాయని గో ఫస్ట్ ఆరోపించింది. ఈ సంక్షోభ సమయంలో విమానాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు లీజర్లు కోర్టును ఆశ్రయించినందున ఎయిర్‌లైన్ దివాలా పిటిషన్‌పై ఉత్తర్వులు జారీచేయాలని గో ఫస్ట్ లాయర్లు ట్రిబ్యునల్‌కు తెలిపారు. ఈ వివాదం కొనసాగుతుండగా విమాన టిక్కెట్ల విక్రయాన్ని కంపెనీ వెంటనే




నిలిపివేయాలని డిజిసిఎ కంపెనీకి నోటీసులు జారీచేసింది. అయితే గోఫస్ట్ విమానాలను త్వరగా తిరిగి ప్రారంభించలేక పోతే కంపెనీ తన స్లాట్లను కోల్పోవచ్చని తెలుస్తోంది.

# మ్యాన్‌కైండ్ ఐపిఒ భేష్..

**ముంబై, మే 9:** చాలా కాలంగా మార్కెట్లలో మంచి ఐపిఒ కోసం ఎదురు చూసిన ఇన్వెస్టర్లకు మంచి కాలం వచ్చింది. ప్రఖ్యాత దేశీయఫార్మా సంస్థ మ్యాన్ కైండ్ ఐపిఒ మంగళవారం స్టాక్‌మార్కెట్లోకి అడుగు పెట్టింది. మ్యాన్ కైండ్ ఫార్మా ఐపిఒలో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు మంచి రాబడులను పొందారు. ఈ స్టాక్ బిఎస్‌ఇలో రూ.1300 వద్ద లిస్ట్ అయింది. అంటే షేర్లు మార్కెట్లో దాదాపు 20శాతం ప్రీమియం ధరకు ట్రేడింగ్ ప్రారంభించాయి. మధ్యాహ్నం సమయంలో స్టాక్ ధర రూ.1,375 వద్ద ఉంది. అలాగే ఇంట్రాడేలో గరిష్ట ధర రూ.1,414కు చేరింది. ఐపిఒ ప్రైస్ బ్యాంక్ గమనిస్తే ఒక్కో షేరు ధర రూ.1,026 నుంచి రూ.1,080 గా ఉంది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఒక్కో షేరుపై ఐపిఒలో స్టాక్స్ పొందిన ఇన్వెస్టర్లు రూ.295 లాభం పొందారు. దీనికి ముందు 2020లో గ్లాండ్ ఫార్మా కంపెనీ రూ.6,480 కోట్ల ఐపిఒ ఫ్లోట్ చేయగా, ఆ తర్వాత ఫార్మా రంగంలో వస్తున్న అతిపెద్ద ఐపిఒగా మ్యాన్ కౌండ్ నిలిచింది. ముఖ్యంగా అర్హత కలిగిన సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి బలమైన ప్రతిస్పందన లభించడంతో ఐపిఒ విజయవంతం అయింది. దాదాపు 50 రెట్లు అధికంగా బిడ్డింగ్ జరిగింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.4,326 కోట్లను సమీకరించింది. ఈ ఐపిఒలో సిపిపిఐబి, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, గోల్డ్‌మన్ శాచ్స్, ఫిడిలిటీ, బ్లాక్‌రాక్, జిఐఎస్, నోమురా వంటి 16 మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ ఫార్మా ఐపిఒలో ఆసక్తిని కనబరిచాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.